సాక్షి 2024
సోమవారం
ఏప్రిల్, 29

జైత్రయాత్ర





గుసగుస

తోలు తీస్తాం



పాలమ్మిన.. పూలమ్మిన.. కష్టపడ్డ.. సక్సెసయిన.. తెలంగాణ నేత మల్లారెడ్డి ఫేమస్ డైలాగ్‌ను కాస్త అటూ ఇటుగా లోకేశం భార్య బ్రాహ్మణి, తల్లి భువనేశ్వరి చెప్తున్నారట. ప్రజలతో అనుకుంటే పొర పాటే.. మన లోకేశానికే వాళ్లు చెప్పేది! గత ఎన్నికల్లో మంగళగిరి ఓటర్లను, కార్యకర్తలను ఏసీలు, ఫ్రిజ్‌లు తదితర ఎలక్ట్రానిక్ గూడ్స్‌తో ప్రలోభపెట్టారు. ఫలితం మాత్రం ఫ్ట్! ఈసారి నాలుగైదు ఓట్లున్న కుటుంబానికి హీనపక్షంగా రూ.లక్ష, అపార్ట్‌మెంట్లకు ఉమ్మడి డిమాండ్ మేరకు ఎంతైనా ఇవ్వాలనుకున్నారట. అయితే తమ కష్టార్జితం హెరిటేజ్ డబ్బులపై చేయి వేస్తే తోలు తీస్తామని హెచ్చరించారట. దీంతోపాటు పార్టీ టికెట్ల పేరిట వసూలు చేసి, తమకు అప్పగించిన నోట్ల కట్టలపైనా ఆశలు వదులుకోవాలన్నారట. పాపం.. లోకేశం!

అకటకటా!



జనసేన అధినేత పవన్ పరిస్థితి పగవాడికి కూడా రాకూడదనుకుంటున్నారు ఆయన అభిమానులు. తమ హీరో రాజకీయాల్లోకి వస్తే.. ఆయన పేరు చెప్పుకుని ఈజీగా ఎమ్మెల్యే/ఎంపీ అయిపోవచ్చని కలలుగన్నారట చాలా మంది. ఇపుడు ఆయన గెలవడమే కష్టమన్న విషయం అర్థమైందట. తన వెంట వచ్చిన వారిని డామ్ ష్యూర్‌గా గెలిపిస్తారనుకుంటే.. ఇప్పుడు ఆయనే తన గెలుపును టీడీపీ నేత వర్మ దయాదాక్షిణ్యాలపై పెట్టడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. పైపెచ్చు పిఠాపురంలో ఆయన కోసం జబర్దస్త్ టీం, బుల్లితెర నటులు, తన మేనల్లుళ్లు, కొడుకులు, అన్నయ్యలు గుంపులుగా కదిలిరావడాన్ని అవమానంగా భావిస్తున్నారట. పొత్తులు కట్టినా.. ఇంత దౌర్భాగ్యమా? అని వాపోతున్నారట.

అయ్యో వీవీ



సీబీఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధినేత వీవీ లక్ష్మీనారాయణ పరిస్థితిని చూసి విశాఖ వాసులు జాలిపడుతున్నారట. గత ఎన్నికల్లో జనసేన తరఫున విశాఖ లోక్‌సభ బరిలో దిగి మూడో స్థానంలో నిలిచారు. గాజువాకలో జనసేనాని పవన్ కంటే ఎక్కువ ఓట్లే తెచ్చుకున్నారు. ఓటమి తర్వాత ఏడాదిలోపే జనసేనను వీడారు. ఇపుడు సొంత పార్టీని పెట్టి, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీకి దిగారు. అంతా బాగానే ఉన్నా.. తనకు ప్రాణహాని ఉందంటూ కొత్తగా సానుభూతి పల్లవి అందుకున్నారు. విశాఖ నడి రోడ్లపై ఆయన ఒంటరిగానే తిరుగాడతారు. రాన్రాను పట్టించుకునే వారే లేని పరిస్థితి. అలాంటి వీవీని టార్గెట్ చేసే అమాయకులెవరబ్బా అని జనాల గుసగుసలు.

మాటిచ్చేశాం 'నాయన'

విజయనగరం జిల్లా బొబ్బిలి అసెంబ్లీ స్థానానికి వైఎస్సార్‌సీపీ తరఫున శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, టీడీపీ నుంచి బేబినాయన బరిలో ఉన్నారు. బొబ్బిలి పూర్తిగా బీసీల నియోజకవర్గం. అక్కడ బీసీలను కాదని ఓసీ వర్గానికి చెందిన బేబినాయనకు టీడీపీ టికెట్ ఇవ్వడంపై స్థానిక టీడీపీ శ్రేణులతోపాటు, బీసీలు కన్నెర్ర చేస్తున్నారు. ఆయన ఏ గ్రామానికి వెళ్లినా మా బీసీ నాయకుడు శంబంగికే ఈసారి ఓటు వేస్తామని మాట ఇచ్చాం 'నాయనా'అని మొహం మీదే చెబుతున్నారట. దీంతో దొరవారు ఉక్కిరిబిక్కిరై కోటకు పరుగు తీసి, కుయ్యో మొర్రో అంటూ సన్నిహితుల వద్ద తన గోడు వెళ్లబోసుకున్నారట.

ఆర్థిక కేటుగాళ్లకు టీడీపీ

అడ్డా

మాల్యా, నీరవ్ మోదీ వారసులు సుజనా, రఘురామకృష్ణరాజు, సీఎం రమేశ్, గంటా



బ్యాంకులకు దాదాపు రూ.

4,563

కోట్లు ఎగ్గొట్టిన వైనం

- వీళ్లు ఎక్కడున్నా చంద్రబాబు మనుషులే.. ఆయన కోసం పనిచేయడమే లక్ష్యం
- తన బినామీలను బీజేపీలోకి పంపి టికెట్లు ఇప్పించుకున్న చంద్రబాబు
- ప్రజల సొమ్మును దోచుకుని.. అందులో టీడీపీకి కొంత వాటా
- ప్రతిఫలంగా వారికి, వారు సూచించిన వారికి టికెట్లు ఇస్తున్న చంద్రబాబు
- ఇలాంటి నేతలతో సమాజానికి తీవ్ర ప్రమాదం అంటున్న బ్యాంకింగ్ నిపుణులు

సాక్షి, అమరావతి:

ఈ ఎన్నికలు పెత్తందారులు, పేదలకు మధ్య పోటీ.. ఆర్థిక నేరగాళ్లతో నిండిన టీడీపీ కూటమికి.. పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా జైత్రయాత్ర చేస్తున్న ఈ ప్రభుత్వానికి మధ్య పోటీ..

ఈ ఎన్నికల్లో ఆర్థిక నేరగాళ్లకు చంద్రబాబు టికెట్లు కట్టబెట్టడమే కాకుండా..తన బినామీలను పక్క పార్టీలోకి పంపి అక్కడ కూడా వారిని బరిలో నిలిపారు. వ్యాపార వేత్తల ముసుగులో బ్యాంకుల నుంచి వందల కోట్ల రుణాలు తీసుకుని ఎగ్గొట్టిన ఈ వైట్‌కాలర్ ఆర్థిక నేరగాళ్లు సూచించిన వారికీ చంద్రబాబు టికెట్లిచ్చారు. రుణాల పేరుతో బ్యాంకులకు కన్నం పెట్టిన ఈ కేటుగాళ్లలో భీమిలి నుంచి మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, ఉండి నుంచి రఘురామకృష్ణరాజు టీడీపీ నుంచి పోటీ చేస్తుండగా.. 2019 వరకు టీడీపీ రాజ్యసభ ఎంపీగా ఉన్న సీఎం రమేశ్, సుజనా చౌదరిలను బీజేపీలోకి పంపిన చంద్రబాబు.. వారికి టికెట్లు దక్కేలా ప్లాన్ చేశారు. అనకాపల్లి పార్లమెంటు నుంచి సీఎం రమేశ్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి సుజనా చౌదరి పోటీ చేస్తున్నారు. ఈ నలుగురు బ్యాంకుల నుంచి సుమారు రూ.4,563 కోట్ల రుణాలు ఎగ్గొట్టి, సీబీఐ ఈడీ, బ్యాంకు జప్తు కేసులు ఎదుర్కొంటున్నారు.

మోసాల్లో దిట్ట రఘురామకృష్ణరాజు

రుణాల ఎగవేతలో విజయ్ మాల్యా, నీరవ్‌మోదీ సరసన నిలిచే కేటుగాడు రఘురామ **కృష్ణరాజు. ఇండ్ భారత్ థర్మల్ పవర్ లి**మిటెడ్ పేరుతో రఘురామకృష్ణరాజు వివిధ బ్యాం**కుల నుంచి సుమారు రూ.1,383 కోట్ల రు**ణాలు తీసుకున్నాడు. వీటిని కంపెనీ అవసరాలకు **వాడకుండా వేరే ఖాతాల్లోకి మళ్లించి బ్యాం**కుల్ని మోసగించాడు. పంజాబ్ నేషనల్ బ్యాంకు, **దాని అనుబంధ బ్యాంకుల నుంచి ఇండ్**–భారత్ థర్మల్ పవర్ పేరిట తీసుకున్న రూ.826.17 **కోట్ల రుణాన్ని పక్కదారి పట్టించాడు. వడ్డీ** కూడా చెల్లించలేదు. దీంతో బ్యాంకులు సీబీఐని **ఆశ్రయించడంతో అతని మోసాలు వెలుగు**లోకి వచ్చాయి. తనఖాగా పెట్టిన భూముల్ని మోస**పూరితంగా అమ్మేశాడని, 95 శాతం బొగ్గు** తరిగిపోయిందని చెప్పి దాన్ని తగలబెట్టేశారని పం**జాబ్ నేషనల్ బ్యాంకు ఫిర్యాదుతో సీబీఐ** కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. 2020 అక్టో**బర్‌లో రఘురామకృష్ణరాజుకు చెందిన ఇ**ళ్లు, కంపెనీలు, కార్యాలయాల్లో 11 సీబీఐ ప్రత్యేక **దర్యాప్తు బృందాలు సోదాలు నిర్వహించి** పలు ఫైళ్లు, హార్డ్ డిస్కులు స్వాధీనం చేసుకున్నా**యి. కంపెనీకి చైర్మన్‌గా ఉన్న రఘురాజుతో** పాటు ఆయన భార్య, కుమార్తె ఇతర డైరెక్టర్లపై **కేసులు నమోదు చేశారు. ఇండ్–భారత్** సన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట విదేశాల్లో **తీసుకున్న రుణాల్ని భారత్‌కు అక్రమంగా** తరలించడంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగం**లోకి దిగింది. 2011లో మారిషస్‌కు చెందిన** స్ట్రాటజిక్ ఎనర్జీ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ అనే కం**పెనీ నుంచి రూ.202 కోట్లు రుణం తీ**సుకున్నారు. ఆ నిధులు అందిన మరుసటి రోజే **రూ.200 కోట్లను ఇండ్ – భారత్ ఎనర్జీ లి**మిటెడ్(ఉత్కళ్)కు తరలించేశారు. ఈ వ్యవహారం **మొత్తం ఫారెన్ ఎక్స్ఛేంజ్ మైయింటెనెన్స్ య**క్ట్(ఫెమా) దృష్టిలో పడింది. ఫెమా అధికారులు మారిషస్ కంపెనీ నుంచి రూ.202 కోట్లు ఇండ్ భారత్ సన్ ఎనర్జీకి అందినట్లు గుర్తించారు. మరుసటి రోజే బదిలీ చేసినట్లు నిర్ధారించారు. ఫెమా నిబంధనలు ఉల్లంఘించినట్లు నిర్ధారణ కావడంతో ఈడీ రఘురామ కంపెనీకి రూ.40 కోట్లు పెనాల్టీ విధించింది.

సుజనా చౌదరి.. ఎగవేతలో నంబర్ వన్

బ్యాంకుల నుంచి రూ. వేల కోట్ల రుణాలు తీసుకుని మోసగించిన ఘనుడు సుజనా చౌదరి. ఈ కేసులో ఈడీ దర్యాప్తుతో అతని మోసాలు వెలుగులోకి వచ్చాయి. రూ.1,289 కోట్ల జీఎస్టీ ఎగవేతతో పాటు రూ.700 కోట్ల బ్యాంకు రుణాల ఎగవేత కేసులున్నాయి. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత అనేక డొల్ల కంపెనీలు ఏర్పాటు చేసి ఎలాంటి వ్యాపారాలు చేయకుండానే రూ.1,289 కోట్ల ఇన్వాయిస్‌లు సుజనా కంపెనీలు తయారుచేశాయి. ఈ మొత్తంపై రూ.224 కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ తీసుకున్నారు. దొంగ ఇన్వాయిస్‌లు చూపి బ్యాంకుల నుంచి రూ.700 కోట్ల రుణాలు తీసుకున్నారు. జీఎస్టీ విభాగం దర్యాప్తులో ఈ మోసం బయటపడటంతో గ్రూపునకు చెందిన డైరెక్టర్లను అరెస్ట్ చేశారు. బ్యాంకు రుణాలు తీర్చడం లేదని నల్లగొండ జిల్లాలో ఉన్న స్టీల్ ప్లాంటును బ్యాంకులు సీజ్ చేశాయి. విదేశీ బ్యాంకులకు కూడా సుజనా టోపీ పెట్టారు. మారిషస్ బ్యాంక్ నుంచి రూ.100 కోట్ల రుణం తీసుకొని చెల్లించకపోవడంతో ఆ బ్యాంక్ హైదరాబాద్ కోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో కోర్టు ఏకంగా అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. బ్యాంకుల నుంచి రుణాలు ఎగ్గొట్టిన వారికి కేంద్ర మంత్రి వర్గంలో చోటు ఇవ్వడానికి ప్రధాని మోదీ నిరాకరించినా చంద్రబాబు అతనికే ఇవ్వాలని పట్టుబట్టారు. బీజేపీ తీర్థం పుచ్చుకొని విజయవాడ పశ్చిమ నుంచి పోటీ చేస్తున్నారు. రూ. 500 కోట్లు ఎగవేతకు సంబంధించి ఎన్‌సీఎల్టీ(నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్)లో ఎస్‌బీఐ 2021లో దివాలా పిటిషన్ దాఖలు చేసింది. దీనిని పరిశీలించిన ఎన్‌సీఎల్‌టీ ఆ పిటిషన్‌కు అనుమతిస్తూ తాజాగా ఉత్తర్వులిచ్చింది.

-మిగతా III లో

మరిన్ని పేజీల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

- రైతుల కోసం సీఎం జగన్ సర్కారు అత్యుత్తమ విధానాలు
- ఇతర రాష్ట్రాలూ అనుసరించదగిన విధానాలివి
- కొత్త పథకాల అమలులో ముందంజలో ప్రభుత్వం
- వైఎస్సార్ సున్నా వడ్డీతో అప్పుల నుంచి విముక్తి
- పంటకు రక్షణ కల్పించమే లక్ష్యంగా ఉచిత పంటల బీమా
- పగటి పూట 9 గంటలు నిరంతరాయంగా ఉచిత విద్యుత్
- ఇందు కోసం ఏడాదికి రూ.8,400 కోట్లు చెల్లింపు
- వ్యవసాయ విద్యుత్ **నగదు బదిలీ పథకం..**
- బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమ
- సేద్యంలో పెట్టుబడికి వైఎస్సార్ రైతు భరోసా పథకం
- ఏడాదికి 3 విడతల్లో రూ.13,500 రైతు ఖాతాల్లోకి నగదు..
- ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కౌలు రైతులకు అధిక ప్రాధాన్యం
- నాణ్యమైన ఇన్‌పుట్స్, సామర్థ్యం పెంపుదలకు ఆర్‌బీకేల సేవలు
- వికసిత్ భారత్ దిశగా ప్రోత్సాహానికి **ఇవన్నీ ఉత్తమ విధానాలు**

వ్యవసాయ రంగంలో ఏపీ పథకాలపై నీతి ఆయోగ్ కితాబు

సేద్యంలో సేవలకు సలాం



సాక్షి, అమరావతి: రైతుల సంక్షేమం, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కొత్త పథకాలు, ఉత్తమ విధానాలు అమలు చేస్తోందని నీతి ఆయోగ్ స్పష్టం చేసింది. వ్యవసాయ రంగంలో ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు ఇతర రాష్ట్రాలు అనుసరించి ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని సూచించింది. వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం అమలు చేయడంతో అప్పుల వలయం నుంచి రైతాంగం విముక్తి పొందుతున్నారనీ, ఆర్‌బీకేలు పారదర్శకంగా ఉంటూ రైతాంగానికి వెన్నుదన్నుగా నిలుస్తున్నాయని కితాబిచ్చింది. వికసిత్ భారత్ దిశగా ప్రోత్సాహానికి వివిధ రాష్ట్రాలు అమలు చేస్తున్న ఉత్తమ విధానాలు, ఆచరణలతో నీతి ఆయోగ్ నివేదిక విడుదల చేసింది. ఇందులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రైతుల కోసం కొత్తగా అమలు చేస్తున్న పథకాలు.. ఉత్తమ విధానాలు, ఆచరణలను ప్రముఖంగా ప్రస్తావించింది. వీటిని ఇతర రాష్ట్రాలు నేర్చుకోవడానికి, భాగస్వామ్యం చేయడానికి నివేదికను విడుదల చేసినట్లు పేర్కొంది. ఈ నివేదికలో నీతి ఆయోగ్ పేర్కొన్న అంశాలివే..

వడ్డీ భారం మొత్తం ప్రభుత్వమే చెల్లింపు

వైఎస్సార్ సున్నా వడ్డీతో రుణ భారం నుంచి రైతులు విముక్తి పొందారు. వారి సంక్షేమం, ప్రయోజనాలే లక్ష్యంగా ఈ పథకాన్ని సీఎం వైఎస్ జగన్ ప్రారంభించారు. సకాలంలో పంట రుణాలు చెల్లించే రైతులకు సున్నా వడ్డీ పథకాన్ని ప్రభుత్వం వర్తింప చేస్తోంది. వడ్డీ రాయితీ మొత్తాన్ని రైతుల బ్యాంకుల ఖాతాల్లోనే నేరుగా జమ చేస్తోంది. వడ్డీ భారాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తూ..లబ్ధిదారులు సకాలంలో రుణాన్ని చెల్లిస్తే ప్రభుత్వం వడ్డీని తిరిగి చెల్లిస్తోంది. పంటలకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా రైతుల ప్రయోజనాల కోసం సీఎం వైఎస్ జగన్ ఉచిత పంటల బీమా కొత్త పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకం కింద రైతుల నమోదును సులభతరం చేయడంతో పాటు కేవలం టోకెన్‌గా ఒక రూపాయి మాత్రమే వసూలు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికీ ఉచిత పంటల బీమాను వర్తింప చేయడంతో రైతులకు వరంగా మారింది. వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలు లాంటి సమయాల్లో పంటలు దెబ్బతిన్న రైతులకు ఆయా సీజన్‌లోనే క్లెయిమ్‌లను నేరుగా రైతుల ఖాతాలకే జమ చేస్తున్నారు. దీంతోపాటు పంటల భౌతిక ధ్రువీకరణ

-మిగతా III లో

రైతు భరోసా అందించే ఏకైక రాష్ట్రం

వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్ పథకాలను ఏపీ ప్రభుత్వం మాత్రమే అమలు చేస్తోందని నీతి ఆయోగ్ పేర్కొంది. రైతులకు ఆర్థిక సాయం గ్రాంట్‌గా అందిస్తున్నారని తెలిపింది. ఏడాదిలో మూడు విడతల్లో రైతులకు రూ.13,500 చొప్పున అందిస్తున్నారని, సీజన్ ప్రారంభంలో భూమిని సిద్ధం చేసి, విత్తనాలు కొనుగోలు చేయడం, ఎరువులు, కూలీల చార్జీల నిమిత్తం రైతులకు ఉపయోగపడేలా ఈ పథకాలను అమలు చేస్తున్నారని నివేదిక వివరించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కౌలు రైతులకు ఈ పథకంలో అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొంది.

ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ.8,748 కోట్లు

వ్యవసాయంలో ఉచిత విద్యుత్ కోసం రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి సుమారు రూ.8,748 కోట్లు చెల్లిస్తోందని నీతి ఆయోగ్ నివేదికలో తెలిపింది. దీన్ని మరింత పటిష్టపరిచేందుకు వచ్చే 30 ఏళ్ల పాటు నిరంతరాయంగా కొనసాగించేందుకు ముందస్తు చర్యలను ప్రభుత్వం చేపట్టిందని నివేదిక స్పష్టం చేసింది. దీంతో పాటు వ్యవసాయ విద్యుత్‌కు నగదు బదిలీ పథకాన్ని అమలు చేస్తోందని, ఇందుకోసం అన్ని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల బిల్లులకు ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తుందని పేర్కొంది. ఉచిత విద్యుత్ బిల్లు సొమ్మును రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుందని తెలిపింది. కేంద్రం సూచించిన సంస్కరణల్లో భాగంగా నగదు బదిలీ పథకాన్ని అమలు చేయనుందని, ఈ పథకంలో వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ అందించడంతో రైతులపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని తెలిపింది. వచ్చే 30 ఏళ్లపాటు ఉచిత విద్యుత్ అందించడానికి 10,000 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను అభివృద్ధి చేయనుందని తెలిపింది. రైతుల వ్యవసాయానికి ఉచితంగా పగటి పూట 9 గంటలపాటు విద్యుత్ సరఫరా కోసం ట్రాన్స్‌మిషన్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు రూ.1,700 కోట్లను ప్రభుత్వం వ్యయం చేసిందని నివేదిక తెలిపింది.

అక్రమాల ప్రియ

పేరేమో అందరికీ 'ప్రియం'గా అనిపిస్తుంది.. వ్యవహార శైలి చూసినా, విన్నా అన్నీ అప్రియాలే... టీడీపీ హయాంలో మంత్రిగా అవకాశం లభించేసరికి దోపిడీకి లైసెన్సు పొందినట్లయింది.



ఈమె గారి పతి పేరులోనే దేవుడు... లీలల్లో రావణుడే... ఈ సతీపతుల విచ్చలవిడి దోపిడీకినంద్యాల సమీపంలోని ఓ నియోజకవర్గం అడ్డాగా మారింది. నీరు-చెట్టు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు, తాగునీటి పేరిట వీరి అక్రమాలు లెక్కలేనన్ని ఉన్నాయి. వీరి దోపిడీని లెక్కగడితే రూ.వంద కోట్లు దాటి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ఈ దంపతుల కంటికి నదురుగా ఎవరి స్థలమైనా కనిపించినా.. లేదా.. స్థల వివాదాల్లో న్యాయం చేయాలని ఎవరైనా వీరి వద్దకు వచ్చినా.. పిట్టపోరు.. పిట్టపోరు.. పిల్లి తీర్చిందన్న చందంగా ఆ స్థలాలను కాజేసే దాకా వీరు నిద్రపోరు.

మాయ మాటలతో రైతులను వంచించడంలో ఈ దంపతులను మించిన వారు లేరని వీరిఅఘాయిత్యాలే చెబుతాయి..

ఎవరైనా వీరి అన్యాయాలనుప్రశ్నించారో వారిపై విరుచుకుపడతారు. డబ్బుల కోసం ఏమైనా చేయడానికి వెనుకాడరనివీరి చరిత్ర చెబుతోంది. జైలుకెళ్లి వచ్చినా పద్ధతి మార్చుకోకపోవడం వీరికే చెల్లింది.

-వివరాలు III లో

చేతులెత్తేసిన ఎల్లో గ్యాంగ్

- ఓటమి తప్పదని దూషణల పర్వం
- సీఎం జగన్‌పై దుష్ప్రచారం చేస్తూ వాయిస్ కాల్స్
- అన్‌నోన్ కాల్స్‌తో బెంబేలెత్తుతున్న ప్రజలు
- షార్ట్‌ఫిలిమ్స్‌తో సీఎం, వైఎస్సార్‌సీపీ నేతలపై తప్పుడు ప్రచారం

ఈ ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్‌సీపీ విజయం ఖాయమని స్పష్టం కావడంతో చంద్రబాబు అండ్ గ్యాంగ్ బెంబేలెత్తుతోంది. ఎలాగైనా సరే ప్రజలను తప్పుదారి పట్టించాలని తప్పుడు మార్గాలు ఎంచుకుంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులను టార్గెట్ చేస్తూ పచ్చ సోషల్ మీడియా రెచ్చిపోతోంది. స్పామ్ కాల్స్ పేరుతో జనాలకు ఫోన్‌లు చేసి విసిగిస్తోంది. ఫోన్ ఎత్తితే చాలు.. సీఎం జగన్‌పై అసభ్య పదజాలంతో దూషణలు వినిపిస్తోంది. నోటికి వచ్చిన మాటలతో తిట్ల దండకం అందుకుంటోంది. అబద్ధాలను ప్రచారం చేస్తూ బురద జల్లుతోంది. ఎవరో ఫోన్ చేస్తున్నారనుకుని ఆ ఫోన్ ఎత్తితే చాలు.. ఆ వాయిస్ కాల్‌లో సీఎం జగన్‌ను బండ బూతులు తిడుతున్నారు. పదే పదే కాల్స్ చేసి జనాలను సతాయిస్తున్నారు. ఈ క్రమంలో జనాలు అలాంటి స్పామ్ కాల్స్‌ను ఎత్తకపోవడంతో చివరికి ఎంతకు తెగించారంటే.. ఆ కాల్స్‌పై ట్రూకాలర్‌లో యువర్ జగన్, జగన్ లీడర్, మాస్ లీడర్ జగన్.. అంటూ పేర్లు వచ్చేలా చేసి.. జగన్‌ను అభిమానించే వారు ఫోన్‌లు తీసేలా చేస్తున్నారు. మరోవైపు షార్ట్‌ఫిలిమ్స్‌తో సీఎం జగన్, వైఎస్సార్‌సీపీ నేతలను దూషిస్తూ పోస్టులు పెడుతున్నారు. జగన్‌పై దుష్ప్రచారం చేయడం, టీడీపీకి ఓటు వేయాలని కోరుతుండటంతో వాటిని టచ్ చేయాలంటేనే జనాలు భయపడిపోతున్నారు. ఎలాగైనా వైఎస్సార్‌సీపీని మళ్లీ అధికారంలోకి రానీయకుండా అడ్డుకునేందుకు టీడీపీ శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తోంది. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టుగా చిత్రీకరించి.. దుష్ప్రచారం చేస్తున్నాయి. ఈ విషయమై రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ఉండే మీడియా సర్టిఫికేషన్ ఆఫ్ మానిటరింగ్ కమిటీలు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఖనిజం ఎవరికి సొంతం?!

గత ఎన్నికల్లో బీజేపీదే ఆధిపత్యం

నిలువరించేందుకు కాంగ్రెస్ యత్నం

స్టేట్ స్కాన్



హంగ్ ప్రభుత్వాలు. పదేపదే సీఎంల మార్పు. రాష్ట్రపతి పాలన. నేతల అరెస్టులు. ఇలాంటి పరిణామాలతో రాజకీయ అస్థిరతకు నెలవుగా మారింది జార్ఖండ్. దేశ ఖనిజ వనరుల్లో 40 శాతానికి నెలవైనా, అపారమైన సహజ వనరులున్నా 40 శాతం ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారు. భారీ అటవీ సంపద ఉండటంతో మావోయిస్టుల ప్రాబల్యమూ ఎక్కువే. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీలు, కాంగ్రెస్ మెరుగైన ప్రదర్శన చేస్తున్నా లోక్‌సభకు వచ్చేసరికి జార్ఖండ్‌లో పదేళ్లుగా కమనాథులే సత్తా చాటుతున్నారు. ఈసారి క్లీన్‌స్వీప్‌పై కన్నేసిన బీజేపీని అడ్డుకోవడానికి కాంగ్రెస్ సారథ్యంలో ఇండియా కూటమి సర్వశక్తులూ ఒడ్డుతోంది...

- సాక్షి, నేషనల్ డెస్క్

జార్ఖండ్ రాజకీయాల్లో నిత్యం ఏదో అలజడి రేగుతూనే ఉంటుంది. జార్ఖండ్ ముక్తి మోర్చా చీఫ్ హేమంత్ సోరెన్ మనీ లాండరింగ్ కేసులో అరెస్టవడంతో ఆయన అనుచరుడు చంపయ్ సోరెన్ సీఎంగా పగ్గాలు చేపట్టారు. బీజేపీ ఇక్కడ పదిహేనేళ్లుగా లోక్‌సభ ఎన్నికల్లో బలం పెంచుకుంటూ వస్తోంది. గత ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమి హవాయే సాగింది. 14 స్థానాలకు గాను బీజేపీ 13 చోట్ల పోటీ చేసి 11 సీట్లు చేజిక్కించుకుంది. భాగస్వామ్య పక్షం ఆల్ జార్ఖండ్ స్టూడెంట్స్ యూనియన్ (ఏజేఎస్‌యూ) ఒకచోట పోటీ చేసి గెలిచింది. కాంగ్రెస్ ప్రాభవం అంతకంతకూ మసకబారుతోంది. 2004లో 12 లోక్‌సభ సీట్ల నుంచి 2009లో ఒక్క సీటుకు దిగజారింది. 2014లోనైతే ఏకంగా సున్నా చుట్టింది! 2019లో జేఎంఎం, జార్ఖండ్ వికాస్ మోర్చా (జేవీఎం)తో కలసి పోటీ చేసినా లాభం లేకపోయింది. కాంగ్రెస్ 7, జేఎంఎం 4 చోట్ల పోటీ చేసి చెరో సీటు గెలచుకున్నాయి. జేవీఎం ఖాతా తెరవలేదు.

కుర్చీలాట...

జార్ఖండ్ రాష్ట్ర రాజకీయాల్లో తొలి నుంచీ కుర్చీలాట సర్వసాధారణంగా మారింది. 2000 సంవత్సరంలో బిహార్ నుంచి విడిపోయి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక బీజేపీ సారథ్యంలోనే తొలి ప్రభుత్వం కొలువుదీరింది. ఎన్డీఏ కూటమి తరఫున బాబూలాల్ మరాండీ తొలి సీఎం అయ్యారు. పదిహేనేళ్ల లోపే 9 సంకీర్ణాలు ఏర్పడ్డాయి. ఐదుగురు సీఎంలు మారారు. రెండుసార్లు రాష్ట్రపతి పాలన విధించారు. 2014లో బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ మెజారిటీ దక్కించుకుంది. బీజేపీ నేత రఘుబర్ దాస్ ఐదేళ్ల సుస్థిర సర్కారు నడిపారు. 2019 ఎన్నికల్లో హేమంత్ సోరెన్ సారథ్యంలో జేఎంఎం అత్యధిక సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్, ఆర్జేడీ తదితర యూపీఏ పక్షాల మద్దతుతో హేమంత్ మళ్లీ సీఎం అయ్యారు. ముగ్గురు సీఎంలు శిబు సోరెన్, హేమంత్ సోరెన్, మధు కోడా మనీ లాండరింగ్, హత్య కేసుల్లో జైలుపాలవడం విశేషం. బీజేపీ నుంచి విడిపోయి 2006లో జార్ఖండ్ వికాస్ మోర్చా (జేవీఎం) స్థాపించిన బాబూలాల్ మరాండీ 2020లో దాన్ని బీజేపీలో విలీనం చేశారు.

ఉప ఎన్నికల బరిలో కల్పన...

హేమంత్ సోరెన్ అరెస్టుతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఆయన భార్య కల్పన ఎన్నికల సమరానికి సై అంటున్నారు. గాండే అసెంబ్లీ స్థానానికి మే 20న జరిగే ఉప ఎన్నికల్లో జేఎంఎం తరఫున ఆమె పోటీ చేయనున్నారు. జేఎంఎం సిట్టింగ్ ఎమ్మెల్యే సర్ఫరాజ్ అహ్మద్ రాజీనామాతో ఇక్కడ ఉప ఎన్నిక జరుగుతోంది. కల్పనను ఎమ్మెల్యేను చేసి సీఎం సీట్లో కూర్చోబెట్టేందుకే అహ్మద్‌తో రాజీనామా చేయించారని బీజేపీ ఆరోపిస్తోంది. ఇండియా కూటమి తరఫున కల్పన జోరుగా ప్రచారం చేస్తున్నారు.

ఇండియా కూటమి సై...

రాష్ట్రంలో సంకీర్ణ ప్రభుత్వ భాగస్వాములైన కాంగ్రెస్, జేఎంఎం, ఆర్జేడీ, సీపీఐ(ఎంల్) ఇండియా కూటమిగా బరిలోకి దిగాయి. కాంగ్రెస్ 7, జేఎంఎం 5, ఆర్జేడీ, సీపీఐ (ఎంఎల్) ఒక్కో స్థానంలో పోటీలో ఉన్నాయి. విపక్షాలపై మోదీ సర్కారు వేధింపులు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం తదితరాలను ప్రధానాంశాలుగా ఇండియా కూటమి ప్రచారం చేస్తోంది. కేంద్రంలో అధికారంలోకి వస్తే జార్ఖండ్‌లో ఉద్యోగ కల్పనతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని హామీలిస్తోంది. కాంగ్రెస్ జాతీయ మేనిఫెస్టోలోని 6 న్యాయాలు, 25 గ్యారంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తోంది.



పోలింగ్ తేదీలు: మే 13, 20, 25, జూన్ 1

బీజేపీ పట్టు నిలుపుకుంటుందా?

లోక్‌సభ ఎన్నికల తర్వాత ఈ ఏడాది చివర్లో జార్ఖండ్ అసెంబ్లీకి కూడా ఎన్నికలున్నాయి. దాంతో రెండింటిపైనా బీజేపీ గురిపెడుతోంది. అవినీతి నాయకుల వల్లే అభివృద్ధి జరగడం లేదంటూ జోరుగా ప్రచారం చేస్తోంది. మోదీ హయాంలో అభివృద్ధి, అయోధ్య రామమందిరం తదితరాలను ప్రధానంగా ప్రస్తావిస్తోంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలిచిన సింగ్భూమ్ ఎంపీ గీతా కోరా తాజాగా బీజేపీలోకి జంప్ చేశారు. అక్కడి నుంచే బరిలో దిగుతున్నారు. జేఎంఎం అధ్యక్షుడు శిబు సోరెన్ కోడలు, సిట్టింగ్ ఎమ్మెల్యే సీతా సోరెన్ కూడా బీజేపీ తీర్థం పుచ్చుకోవడంతో ఎన్నికల వేళ ఇండియా కూటమికి షాక్ మీద షాక్ తగిలింది. ఈసారి కూడా బీజేపీ 13 చోట్ల, మిత్రపక్షం ఏజేఎస్‌యూ 1 స్థానంలో పోటీ చేస్తున్నాయి.

సర్వేలు ఏం చెబుతున్నాయి...

జార్ఖండ్‌లో బీజేపీ ఆధిపత్యాన్ని నిలబెట్టుకుంటుందని సర్వేలు అంటున్నాయి. ఎన్డీఏ కూటమికి 12 సీట్లు దక్కుతాయని, కాంగ్రెస్, జేఎంఎం ఒక్కో సీటుకు పరిమితం కావచ్చని అంచనా వేస్తున్నాయి.



అభివృద్ధికి పర్యాయపదం బీజేపీ. జార్ఖండ్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నాం. సింద్రీ ఎరువుల ప్లాంటు పునాదివద్ద ఏడేళ్లలోనే ఉత్పత్తి కూడా ప్రారంభించింది. మోదీ గ్యారంటీకి ఇదే నిదర్శనం. కాంగ్రెస్, జేఎంఎం అభివృద్ధి నిరోధక పార్టీలు. అవినీతి–వారసత్వ–బుజ్జగింపు రాజకీయాలకు మారుపేరు. జనం సొమ్ము దోచుకు తింటున్నాయి. గిరిజనులను లూటీ చేస్తూ వారిని ఓటు బ్యాంకులుగా మార్చుకున్నాయి.

- ధన్‌బాద్ సభలో ప్రధాని మోదీ



రాష్ట్రంపై మోదీ సర్కారుది సవతి తల్లి ప్రేమ. అరచేతిలో స్వర్గం చూపిస్తూ ప్రజలను వంచిస్తోంది. యువత, మహిళలు, గిరిజనులను మోదీ మోసం చేస్తున్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. బీజేపీయేతర ప్రభుత్వాలపై మోదీ కక్షగట్టారు. ప్రతిపక్షాల గొంతు నులిమేస్తున్నారు. మేం మా హక్కుల కోసం డిమాండ్ చేస్తుంటే జైల్లో పెడుతున్నారు.

- రాంచీ సభలో హేమంత్ సోరెన్ భార్య కల్పన

ఒడిశా ప్రచారంలో 'లుంగీ' లొల్లి!



ఒకపక్క, భానుడి భగభగ. మరోపక్క ప్రచార సెగ. పానకంలో పుడకలా ఒడిశాలో లుంగీ వివాదం రాజుకుంది. బిజూ జనతాదళ్ చీఫ్, సీఎం నవీన్ పట్నాయక్ ముదురు రంగు లుంగీ ధరించి రెండు చేతుల్లో పార్టీ గుర్తు శంఖాన్ని రెండు చేతులతో పట్టుకున్న రీల్‌ను ఇన్‌స్టాలో అప్‌లోడ్ చేశారు. రాష్ట్రంలో లోక్‌సభతో పాటు అసెంబ్లీ ఎన్నికలూ జరుగుతున్నందున, 'ఈసారి జోడు శంఖాలు. ఒకటి ఎమ్మెల్యే, ఇంకొకటి ఎంపీ. రెండు ఓట్లూ మన పార్టీకే వేసి ఆశీర్వదించండి' అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. ఒడిశా సంస్కృతిలో ధోతీ ఉంది కానీ లుంగీ ఎక్కడిదంటూ బీజేపీ విమర్శలు ఎక్కుపెట్టింది. దక్షిణాది వ్యక్తులు, బెంగాలీ ముస్లింల్లా విచిత్రంగా లుంగీలో దర్శనమివ్వడం బాలేదంటూ దుయ్యబట్టింది. ''సీఎంతో ఇలాంటి విచిత్ర వేషధారణ చేయిస్తున్న చేతిలో ప్రభుత్వం బందీగా మారింది. ఒడిశా గుర్తింపును చెడగొడుతున్నారు'' అంటూ కేంద్ర మంత్రి, బీజేపీ అగ్ర నేత ధర్మేంద్ర ప్రధాన్ విమర్శించడంతో వివాదం పెద్దదైంది. బీజేపీవి చిల్లర వేశాలంటూ బీజేడీ నేతలు లుంగీలు ధరించి మరీ కౌంటరిచ్చారు. ''సంబల్‌పురీ చేనేత లుంగీ ప్రాధాన్యాన్ని తెలియజేసేందుకే సీఎం అలా చేశారు. బీజేపీ వ్యాఖ్యలు లక్షలాది నేతన్నలను, ప్రజలను అవమానించడమే'' అన్నారు. బీజేపీ తగ్గకపోగా, బయటి సంస్కృతికి పట్టం కడుతున్నారంటూ డోసు పెంచింది. దాంతో లుంగీ–ధోతీ వార్ వైరల్‌గా మారింది.

మోదీ 1.0

ఒంటి చేత్తో బీజేపీకి విజయం

- 282 స్థానాలతో సొంతంగానే మెజారిటీ
- 44 సీట్లతో కాంగ్రెస్ ఘోర పరాజయం



భారీ కుంభకోణాలు, అవినీతి ఆరోపణలు, ధరల పెరుగుదల. పదేళ్ల పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి. వీటికి తోడు మోదీ మేనియా. అన్నీ కలిసి యూపీఏ కూటమి పుట్టిముంచాయి. 2014లో జరిగిన 16వ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాభవం మూటగట్టుకుంది. కనీసం ప్రధాన ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. లోక్‌సభలో సంపూర్ణ మెజారిటీ సాధించిన ఏకైక కాంగ్రెసేతర పార్టీగా బీజేపీ చరిత్ర సృష్టించింది. భారత రాజకీయాల్లో మోదీ శకం మొదలైంది...

- సాక్షి, నేషనల్ డెస్క్

2014లో ఏప్రిల్ 7 నుంచి మే 12 వరకు తొమ్మిది దశల్లో ఎన్నికలు జరిగాయి. బీజేపీ ఏకంగా 282 స్థానాలు కైవసం చేసుకుంది. ప్రభుత్వ ఏర్పాటుకు సొంతగానే సంపూర్ణ మెజారిటీ సాధించింది. మోదీ వారణాసి నుంచి పోటీ చేయడం యూపీలో బాగా కలిసొచ్చింది. ఏకంగా 70 స్థానాలు ఒడిసిపట్టింది. గుజరాత్, రాజస్థాన్‌ల్లోనూ క్లీన్ స్వీప్ చేసింది. ఎన్డీఏకు 353 స్థానాలు దక్కాయి. 2014 మే 26న 15వ ప్రధానిగా మోదీ ప్రమాణం చేశారు.

కాంగ్రెస్ కకావికలు



2009 లోక్‌సభ ఎన్నికల్లో 206 స్థానాలు నెగ్గిన కాంగ్రెస్ 2014లో ఏకంగా 162 సీట్లు కోల్పోయింది. తన చరిత్రలోనే అత్యల్పంగా 44 స్థానాలకు పరిమితమైంది! దాంతో లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు! యూపీఏ కూటమి 78 సీట్లతో కుదేలైంది. యూపీలోనైతే సోనియా, రాహుల్ పోటీ చేసిన రాయ్‌బరేలీ, అమేథీ మినహా ఎక్కడా గెలవలేకపోయింది. వామపక్షాలకూ కోలుకోలేని దెబ్బ తగిలింది. సీపీఎం 9, సీపీఐ ఒక్క స్థానానికి పరిమితమయ్యాయి.

ప్రచారంలో బీజేపీ మార్కు...

మోదీ సారథ్యంలో ఎన్నికల ప్రచారాన్ని బీజేపీ కొత్త పుంతలు తొక్కించింది. సంప్రదాయ ప్రసార సాధనాలతో పాటు సామాజిక మాధ్యమాలు, డిజిటల్ చానళ్లు... ఇలా ప్రతి మార్గంలోనూ ప్రజలకు చేరువైంది. ఫేస్‌బుక్, ట్విట్టర్, యూట్యూబ్ తదితరాలను పూర్తిగా వాడుకుంది. ప్రచారమంతా మోదీ చుట్టే సాగేలా వ్యూహాలు అమలు చేసింది. 11.7 కోట్ల కొత్త ఓటర్లను విపరీతంగా ఆకట్టుకుంది. నిరాసక్త ఓటర్లను కూడా బూత్‌లకు రప్పించగలిగింది. కాంగ్రెస్ సంప్రదాయ ఓటర్లలోనూ మూడింట ఒక వంతు బీజేపీ వైపు మొగ్గినట్టు అంచనా! 'మోదీ చాయ్‌లు అమ్ముకునేవా'డన్న కాంగ్రెస్ నేత మణిశంకర్ అయ్యర్ వ్యాఖ్యలను రెండు చేతులా అందిపుచ్చుకుంది. 'చాయ్ పే చర్చ'తో హోరెత్తించింది.

రాహుల్ వర్సెస్ మోదీ

ప్రధాని అభ్యర్థిత్వానికి తాను దూరమని మన్మోహన్‌సింగ్ ముందే ప్రకటించడంతో 2009లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సారథిగా రాహుల్ వ్యవహరించారు. భావి సారథి ఆయనేనని సంకేతాలిచ్చింది. నాటి గుజరాత్ సీఎం నరేంద్ర మోదీని బీజేపీ ప్రధాని అభ్యర్థిగా ప్రకటించడంతో అద్వానీ మనస్తాపం చెందారు. పార్టీ పదవులన్నింటికీ రాజీనామా చేసినా మర్నాడే వెనక్కు తీసుకున్నారు. నాలుగుసార్లు గుజరాత్ సీఎంగా చేసిన మోదీ విషయ పరిజ్ఞానం ముందు ప్రచార పర్వంలో రాహుల్ పూర్తిగా తేలిపోయారు.

16వ లోక్‌సభలో పార్టీల బలాబలాలు

(మొత్తం స్థానాలు 543)

పార్టీ	స్థానాలు
బీజేపీ	282
కాంగ్రెస్	44
అన్నాడీఎంకే	37
టీఎంసీ	34
బీజేడీ	20
శివసేన	18
ఇతరులు	108

హజారే దీక్ష

యూపీఏ–2 పాలనలో అగస్టా, కామన్వెల్త్, బొగ్గు, 2జీ తదితర కుంభకోణాలు వెలుగు చూశాయి. అవినీతికి వ్యతిరేకంగా ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు అన్నా హజారే చేపట్టిన ఆందోళనలు కాంగ్రెస్‌ను కోలుకోలేని దెబ్బ తీశాయి. అరవింద్ కేజ్రీవాల్ రాజకీయ రంగప్రవేశానికి కూడా ఆ ఆందోళనలే వేదికగా మారడం విశేషం! పప్పులు, వంట నూనెలు, ఉల్లిగడ్డల ధరలు గరిష్ఠ స్థాయికి చేరాయి. ఇతర నిత్యావసరాల ధరలూ అడ్డగోలుగా పెరిగాయి. యూపీఏ పాలనపై తీవ్ర ఆగ్రహంతో ప్రజలు బీజేపీకి బ్రహ్మరథం పట్టారు.

విశేషాలు...

- ఈవీఎంలకు ఓటర్ వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రయల్ (వీవీప్యాట్) అనుసంధానాన్ని ప్రయోగాత్మకంగా 8 లోక్‌సభ స్థానాల్లో అమలు చేశారు.
- తొలిసారిగా నోటా ఆప్షన్ అమల్లోకి వచ్చింది.
- 2014 ఎన్నికల ముందు హడావుడిగా చేసిన ఆంధ్రప్రదేశ్ విభజనతో అక్కడ కాంగ్రెస్ చావుదెబ్బ తిన్నది.

పరిచయం

రోహిణీ ఆచార్య. ఆర్జేడీ దిగ్గజం లాలుప్రసాద్ కూతురు. బిహార్ రాజకీయాల్లో ఇప్పుడు చర్చనీయంగా మారిన పేరు. రెండేళ్ల కింద తండ్రికి కిడ్నీ ఇచ్చి వార్తల్లో నిలిచిన ఆమె పట్నా ర్యాలీలో వేదిక ఎక్కినప్పుడే రాజకీయ అరంగేట్రంపై వార్తలొచ్చాయి. వాటిని నిజం చేస్తూ ఇప్పుడు తండ్రి నియోజకవర్గమైన సరన్ నుంచి లోక్‌సభకు పోటీ చేస్తున్నారు...

- సాక్షి, నేషనల్ డెస్క్

• రోహిణీ ఆచార్య
లాలు హృదయకాలేయం

లాలు కుటుంబం నుంచి ఆరో నేత...


ఆర్జేడీ వ్యవస్థాపకుడు లాలుప్రసాద్ రాజకీయ ఉద్ధండుడు. బిహార్ రాజకీయాల్లో ఒకప్పుడు తిరుగులేని కుటుంబం. భార్య రబ్రీదేవి కూడా మూడుసార్లు బిహార్ సీఎంగా చేశారు. ప్రస్తుతం శాసనమండలిలో విపక్ష నేతగా ఉన్నారు. పెద్ద కూతురు మీసా భారతి రాజ్యసభ ఎంపీ. రెండుసార్లు పాటలీపుత్ర లోక్‌సభ స్థానంలో ఓడిన ఆమె ఈసారి మళ్లీ అదృష్టం పరీక్షించుకుంటున్నారు. లాలు కొడుకులు తేజ్ ప్రతాప్, తేజస్వీ ఎమ్మెల్యేలు. తేజస్వీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత కూడా. లాలు కుటుంబం నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్న ఆరో వ్యక్తి రోహిణి. ఆమె ఎంబీబీఎస్ చదివినా వైద్య వృత్తి చేపట్టలేదు. తండ్రి స్నేహితుడైన రాయ్ రణవిజయ్‌సింగ్ కుమారుడు సమ్రేశ్‌ను పెళ్లి చేసుకుని అమెరికాలో స్థిరపడ్డారు. భర్త ఉద్యోగరీత్యా సింగపూర్‌కు మారారు. ఇద్దరు పిల్లలతో ప్రస్తుతం అక్కడే ఉంటున్నారు.

'కిడ్నీ టికెట్' విమర్శలకు దీటుగా జవాబు

రోహిణికి టికెటివ్వగానే బీజేపీ విమర్శల దాడికి దిగింది. కిడ్నీ ఇచ్చినందుకు కూతురికి లాలు లోక్‌సభ టికెట్ అమ్ముకున్నారంటూ ఎద్దేవా చేసింది. అందుకు రోహిణి గట్టిగానే బదులిచ్చారు. ''నాన్నకు కిడ్నీ ఇవ్వడం నా బాధ్యత. అయితే బిహార్ కోసం ప్రాణాలిచ్చేందుకైనా సిద్ధం. అల్పబుద్ధులు దీన్ని అర్థం చేసుకోలేరు'' అన్నారు. రోహిణిని 2017లోనే రాజ్యసభకు పంపుతారని వార్తలొచ్చినా ఆమె క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఐదేళ్లుగా సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటూ వస్తున్నారు. ఇటీవల బిహార్ సీఎం, జేడీ(యూ) అధినేత నితీశ్ కుమార్ ఆర్జేడీ కూటమికి చెయ్యిచ్చి మళ్లీ ఎన్డీఏ గూటికి చేరినప్పుడు, 'చెత్త ఎప్పుడూ డస్ట్‌బిన్‌కే చేరుతుంది' అంటూ ఆమె చేసిన వ్యాఖ్య సంచలనం రేకెత్తించింది. సామాజిక సమస్యలపైన రోహిణి నిత్యం సోషల్ మీడియాలో చురుగ్గా స్పందిస్తారు.

ఇంటి పేరు ఆసక్తికరం...

లాలుప్రసాద్, రబ్రీ దేవిలకు రోహిణి రెండో కూతురు. ఆమె పేరు వెనుక ఆసక్తికరమైన కథే ఉంది. ఆమె 1979లో పుట్టారు. పట్నాకు చెందిన గైనకాలజిస్ట్ డాక్టర్ కమలా ఆచార్య ప్రసవం చేశారు. వైద్యానికి ఫీజు తీసుకోవడానికి నిరాకరించారు. లాలు పట్టుబట్టడంతో పాపకు తన ఇంటి పేరు పెట్టమని అడిగారు. అందుకు లాలు అంగీకరించారు. పాప జన్మనక్షత్రం రోహిణి. దానికి డాక్టర్ ఇంటిపేరు కలిపి రోహిణీ ఆచార్యగా పేరు పెట్టారు. మీసా చట్టం వచ్చిన 1971లో పుట్టిన పెద్ద కూతురుకు మీసా భారతి అని లాలు పేరు పెట్టుకోవడం తెలిసిందే!



ఇదీ నవరత్నాల వెలుగులు



మంచి ప్రభుత్వం అధికారం చేపడితే... మనసున్న నేత ముఖ్యమంత్రి పదవిలో ఉంటే కుటుంబాలు దశ ఏ విధంగా తిరగనుందోన నడానికి ఉదాహరణ కొవ్వూరు మండలం వేములూరుకి చెందిన మారిశెట్టి సత్యనారాయణ బతుకు చిత్రం. పూరి పాకలోనే తుదివరకూ జీవితం కొడిగట్టిపోవల్సిందేమోననే వేదనతో ఆ కుటుంబం విచారవదనంతో ఉండేది. కానీ ఆ పాకలో క్రమేపీ వెలుతుర్లు విరజిమ్మాయి. ఆ మోములో చిరునవ్వులు చిందాయి. దీనికంతటికీ కారణం జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నవ వసంతాలు పూయించాయి. అదెలానో చూద్దాం.

- కొవ్వూరు, తూర్పుగోదావరి జిల్లా

వైఎస్సార్‌సీపీ సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధి

వైఎస్సార్ పింఛన్ కానుక	రూ.1,40,750.
వైఎస్సార్ చేయూత	రూ.56,250
ఇంటి స్థలం విలువ	రూ.2,00,000
ఇంటినిర్మాణానికి ఆర్థిక సాయం	రూ.1,80,000
మొత్తం లబ్ధి	రూ.5,77,000

దశాబ్దాల కల నెరవేరిన వేళ...

మూడు దశాబ్దాలకు పైగా రోడ్డు మార్జిన్‌లో పూరిపాకలోనే సత్యనారాయణ కుటుంబ నివాసం. సొంత ఇల్లంటూ వీరికి లేదు. ఓ గూడు కల్పించాలంటూ ఎంతో మంది నాయకుల చుట్టూ తిరిగి విసిగిపోయారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం సొంతింటి కల సాకారమైంది. ఎవరి సిఫార్సులు లేకుండానే వలంటీర్ ఇంటికి వచ్చి వివరాలు తీసుకుని వెళ్లారు. ఆ వెంటే ఇంటి స్థలం మంజూరైంది. ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షల సాయం అందించారు. జీవితంలో సొంతంటి కల నెరవేరుతుందా అనుకున్న వారి బతుకుల్లోకి ముప్పై ఏళ్ల తర్వాత ఓ పొదిరిల్లు పలకరించింది. గీత కార్మిక వృత్తి చేసుకున్న ఆ ఇంటి యజమానికి రూ.3 వేలు గీత కార్మిక పింఛన్ మంజూరైంది. వయస్సు మీద పడిన సమయంలో ఆ సొమ్ము వారి కుటుంబానికి ఎంతో ఊరటనిస్తోంది. ఇప్పటి వరకూ రూ.1,40,750 అందుకున్నారు. సత్యనారాయణ భార్య గన్నెమ్మకి చేయూత పథకం ద్వారా ఏటా రూ.18,500 చొప్పున బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నారు. ఇప్పటి వరకు రూ.56,250 అందాయి. ఇంటి స్థలం, ఇంటి రుణం అన్నీ కలిపి రూ.5.77 లక్షల లబ్ధి చేకూరింది. వారి మనవరాలికి అమ్మ ఒడి పథకం కింద ఏటా రూ.15 వేలు అందుతోంది. జగన్‌మోహన్‌రెడ్డి మేలు ఎప్పటికీ మరిచిపోలేమని వారు సంతోషంగా చెబుతున్నారు.



జగనన్న కాలనీలో నిర్మించుకున్న నూతన గృహం వద్ద మారిశెట్టి సత్యనారాయణ, గన్నెమ్మ దంపతులు

చేయూత అందించారు



ప్రభుత్వం 45 ఏళ్లు పైబడిన మహిళలకు అందించే చేయూత పథకం ద్వారా ఏటా రూ.18,500 అందిస్తున్నారు. ఈ సొమ్ము నా కుటుంబానికి ఎంతో ఉపకరిస్తుంది. నా భర్త గీత కార్మికుడు. వయస్సు మీదపడడంతో పనులకు వెళ్లలేకపోతున్నాం. ఈ సొమ్ముతో ఏటా అందించడంతో మా కుటుంబానికి ఆసరాగా నిలుస్తోంది. సంక్షేమ పథకాల ద్వారా పేదల బతుకుల్లో భరోసా కల్పించారు.

– మారిశెట్టి గన్నెమ్మ, వేములూరు, జగనన్న కాలనీ, కొవ్వూరు మండలం

మీకు తెలుసా?

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జగనన్న అమ్మ ఒడి పథకం ద్వారా తల్లుల ఖతాల్లో ఇప్పటివరకూ జమచేసిన మొత్తం రూ.25,809.5కోట్లు

మనబడి నాడు-నేడు పథకం ద్వారా రెండు దశల్లో మొత్తం 38,059 పాఠశాలల అభివృద్ధికి చేసిన ఖర్చు రూ.11,669కోట్లు

అక్రమాల ప్రియ



- నంద్యాలకు అనుకుని ఉన్న నియోజకవర్గంలోని మూడు మండలాల గుండా ప్రవహించే వక్కిలేరులో అప్పటి టీడీపీ మంత్రి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి దాదాపు మూడేళ్ల పాటు ఏటా నీరు–చెట్టు పేరిట పనులు చేస్తున్నట్లు హడావుడి చేశారు. ఒకటి రెండు కాదు.. ఏకంగా 350 పనులుగా దీన్ని విభజించి తన బంధువులైన రామతీర్థ పుట్టాలమ్మ ఆలయ అప్పటి చైర్మన్ (ప్రస్తుత బీజేపీ నాయకుడు), అప్పటి సహకార సంఘం చైర్మన్, కోటకందుకూరు మాజీ సర్పంచికి అప్పగించారు. వారు వాగులో అరకొర పనులు చేసి ఏకంగా రూ.3 కోట్లకు పైగా నిధులు కొల్లగొట్టారు. ఇందులో నాటి మంత్రికి సగం ముట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం నుంచి వర్క్ ఆర్డర్ లేకపోయినా అధికారులను బెదిరించి బిల్లులు చేయించుకున్నట్లు సమాచారం.

- రుద్రవరం మండలం నాగులవరం సమీపంలోని టీజీపీ పంట కాలువలో పూడిక తీసినట్టు అధికారులు బిల్లులూ మంజూరు చేశారు. ఇదే గ్రామానికి చెందిన నాటి మంత్రి అనుచరుడు ఇలాంటి పది పనులు సుమారు రూ.కోటితో చేసినట్లు తెలుస్తోంది. ఇందులో నాలుగు పనులు నాసిరకంగా చేపట్టగా, ఆరు పనులను అసలు చేయకుండానే బిల్లులు ఆమోదింపజేసుకుని రూ.60 లక్షలు మింగేశారని సమాచారం. ఇలా పైపై పనులు చేపట్టి దాదాపు రూ.130 కోట్ల మేర నాటి మంత్రి, జన్మభూమి కమిటీలు, వారి అనుచరులు బొక్కేశారు. రైతులకు ఉచితంగా ఇచ్చే శనగ విత్తనాల నుంచి **మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నామని ఇతర రాష్ట్రాల నుంచి మినుములను రప్పించి ఇక్కడి రైతులవే అని చెప్పి కొల్లగొట్టేశారు.**

తాగునీటి సరఫరా పేరుతో దోపిడీ...

చంద్రబాబు ఐదేళ్ల పాలనలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆ సమస్యను తమకు అనుకూలంగా మార్చుకుని అప్పటి మంత్రిగా అడ్డంగా దోచేశారు. పట్టణంలో ట్యాంకరుకు రూ.500 నుంచి రూ.750 వరకు ప్రభుత్వం బిల్లులు చెల్లించింది. మంత్రి అనుచరులు ట్యాంకర్లను కొని మున్సిపాలిటీకి అద్దెకిచ్చారు. నీటిని వారు తరలించకుండానే కోట్లాది రూపాయలు దోపిడీ చేశారు.

ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీసర్ వేషంలో వెళ్లి కిడ్నాప్..

హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లిలో 40 ఎకరాల భూమి ఆక్రమించుకునేందుకు మాజీ మంత్రి, ఆమె వర్గీయులు చేసిన కిడ్నాప్ సినిమాను తలపించింది. ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీసర్ల వేషంలో వెళ్లి కిడ్నాప్ చేయడంతో అప్పట్లో సంచలనమైంది. అయితే తీరా కిడ్నాప్ చేసిన మనుషులు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బంధువులు కావడంతో కథ అడ్డం తిరిగింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి కిడ్నాప్ చేసిన వ్యవహారంలో మాజీ మంత్రిపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆమె ఏ1 నిందితురాలు. నెలల తరబడి జైలు జీవితం గడిపారు. కిడ్నాప్ కేసులో ఓ మహిళా మాజీ మంత్రి జైలుకు వెళ్లడం అదే తొలిసారి.

కబ్జాలు, దౌర్జన్యాలు, దోపిడీలకు నిలువుటద్దం

- టీడీపీ హయాంలో 'నీరు-చెట్టు' పేరుతో రూ.కోట్ల దందా
- టెండర్‌తో పనిలేకుండా రూ.200 కోట్ల స్వాహా
- ఖాళీ స్థలాలు కనిపిస్తే దర్జాగా కబ్జా
- హైదరాబాద్‌లో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడి జైలు శిక్ష
- అయినా పద్ధతి మార్చుకోక స్వస్థలంలోనూ దౌర్జన్యాలు
- పంచాయితీకొచ్చిన ఓ వ్యక్తి నుంచి రూ.1.30 కోట్లు లాక్కున్న వైనం
- తప్పుడు పత్రాలతో బ్యాంకులకూ బురిడీ

సాక్షి, టాస్క్‌ఫోర్స్:

గత ప్రభుత్వంలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన యువ మహిళా మంత్రి అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారారు. అక్రమాలను అవలీలగా చేసేశారు. ఇప్పుడామె అధికారంలో లేకున్నా... కబ్జాలకు కొదవలేదు. ఎదిరించేవారిపై దౌర్జన్యాలకూ వెనుకాడటం లేదు. ఆమెతోపాటు ఆమె రెండో భర్త చేసిన అరాచకాలు అన్నీఇన్నీకావు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏ పనిచేసినా వారికి వాటాలు ముట్టజెప్పాల్సి వచ్చేది. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ నియామకాల్లోనూ ఈ సతీపతుల వసూళ్ల దందా సాగింది. అభివృద్ధి పనుల్లోనూ ఆ దంపతులు రూ.కోట్లలో పర్సంటేజీలు మూటగట్టుకున్నారు. చివరకు పారిశుద్ధ్య కార్మికుల నియామకంలోనూ వసూళ్లు కొనసాగించారు. వివిధ పనుల్లో టెండర్లతో పని లేకుండా రూ.200 కోట్ల వరకూ స్వాహా చేశారు. అధికారం కోల్పోయినా తమ దందాకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది.

అభివృద్ధి పేరుతో అక్రమాలు...

ఆమె టీడీపీ హయాంలో నియోజకవర్గంలో వివిధ పనుల కోసం కోట్లాది రూపాయలు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించుకుని వాటిని పక్కదారి పట్టించారు. అధికారులను బెదిరించి పనులు చేయకుండానే బిల్లులు చేయించుకున్నారు. నియోజకవర్గ పరిధిలో జరిగిన ప్రతి పనినీ తన అనుయాయులకే టెండర్‌తో ప్రమేయం లేకుండా కట్టబెట్టించి వారి వద్ద పర్సంటేజీలు నొక్కేశారు.

సతి ఆదేశం.. పతి దౌర్జన్యం..


చింతకుంట గ్రామానికి చెందిన గూడా నరసింహుడు భార్య వెంకట లక్ష్మమ్మకు ఆళ్లగడ్డ పట్టణ శివారులో 25 సెంట్ల స్థలముంది. ఆ స్థలాన్ని మహమ్మద్‌హుసేన్, నూర్ అహమ్మద్‌ల నుంచి 1995 మార్చి 27న కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. రూ.2 కోట్ల విలువ చేసే ఈ స్థలం ఖాళీగా ఉండటాన్ని గమనించిన ఈ దంపతులు ఓ సర్వేయర్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది ద్వారా 1952లో అల్లిసా పేరిట రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌ను బయటకు తీశారు. అవుకు మండలం సంగపట్నంలో నివసించే వారి మనవడు నూర్‌బాషాకు నచ్చజెప్పి మూడు భాగాలుగా చేసి 2022 డిసెంబర్1న అనుచరుల పేరున రిజిస్ట్రేషన్ చేయించేశారు. ఇప్పుడు 'గూడా' దంపతులు లబోదిబోమంటున్నారు. ఈ అరాచక దంపతుల దౌర్జన్యంలో ఇది మరో కోణం.

దౌర్జన్యాలకు నిదర్శనాలెన్నో..

- తాజాగా ఓ పంచాయితీ కోసం ఇంటికొచ్చిన ఓ ముస్లిం మైనార్టీ నాయకుడిని అందరూ చూస్తుండగానే మాజీ మంత్రి దంపతుల ఆదేశాల మేరకు అనుచరులు చితకబాది వారి వద్దనున్న రూ.1.30 కోట్లు దోచేయడం ఇప్పుడు సంచలనమైంది.
- జగత్ డెయిరీకి చెందిన అమాయక రైతుల పేర్లపై బ్యాంకు రుణాలు తీసుకుని మంత్రి తిరిగి చెల్లించకపోవడంతో ఆ రైతులు డిఫాల్టర్లుగా మారి పంట రుణాలూ పొందలేక అల్లాడిపోయారు.
- మంత్రిగా ఉన్నప్పుడు కమీషన్లకు ఆశపడి మున్సిపల్ శానిటరీ, స్వీపర్ పోస్టులతోపాటు టూరిజం శాఖలో విద్యుత్ సబ్‌స్టేషన్లలో ఉద్యోగాలను అమ్ముకున్నారు.
- నీరు చెట్టు పనుల్లో అడిగినంత కమీషన్ ఇవ్వలేదని భాచాపురం గ్రామ నాయకుడి చెక్‌బుక్ దొంగిలించి అతనిపై చెక్‌బౌన్స్ కేసు పెట్టి వేధించారు.
- మాజీ మంత్రి ప్రస్తుత భర్త ద్వారా ఖాళీ స్థలాలపై కన్నేసి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించారు. భూ కబ్జాలకు పాల్పడి బాధితులను చంపుతామని బెదిరించారు. వ్యాపారవర్గాలను భయభ్రాంతులకు గురి చేశారు.
- అవసరమైనప్పుడు అప్పులిచ్చి ఆదుకున్న స్నేహితులు, శ్రేయోభిలాషులను మోసం చేశారు. రుణాలు ఎగ్గొట్టారు. వారిని ఇంట్లోకీ రానివ్వకుండా అవమానించారు.
- తండ్రి ఇంటిపేరును దుర్వినియోగం చేయడంతో విసిగిపోయిన బంధువులు ఆమెకు దూరమయ్యారు. ఆమెను, ఆమె భర్తను బహిష్కరించారు. ఎన్నికల్లో పోటీ చేయడాన్ని వ్యతిరేకిస్తున్నారు.
- నాలుగేళ్లుగా హైదరాబాద్‌కే పరిమితమైన మాజీ మంత్రి దంపతులు ఇప్పుడు ఎన్నికలు రావడంతో పదవి కోసం మళ్లీ నియోజకవర్గంలో తిష్టవేశారు.

ప్రజల మనిషి జగన్

- పాలనపట్ల విజన్ ఉన్న నాయకుడు
- ఆయన దృష్టి అంతా రాష్ట్ర భవిష్యత్ పైనే...
- ప్రజల కోసం ఏదో ఒకటి చేయాలన్నదే ఆయన తపన
- కొన్ని తరాలపాటు ఆయన పేరు నిలిచిపోవాలన్నదే ఆకాంక్ష
- సాక్షితో ప్రసిద్ధ సినీ నటుడు భానుచందర్ ఇంటర్వ్యూ



'రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం. నిరంతరం ప్రజల మనిషిగా నిలిచిపోవాలన్నదే ఆయన ఆకాంక్ష. గత ఎన్నికల సమయంలోనే ఆయనలో ఉన్న గొప్ప ప్రజాసేవకుడిని గుర్తించాను. ఆయన తన ఆకాంక్షలు అంచనాలకు మించి జగన్ పనిచేస్తున్నారు' అని ప్రముఖ చలన చిత్ర నటుడు భానుచందర్ అన్నారు. జగన్ పాలనా దక్షతపై 'సాక్షి'తో ప్రత్యేకంగా ఆయన మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

ఇంటర్వ్యూ

నిస్సందేహంగా జగన్ ఒక బ్రిలియంట్ గై. ఆయన ఏది చేసినా ప్రజల గురించి చేస్తున్నారు. ఆయనో అసలు సిసలు యువ నేత. ఆయనది నవ యువ భావజాలం. ఆయన రాష్ట్ర భవిష్యత్తు గురించి ప్రతీ నిమిషం ఆలోచన చేస్తున్నారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ ఎలాగైతే భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పని చేస్తున్నారో... అలాగే జగన్ బాబు కూడా అదే ఆలోచనతోనే ప్రయాణం చేస్తున్నారు. ఆయన ప్రజల కోసం ఏదో ఒకటి చేయాలనే సంకల్పంతో ముందుకు వెళుతున్నారు. ప్రజల మేలు కోరి చేసే ఆయన ఆలోచనలు, ప్రణాళికలు... అన్నీ సాకారం కావాలని నేను కోరుకుంటున్నాను.

వైఎస్సార్‌లాగా కాదు... అంతకు మించి

ఈ భూమ్మీద ఎవరూ శాశ్వతం కారు. బతికినంత కాలం మనం నలుగురికి ఏం మంచి చేశామనేదే ముఖ్యం. కొన్ని తరాల పాటు మన పేరు ప్రజలకు గుర్తుండిపోవాలి. దివంగత వైఎస్సార్ విషయంలో అదే జరిగింది కదా. ఆరోగ్యశ్రీ అనే ఒక్క పథకం వల్ల వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇప్పటికీ జనం గుండెల్లో శాశ్వతంగా బతికున్నారు. అలాగే జగన్‌బాబు కూడా అంతకు మించి అనేక మంచి పనుల ద్వారా ప్రజలకు గుర్తుండిపోవాలి అని ఆశపడుతున్నారు. నిజంగా యుక్త వయసులోనే ఇలాంటి ఆలోచనా ధోరణి రావడం చాలా గొప్ప విషయం. అది సాధించే శక్తి కూడా ఆయనకు ఉంది.

-సాక్షి, అమరావతి

మంచికే మద్దతు పలకాలి

మోదీ నుంచి జగన్ బాబు దాకా ప్రజలకు మంచి చేసే వారికి మద్దతివ్వాలి అనేది నా మనస్తత్వం. విమర్శలు చేసేవాళ్లు ఎప్పుడూ ఉంటారు. మన దేశంలో గాంధీజీ మీద కూడా విమర్శలు చేస్తారు. ఎవరి విమర్శల వెనక ఏముందో ప్రజలకు బాగా తెలుసు. అయితే అవన్నీ పక్కనబెట్టి మనం ప్రజలకు ఏం చేస్తున్నాం? మన వల్ల ప్రజలకు కలుగుతున్న లాభమేమిటి? అనేది జగన్ బాబుకు ముఖ్యం. తను నమ్ముకున్న అదే పంథాలో ఆయన వెళుతున్నారు. కచ్చితంగా ఆయనకు అంతా శుభమే జరగాలి. జరుగుతుంది కూడా. నేను గత ఎన్నికల ముందు కూడా జగన్ ఆలోచనలు అద్భుతంగా ఉన్నాయని, ఆయన గొప్ప పాలన అందిస్తారని అప్పుడే చెప్పాను. ఇప్పుడు అదే జరుగుతోంది. గెలిచిన తర్వాత ఒక్కసారి కూడా జగన్‌ను నేను కలవలేదు. అయితే అది ముఖ్యం కాదు. ఆయన ప్రజలకు మంచి చేయడం నాకు ముఖ్యం. అలాంటి ముఖ్యమంత్రికి నాలా ప్రజల మంచి కోరుకునే ప్రతీ ఒక్కరూ మద్దతివ్వాలి. ఇస్తారనే నేను నమ్ముతున్నాను. తమకెవరు మంచి చేశారనేది ప్రజల్లో ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది. తమ గురించి నిరంతరం ఆలోచించే మంచి చేసిన వారినే జనం గెలిపిస్తారు. జనం గురించి ఎప్పుడూ ఆలోచించే నాయకుడు జగన్. నా ఉద్దేశం ప్రకారం మళ్లీ జగన్ గెలవడం... ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగడం ఖాయం.

సంక్షేమ సిరిమల్లిక

జగనన్న ప్రభుత్వంలో ఆర్థిక బాసట పది మందికి ఉపాధినిచ్చేలా ఎదుగుదల

మదనపల్లె పట్టణం సుభాష్‌రోడ్డు వీధికి చెందిన రాజేంద్రప్రసాద్, నాగమల్లిక భార్యభర్తలు. చిన్నపాటి వ్యాపారం ద్వారా వచ్చే చాలీచాలనీ ఆదాయంతో కుటుంబాన్ని గడపాల్సి వచ్చేది. వీరికి అమృత, వర్షిత ఇద్దరు కుమార్తెలు. పిల్లలను చదివించేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడేవారు. రేషన్‌కార్డు తప్ప ఎటువంటి పథకాలు అందేవి కావు. నాగమల్లిక తెలిసిన వారి దగ్గర అప్పు చేసి సుభాష్‌రోడ్డులోనే చిరుతిళ్ల దుకాణం ప్రారంభించారు. వచ్చే అరకొర ఆదాయంతో కుటుంబ పోషణ కష్టంగానే ఉండేది. దీనికి తోడు పిల్లల్ని గొప్పగా చదివించాలన్న కోరిక తీరేనా? అన్న బెంగ వెంటాడేది. ఇదంతా 2019కి ముందు పరిస్థితి.

వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలు చేసిన సంక్షేమ పథకాలలతో ఆ కుటుంబానికి భరోసా కలిగింది. వైఎస్సార్ ఆసరా, ఇద్దరు పిల్లలకు జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, అమ్మ ఒడి వస్తోంది. రూ.6 లక్షలు విలువ చేసే ఇంటి స్థలం ఇచ్చారు. ప్రస్తుతం పెద్ద కుమార్తె అమృత బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తోంది. చిన్న కుమార్తె హర్షిత డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. గతంలో కష్టాలు పడిన నాగమల్లిక కుటుంబం ప్రభుత్వ పథకాల ద్వారా సుభాష్‌రోడ్డులోనే ఓ షాపు పెట్టి అందులో చిరుతిళ్లు తయారు చేస్తున్నారు. నిప్పట్లు, చెక్కిలాలు, అత్తిరాసలు, మిక్చర్ వంటివి తయారు చేస్తూ హోల్‌సేల్‌గా అమ్ముతున్నారు. చిరుతిళ్ల తయారీలో 10 మంది మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు. వీటిని తయారు చేసి షాపులో రిటైల్ అమ్మకాలతో పాటు పరిసర ప్రాంతాలకు హోల్‌సేల్ ధరకు సరఫరా చేస్తున్నారు. దీంతో వారి కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకుంది.

-మదనపల్లి

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కలిగిన లబ్ధి

వైఎస్సార్ ఆసరా	రూ.32,328
జగనన్న వసతి దీవెన	రూ.23,350
జగనన్న విద్యాదీవెన	రూ.41,201
సున్నా వడ్డీ	రూ.2,850
అమ్మ ఒడి	రూ.45,000
ఇంటి స్థలం	రూ.6,00,000



చిరు తిండ్లు తయారు చేస్తున్న నాగమల్లిక, ఉపాధి పొందుతున్న మహిళలు

జీవన ప్రమాణాలు పెరిగాయి



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో చాలా మందిలో జీవన ప్రమాణాలు పెరిగాయి. తలసరి ఆదాయం పెరిగింది. ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా బలహీన వర్గాలకు అందిస్తున్న నిధులతో వారు సొంతంగా వ్యాపారం చేసుకునేందుకు వీలవుతుంది. అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెనతో పేద పిల్లలు కూడా ఉన్నత చదువులు చదువుకుని స్థిరపడ్డారు. ఇది చాలా శుభపరిణామం.

– జీఆర్ రుక్మిణి, పూర్వ ప్రిన్సిపాల్, మహిళా డిగ్రీ కళాశాల, మదనపల్లె

సేద్యంలో సేవలకు సలాం

మొదటి పేజీ తరువాయి

పత్రం కూడా రైతులకు అందిస్తోంది. రైతాంగానికి బీమా నమోదు రసీదులను కూడా పంపిణీ చేస్తున్నారు. ఉచిత పంటల బీమా నమోదు ప్రక్రియ వీలైనంత సరళంగా, అవాంతరాలు లేకుండా చేస్తున్నారు. ఈ పథకం విజయవంతంగా అమలయ్యే తీరు వ్యవసాయ అభివృద్ధిని సూచిస్తోంది.

అందివచ్చిన ఆర్‌బీకేలు: వ్యవసాయంలో సవాళ్లను పరిష్కరించేందుకు రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసింది. ఇది ఉత్తమ ఆచరణగా నీతి ఆయోగ్ కితాబు ఇచ్చింది. రైతులకు నాణ్యమైన ఇన్‌పుట్‌లు, సేవలు అందించడంతోపాటు సామర్థ్యం పెంపుదల, విజ్ఞాన వ్యాప్తిని ఆర్‌బీకేలు అందిస్తున్నాయని తెలిపింది. ఇవి పంటల సేకరణ కేంద్రాలుగా పని చేస్తూ రవాణా ఖర్చులను తగ్గించడం ద్వారా పారదర్శకంగా రైతాంగానికి భరోసా ఇస్తున్నాయని వ్యాఖ్యానించింది. ఈ కేంద్రాలు అధిక దిగుబడి సాధించడంలోను, పంటల నాణ్యతను మెరుగుపరిచేందుకు సహాయపడటంలో విజయవంతమయ్యాయని నివేదిక తెలిపింది. ఆర్‌బీకేలను పంటల కొనుగోలు కేంద్రాలుగా ప్రకటించిన తరువాత రైతులు తమ ఉత్పత్తులను గ్రామంలోనే విక్రయించుకునే వీలు కలిగింది. వీటి ద్వారా రైతాంగం ప్రభుత్వ పథకాలు నేరుగా పొందుతున్నారు. ముందుగా పరీక్షించడం ద్వారా నకిలీ విత్తనాలను నిరోధించడంతో పాటు ప్రైవేట్ అవుట్‌లెట్లలో అధిక ధరలను నిరోధిస్తున్నాయి. వ్యవసాయ యాంత్రీకరణ, ఉచిత పంటల బీమా నమోదు కార్యక్రమాలు ఆర్‌బీకేలు నిర్వహిస్తున్నాయి. రైతులకు కావాల్సిన సలహాలు, సూచనలు శాస్త్రవేత్తలు అందిస్తున్నారు.

ఆర్థిక కేటుగాళ్లకు టీడీపీ అడ్డా

మొదటి పేజీ తరువాయి

బినామీ 'బాబు'..సీఎం రమేశ్

చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు, బినామీ సీఎం రమేశ్.. అతని అక్రమ లావాదేవీలను ఆదాయపన్ను శాఖ వెలికి తీసింది. సబ్ కాంట్రాక్టర్ల ముసుగులో పనులు చేయకుండానే చేసినట్లు చూపి రూ.800 కోట్ల నిధులు సొంత ఖాతాల్లోకి మళ్లించారు. పనులు చేయకుండానే చేసినట్లు బిల్లులు తీసుకుని వాటిని చిరునామా లేని కంపెనీల్లోకి మళ్లించి ఆ కంపెనీల నుంచి సీఎం రమేశ్ సంస్థ నగదును వెనక్కి తీసుకుంది. అతనికి చెందిన నిర్మాణ రంగ కంపెనీ రిత్విక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సుమారు రూ.800 కోట్ల నిధులను వివిధ కంపెనీల ద్వారా దారి మళ్లించినట్లు ఐటీ శాఖ అధికారులకు ఆధారాలు లభించాయి. గత ఆరేళ్లలో ఎడ్కో(ఇండియా) అనే సబ్‌కాంట్రాక్టర్‌కు రూ.12 కోట్లు చెల్లించినట్లు పుస్తకాల్లో చూపారు. రికార్డుల్లో పేర్కొన్న నాలుగు చిరునామాల్లో ఆ కంపెనీ ఆనవాళ్లు ఎక్కడా కనిపించలేదు. రిత్విక్ ప్రాజెక్టులో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న సాయిబాబా వద్ద ఎడ్కో కంపెనీకి చెందిన స్టాంపులు, సీల్ దొరకడంతో గుట్టు రట్టయ్యింది. దొంగ వ్యాపారాల ద్వారా సంపాదించిన మొత్తాన్ని పార్టీకి ఇచ్చి వరుసగా రెండుసార్లు రాజ్యసభ సీటు దక్కించుకున్నారనేది అందరికీ తెలిసిందే. కేసుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీలో చేరి.. ఇప్పుడు ఆ పార్టీ నుంచి అనకాపల్లి ఎంపీగా పోటీ చేస్తున్నారు.

గంటా శ్రీనివాసరావు.. రూ.390.7 కోట్ల ఎగవేత

టీడీపీ హయాంలో మంత్రిగా ఉన్న గంటా శ్రీనివాసరావు బ్యాంకుల నుంచి భారీగా రుణాలు తీసుకొని తిరిగి చెల్లించకుండా ముప్పతిప్పలు పెడుతున్నారు. ప్రభుత్వ బ్యాంకుల నుంచి సుమారు రూ.390.7 కోట్ల రుణాలను తిరిగి చెల్లించకపోవడంతో అతని ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి బ్యాంకులు ఐదేళ్లుగా పోరాడుతున్నాయి. గంటాకు సంబంధించిన ప్రత్యూష గ్రూపు కంపెనీలు వివిధ బ్యాంకులకు వడ్డీతో కలిపి రూ.390.7 కోట్లకు పైగా రుణం తీసుకొని ఇంతవరకు ఒక్క వాయిదా కూడా చెల్లించలేదు. ఆస్తుల స్వాధీనానికి ఇండియన్ బ్యాంకు రంగంలోకి దిగింది. ఈ రుణానికి గంటా హామీ ఉండడంతో ఆయనకు చెందిన ఆస్తులు స్వాధీనం చేసుకుంటున్నట్లు పత్రికా ప్రకటనలు జారీ చేసింది. గత నెలలో ఇండియన్ బ్యాంకు విశాఖలోని బాలయ్య శాస్త్రి లేఅవుట్‌లోని గంటా స్థలాన్ని వేలం వేసేందుకు పత్రికా ప్రకటన ఇచ్చింది.




ఈ ఊరికి ఇద్దరు ఎమ్మెల్యేలు!

అనంతపురం జిల్లాలోని కొండేపల్లిది విచిత్రమైన పరిస్థితి. గ్రామం ఒక్కటే అయినా రెండు నియోజకవర్గాలు(శింగనమల, తాడిపత్రి), పుట్లూరు, తాడిపత్రి మండలాల పరిధిలో ఉంది. తాడిపత్రి పరిధిలో 70, పుట్లూరు పరిధిలో 75 కుటుంబాలున్నాయి. గ్రామం రెండు పంచాయతీల పరిధిలో ఉంది. ఊరి ఓటర్లు ఇద్దరు ఎమ్మెల్యేలను ఎన్నుకుంటారు. 2009కి ముందు గ్రామస్థులు ఇద్దరు ఎంపీలను కూడా ఎన్నుకునేవారు. అప్పట్లో పుట్లూరు మండల పరిధిలోని ఓటర్లు హిందూపురం లోక్‌సభ, ధర్మవరం అసెంబ్లీ స్థానాల పరిధిలో ఉండేవారు. పునర్విభజన తర్వాత వీరిని శింగనమల సెగ్మెంట్‌లోకి తెచ్చారు. శింగనమల.. అనంతపురం లోక్‌సభ స్థానం పరిధిలోనే ఉండటంతో ప్రస్తుతం ఒకే ఎంపీని ఎన్నుకుంటున్నారు.

చెంగాళమ్మను విస్మరిస్తే పదవి గల్లంతే!

నెల్లూరు జిల్లా సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ పరమేశ్వరీ దేవి ఆలయం వైపుగా వెళ్తూ అమ్మవారిని దర్శించుకోకపోతే ప్రజాప్రతినిధులకు పదవీ గండం తప్పదనే నమ్మకం ఉంది. చెంగాళమ్మను విస్మరించి వెళ్లిన ఇందిరాగాంధీ, ఐకే గుజ్రాల్, జయలలిత, ఎన్టీ రామారావు పదవీచ్యుతులయ్యారని అక్కడివారు నమ్ముతారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఆలయం దారి గుండా కారులో ప్రయాణించారు. ఈ తర్వాత 1977లో పదవీచ్యుతులయ్యారు. ఐకే గుజ్రాల్ ప్రధానిగా శ్రీహరికోటకు వచ్చి ఆలయం దారి గుండానే తిరిగి వెళ్లి...1998లో పదవి కోల్పోయారు. తమిళనాడు సీఎం జయలలిత, ఎన్టీఆర్‌కు కూడా ఇలాగే పదవీగండం కలిగిందనేది స్థానికుల నమ్మకం.



అయ్యో కృష్ణా! ఎంత పనిచేశావు

సహజంగా టీడీపీ అభ్యర్థులు ఎన్టీఆర్ ఫొటో పెట్టుకునే ప్రచారం చేసుకుంటారు. కానీ ఎన్టీఆర్ కృష్ణుడి వేషధారణలో ఉన్న ఫొటోను పెట్టుకుని ఓ వ్యక్తి ఎమ్మెల్యే పదవిని కోల్పోవాల్సి వచ్చింది. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నుంచి 1989 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా కలమట మోహనరావు, కాంగ్రెస్ అభ్యర్థిగా ధర్మాన నారాయణరావు పోటీపడ్డారు. కలమట మోహనరావు గెలుపొందారు. ఆయన ఎన్టీఆర్ కృష్ణుడి వేషంలోని బొమ్మతో ప్రచారం చేసి ఓటర్లను ఆకర్షించారని, ఆ ఎన్నిక రద్దు చేయాలని నారాయణరావు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు తీర్పు తనకు వ్యతిరేకంగా రావడంతో మోహనరావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కోర్టు తీర్పు వెలువడక ముందే 1994లో శాసనసభ ఎన్నికలొచ్చాయి. ఆ ఎన్నికల్లోనూ కలమట మోహనరావు గెలుపొందారు. ఎన్టీఆర్ కటౌట్ ప్రచారం కేసుకు సంబంధించి 1996లో సుప్రీంకోర్టు తీర్పు వెలువడింది. కలమటపై అనర్హత వేటు వేసింది. ఎమ్మెల్యే పదవిని కోల్పోయారు.

పేదల బతుకులు మారాయి



ప్రభుత్వం అందించే ఉచిత పథకాల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బ తింటుందన్న ప్రతిపక్ష పార్టీల ఆరోపణలు వాస్తవం కాదు. ఈ పథకాల వల్లే రాష్ట్రంలోని చాలా మంది పేద ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగయ్యాయి. సీఎం జగన్ పాలనలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఓ భరోసా దక్కింది. మూడు పూటలా తృప్తిగా తినగలుగుతున్నారు. ఈ పథకాల విలువ గురించి వాస్తవ లబ్ధిదారుల్ని అడిగితే వారే చెప్తారు.. తమ బతుకులు ఎలా మారాయో..!

– ఏఎస్‌బీ ప్రసాద్, ముక్తేశ్వరం, పి.గన్నవరం, డా బీఆర్ అంబేడ్కర్ కోనసీమ

విద్య, వైద్యానికి పెద్ద పీట



పేదింటి పిల్లలు గొప్పవాళ్లు కావాలన్నా, పేదరికాన్ని జయించాలన్నా చదువు ఒక్కటే మార్గం. విద్యా రంగం అభివృద్ధితోనే అన్ని రంగాలూ అభివృద్ధి చెందుతాయన్నది సీఎం జగన్ ఆలోచన. అందుకే నాడు–నేడులో స్కూళ్ల అభివృద్ధితోపాటు, అమ్మఒడి, విద్యా దీవెన తదితర పథకాలను అమలు చేస్తున్నారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించే దిశగా ఆరోగ్యశ్రీని రూ.25 లక్షలకు పెంచారు. ఆస్పత్రుల్ని అభివృద్ధి చేశారు. అవినీతి రహిత పాలనకు జగనన్నే సీఎం కావాలి.


– జనార్దన్ పురియా, పాత వరక, కవిటి, శ్రీకాకుళం

ఇది పేదల ప్రభుత్వం



చంద్రబాబు ప్రభుత్వంతో సీఎం జగన్ ప్రభుత్వాన్ని పోలిస్తే నక్కకీ–నాకలోకానికి ఉన్నంత తేడా ఉంది. స్వాతంత్ర్య తర్వాత ఇన్నేళ్లలో ఎవరికీ సాధ్యం కాని, ఏ ప్రభుత్వమూ సాహసించలేని గొప్ప అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సీఎం జగన్ శ్రీకారం చుట్టారు. పైసా అవినీతికి తావులేకుండా నేరుగా సంక్షేమ లబ్ధిని ప్రజల ఖాతాల్లోకి జమ చేశారు. ఇన్నాళ్లా ఈ డబ్బంతా పెత్తందారులు, దోపిడీ దొంగల జేబుల్లోకి వెళ్లినట్లు తేటతెల్లమయింది. పేదలు బతకాలంటే జగన్ గెలవాలి.

– పి.జనార్దనరావు, రిటైర్డ్ టీచర్, కస్పా, విజయనగరం



గంగపుత్రుల జీవితాల్లో
మీన రాశులు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో గంగపుత్రుల జాతకాలు మారిపోయాయి. గత ప్రభుత్వ కాలంలో వారు పడిన కష్టాలు తొలగిపోయాయి. ఈ ఐదేళ్ల కాలంలో వారింట అన్నీ మీన రాశులే. వ్యయాలన్నీ ఆదాయాలుగా మారాయి. అవమానాల స్థానంలో రాజపూజ్యాలు ఎదురయ్యాయి. ఆక్వా రైతుల జీవన ప్రమాణాలు సైతం మెరుగుపడ్డాయి. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఆటుపోట్లు ఎదుర్కొన్న మత్స్యకారులు, సంక్షోభంలో చిక్కుకున్న ఆక్వా రైతులకు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అండగా నిలిచింది.

(సంపాన వరప్రసాద రావు, సాక్షి ప్రతినిధి, అమరావతి)

గత ప్రభుత్వంలో వేట నిషేధ భృతి రూ.4 వేలే
వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఏటా రూ.10 వేలు

- డీజిల్ సబ్సిడీ రూ.6.03 నుంచి రూ.9కి పెంపు
- మత్స్యకార కుటుంబాలకు చేయూత, ఆసరా, అమ్మఒడి, ఇంటి స్థలాలు
- 50 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికి సామాజిక పింఛన్లు
- ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్.. బీమా సౌకర్యం
- ప్రతి కౌంట్‌కు గిట్టుబాటు ధర..15 రోజులకోసారి సమీక్ష
- కంపెనీలు పెంచిన ఆక్వా ఫీడ్ ధరలు మూడుసార్లు ఉపసంహరణ
- స్థానిక వినియోగం పెంపునకు ఫిష్ ఆంధ్రా పేరిట డొమెస్టిక్ మార్కెటింగ్ వ్యవస్థ
- మత్స్యకారులు, ఆక్వా రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు

వైఎస్సార్ మత్స్యకార భరోసా (వేట నిషేధ భృతి)

గత ప్రభుత్వ హయాంలో...వేట నిషేధ భృతి

సంవత్సరం	లబ్ధిదారులు	లబ్ధి(రూ.కోట్లలో)
2014-15	12,178	2.43
2015-16	66,941	13.39
2016-17	68,957	27.59
2017-18	73,017	29.21
2018-19	80,000	32.00
మొత్తం		104.62

వైఎస్ జగన్ ప్రభుత్వంలో

సంవత్సరం	లబ్ధిదారులు	లబ్ధి(రూ.కోట్లలో)
2019-20	1,02,478	102.48
2020-21	1,09,231	109.23
2021-22	97,619	97.62
2022-23	1,05,161	105.16
2023-24	1,23,519,	123.52
మొత్తం		538.01

భరోసా..భద్రత

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తున్న వేట నిషేధ భృతి (మత్స్యకార భరోసా), ఆయిల్ సబ్సిడీల కారణంగా రాష్ట్రంలో వేటకు వెళ్లే బోట్ల సంఖ్య పెరిగింది. భృతి రూ.4 వేల నుంచి రూ.10 వేలకు పెరిగింది. మెకనైజ్డ్, మోటరైజ్డ్ బోట్లకే కాకుండా తెప్పలు ఇతర సంప్రదాయ నావలపై వేట సాగించే వారికి సైతం ఈ సాయాన్ని వర్తింపజేసింది. బాబు హయాంలో ఏటా సగటున 60 వేల మంది లబ్ధి పొందితే జగన్ హయాంలో ఈ సంఖ్య 1.16 లక్షలు. డీజిల్‌పై లీటర్‌కు రూ.6.03 చొప్పున ఉన్న సబ్సిడీ రూ.9కు పెరిగింది. 50 ఏళ్లు పైబడిన మత్స్యకారులకు ఇస్తున్న పింఛన్‌దారులు 2018–19 నాటికి 42,729 మంది ఉండగా, ప్రస్తుతం 69,741 మంది అందుకుంటున్నారు. దీని కోసం రూ.759.47 కోట్లు ఖర్చు చేస్తోంది. బాబు హయాంలో ఇది రూ.51.57 కోట్లే.



బోట్ల నుంచి చేపల అన్‌లోడింగ్

ఐదేళ్లలో మత్స్యకారులకు రూ.4913 కోట్ల లబ్ధి

చేపల వేట సమయంలో ప్రమాదవశాత్తూ మృతి చెందిన 175 మందికి ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున రూ.17.50 కోట్ల పరిహారాన్ని ఈ ప్రభుత్వం అందజేసింది. చంద్రబాబు పాలనలో 300 మందికి అందిన సాయం కేవలం రూ.11.43 కోట్లు మాత్రమే. డాక్టర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో జీఎస్‌పీసీ తవ్వకాల వల్ల జీవనోపాధి కోల్పోయిన 16,554 మంది మత్స్యకార కుటుంబాలకు రూ.78.22 కోట్లు, ఓఎన్జీసీ పైపులైన్ తవ్వకాల వల్ల జీవనోపాధి కోల్పోయిన 23,458 మంది కుటుంబాలకు ఐదు విడతల్లో రూ.647.44 కోట్లు సాయాన్ని ప్రభుత్వం అందించింది. వివిధ పథకాల ద్వారా ఈ 5 ఏళ్లలో రూ.4913 కోట్ల లబ్ధి నేరుగా మత్స్యకారులకు అందించింది.

అప్సడా చట్టాలతో ఆక్వా రైతుకు రక్షణ

ఆక్వా కల్చర్ వ్యాపార కార్యకలాపాల పర్యవేక్షణ, నియంత్రణ, ప్రోత్సాహానికి వీలుగా ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ–2020, ఏపీ ఫిష్ ఫీడ్ (క్వాలిటీ కంట్రోల్) యాక్ట్–2020(అప్సడా)లను అమలులోకి తీసుకొచ్చింది. ఇవి నేడు ఆక్వా రైతులకు రక్షణ కవచాలుగా నిలిచాయి. తీర ప్రాంత జిల్లాల్లో 35 ఆక్వా ల్యాబ్స్ ఏర్పాటుతో ఇన్‌పుట్ టెస్టింగ్, వ్యాధి నిర్ధారణ సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. తీర గ్రామాల్లోని ఆర్బీకేల్లో 732 ఫిషరీస్ అసిస్టెంట్లను నియమించారు. ఆర్బీకేల ద్వారా నాణ్యమైన సీడ్, ఫీడ్ సప్లిమెంట్స్, మందులు, వలలు, ఇతర ఇన్‌పుట్స్ పంపిణీ చేస్తున్నారు. ప్రతి 15 రోజులకోసారి సమీక్షించి అంతర్జాతీయ మార్కెట్‌లో రొయ్యల ధరల హెచ్చు తగ్గులను 'అప్సడా' ద్వారా మద్దతు ధర దక్కేలా చేస్తోంది. ఐదేళ్లలో 3 సార్లు కంపెనీలు పెంచిన ఫీడ్ ధరలను వెనక్కి తీసుకునేలా చేసింది. దేశంలో మరెక్కడా లేని విధంగా ఆక్వా రైతులకు బీమా సౌకర్యం కల్పించింది. ప్రభుత్వ చర్యల ఫలితంగా డొమెస్టిక్ ఫిష్ మార్కెటింగ్‌కు స్కోచ్ అవార్డుతో పాటు 2021–22, 2023–24లలో బెస్ట్ మెరైన్ స్టేట్ అవార్డులు దక్కాయి.

ఆయిల్ సబ్సిడీ

టీడీపీ హయాంలో..

సంవత్సరం	బోట్లు	మొత్తం(రూ.కోట్లల్లో)
2014-15	460	2.96
2015-16	460	8.02
2016-17	460	10.23
2017-18	1100	7.94
2018-19	1100	30.27
మొత్తం		59.42

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో

సంవత్సరం	బోట్లు	మొత్తం(రూ.కోట్లల్లో)
2019-20	14,229	15.41
2020-21	17,504	33.28
2021-22	17,770	21.85
2022-23	20,034	27.50
2023-24	23,209	50.00
మొత్తం		148.04

ఆక్వా సబ్సిడీ లబ్ధి

సంవత్సరం	కనెక్షన్స్	సబ్సిడీ (రూ.కోట్లల్లో)
2019-20	54,142	577.03
2020-21	57,882	843.90
2021-22	61,682	956.59
2022-23	29,324	393.48
2023-24	54,072	726.87

చినలక్ష్మి సంతోషం



ఈమె పేరు కారే చినలక్ష్మి. కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం కోనపాపపేటకు చెందిన ఈమె కుటుంబానికి చేపల వేటే జీవనాధారం. వేట నిషేధ సమయంలో చంద్రబాబు ప్రభుత్వ హయాంలో కేవలం రూ.2 వేలు మాత్రమే భృతిగా ఇచ్చేవారు. 2019లో ఎన్నికలకు కొద్ది రోజుల ముందు దాన్ని రూ.4 వేలకు పెంచారు. ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏకంగా ఆ మొత్తాన్ని రూ.10 వేలకు పెంచింది. బోటులో ఆయిల్ నింపే ప్రతిసారీ సబ్సిడీ వస్తోంది. ఆమె కుమార్తెకు నాలుగేళ్లపాటు అమ్మఒడి అందింది. ఈ ఏడాది డిగ్రీలో చేరడంతో జగనన్న విద్యాదీవెన, వసతి దీవెనకు దరఖాస్తు చేసింది. చేయూత కింద రూ.18,750, ఆసరా కింద రూ.10 వేలు చినలక్ష్మికి జమ అవుతోంది. భర్తకు మత్స్యకార పింఛన్ మంజూరైంది. పొన్నాడ జగనన్న లేఅవుట్‌లో సెంటున్నర స్థలమూ ఇచ్చారు. అక్కడ సెంటు రూ. 2 లక్షలకు పైగా పలుకుతోంది. ఇంటి నిర్మాణం శరవేగంగా పూర్తవుతోంది. ఇలా గతంలో ఏ ప్రభుత్వ హయాంలోనూ లబ్ధి పొందలేదని.. వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలోనే తమకు మేలు జరిగిందని చినలక్ష్మి సంతోషంతో చెబుతోంది.

ఆక్వా రైతుకు రెట్టింపు ఆనందం

ఆక్వా రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా సాగు విస్తీర్ణం, దిగుబడులు, ఎగుమతులు గణనీయంగా పెరిగాయి. బాబు హయాంలో ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్ పరిధి నోటిఫై చేయడంలో జరిగిన నష్టాన్ని ఈ ప్రభుత్వం గుర్తించి రీ సర్వే చేయించింది. దీంతో 3,56,278 ఎకరాల విస్తీర్ణం పెరిగింది. విద్యుత్ కనెక్షన్ల సంఖ్య 54072కు చేరింది. జోన్ పరిధిలోకి వచ్చిన 10 ఎకరాలలోపు సాగుదారులందరికీ యూనిట్ విద్యుత్ రూ.1.50కే అందించడంతో మెజార్టీ ఆక్వా రైతులకు లబ్ధి చేకూరింది. గత ప్రభుత్వం ఎగ్గొట్టిన విద్యుత్ బకాయిలు రూ.340 కోట్లు సహా ఈ ఐదేళ్లలో రూ.3497 కోట్ల సబ్సిడీ అందుకున్నారు.

దేశానికే ఆదర్శంగా ఫిష్ ఆంధ్ర

స్థానిక వినియోగం పెంచడం లక్ష్యంగా ఫిష్ ఆంధ్రా బ్రాండింగ్‌తో డొమెస్టిక్ మార్కెటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. నాణ్యమైన మత్స్య ఉత్పత్తులను హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో 40–60 శాతం సబ్సిడీతో జిల్లా స్థాయిలో ఆక్వా హబ్‌లు(రూ.కోటి), వాటికి అనుబంధంగా మినీ రిటైల్ అవుట్‌లెట్స్ (రూ.3లక్షలు), డెయిలీ (రూ.10లక్షలు), సూపర్(రూ. 20లక్షలు), లాంజ్ (రూ.50 లక్షలు) యూనిట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో 2 ఆక్వా హబ్‌లతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 2,630 మినీ, 113 డెయిలీ, 66 సూపర్, 31 లాంజ్, 76 త్రీ వీలర్, 179 ఫోర్ వీలర్ యూనిట్లు మంజూరయ్యాయి. ప్రత్యక్షంగా 6941 మందికి, పరోక్షంగా 13,146 మందికి ఉపాధి లభిస్తోంది.



గ్రేడింగ్ చేసిన రొయ్యలు

రికార్డు స్థాయిలో దిగుబడులు..ఎగుమతులు

మత్స్య ఉత్పత్తుల దిగుబడులు గణనీయంగా పెరిగాయి. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో రొయ్యల ఉత్పత్తి 1.74 లక్షల టన్నులు ఉంటే.. ఈ 5 ఏళ్లలో 7.47 లక్షల టన్నులకు పెరిగింది. మంచినీటి రొయ్యల దిగుబడులు 10.04 లక్షల టన్నులు, ఉప్పునీటి రొయ్యల దిగుబడులు 7.06 లక్షల టన్నులకు చేరాయి. జాతీయ స్థాయిలో 77.55 శాతం ఏపీలోనే ఉత్పత్తి అవుతోంది. గ్రోత్ రేట్ జాతీయ స్థాయిలో 19.37శాతం ఉంటే, ఏపీలో 23.28 శాతంగా నమోదైంది. 2018–19లో రూ.16,825 కోట్ల విలువైన 3.13 లక్షల టన్నుల మత్స్య ఉత్పత్తులు ఎగుమతి అయితే, 2022–23లో రూ.19,847 కోట్ల విలువైన 3.29 లక్షల టన్నులు ఎగుమతయ్యాయి.




కాకినాడ హార్బర్ ఓ ఉదాహరణ

కాకినాడ ఫిషింగ్ హార్బర్‌లో 2018–19లో మెకనైజ్డ్, మోటరైజ్డ్, నాన్ మోటరైజ్డ్ బోట్లు 503 ఉండగా, వాటి సంఖ్య ప్రస్తుతం 578కు చేరింది. మెకనైజ్డ్ బోట్లు 398 నుంచి ఏకంగా 451కి పెరిగాయి. 2018–19 నాటికి వేటకు వెళ్లే వారి సంఖ్య 4,149 ఉంటే ప్రస్తుతం 4,763కు పెరిగింది. మెకనైజ్డ్ బోట్లపై వేటకు వెళ్లే వారి సంఖ్య 3,582 నుంచి 4,059 మందికి చేరింది. గతంలో బోట్లపై ఆధారపడి జీవనోపాధి పొందే వారి సంఖ్య 11,971 మంది ఉండగా, ప్రస్తుతం వారి సంఖ్య 14,541 మందికి పెరిగింది. మత్స్య దిగుబడులు 2018–19లో రూ.677 కోట్ల విలువైన 22,592 టన్నులు వస్తే 2023–24లో రూ.890.12 కోట్ల విలువైన 25,153 టన్నులు వచ్చాయి.



నర్సాపురం వద్ద దేశంలోనే మూడో మత్స్య యూనివర్సిటీ

నర్సాపురం సమీపంలో రూ.332 కోట్లతో 40 ఎకరాల్లో ఆంధ్రప్రదేశ్ మత్స్య యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నారు. రూ.100 కోట్లతో పరిపాలనా భవనం, అకడమిక్ బ్లాక్, బాలుర, బాలికల హాస్టల్స్, రైతు శిక్షణ కేంద్రం, వైస్ చాన్సలర్ బంగ్లా, మల్టీపర్పస్ బిల్డింగ్ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. యూనివర్సిటీ కోసం 140 పోస్టులు మంజూరు చేశారు. కార్యకలాపాలు 2023–24 విద్యాసంవత్సరం నుంచి ప్రారంభమయ్యాయి. దీనికి అనుబంధంగా బీఎఫ్ఎస్సీ కోర్సుతో 60 సీట్లతో కొత్తగా నర్సాపురం ఫిషరీస్ కళాశాలను ఏర్పాటు చేశారు. తరగతులు కూడా ప్రారంభమయ్యాయి. ముత్తుకూరు మత్స్య కళాశాలలో సీట్ల సంఖ్యను 40 నుంచి 60కి పెంచారు. విశాఖ జిల్లా నక్కపల్లి మండలం బంగారమ్మ పేట వద్ద రూ.36.55 కోట్ల అంచనాతో 30 ఎకరాల్లో ఆక్వాటిక్ క్వారంటైన్ ఫెసిలిటీ సెంటర్ (ఏక్యూ ఎఫ్‌సీ)ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. చెన్నై నుంచి కార్యకలాపాలు నిర్వహించే కోస్టల్ ఆక్వాకల్చర్ అథారిటీ (సీఏఏ) ప్రాంతీయ కార్యాలయాన్ని విజయవాడలో ఏర్పాటు చేశారు. సిబాతో పాటు మరికొన్ని కేంద్ర కార్యాలయాలను కూడా ఏపీకి తీసుకొచ్చేందుకు అడుగులు వేశారు.




ఆక్వా రంగానికి జవసత్వాలు



ఆక్వా రంగం నిలదొక్కుకోవడానికి సీఎం వైఎస్ జగన్ చొరవ, కృషి ఎంతగానో ఉపయోగపడింది. ధరలు పతనమైన సమయంలో ఏ ఒక్క ఆక్వా రైతు నష్టపోకుండా చర్యలు తీసుకున్నాం. ప్రాసెసింగ్ సంస్థలు 3 సార్లు పెంచిన ఆక్వా ఫీడ్ ధరలను ఉపసంహరించేలా చేయగలిగాం. ప్రభుత్వం నిర్దేశించిన గిట్టుబాటు ధరకే రొయ్యల కొనుగోలు చేయించగలిగాం. జోన్ పరిధిలో 10 ఎకరాల్లోపు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ విద్యుత్ సబ్సిడీ వర్తింప చేసాం.

–వడ్డి రఘురాం, వైస్ చైర్మన్, ఏపీ ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ





గోయల్ గోబెల్స్ ప్రచారం

విశాఖ కోస్తా రైల్వే జోన్‌కు భూముల కేటాయింపు విషయంలో నిజాలేవో తెలియని అజ్ఞానంలో ఈనాడు ఉంది. 'ట'కారం జోడించి, మంత్రి బొత్స సత్యనారాయణ వివరణకూ వెకిలి, వ్యంగ్య వ్యాఖ్యానాలు చేసే నీచపాత్రికేయం ఈనాడుకే చెల్లింది. విశాఖ కోస్తా రైల్వే జోన్‌కు భూములు కేటాయించినా, ఇవ్వలేదంటూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయల్ అబద్ధమాడారు. రాష్ట్రం భూమి కేటాయించిందనడానికి రికార్డుల పూర్వకంగానే ఆధారాలున్నాయి. అయినా విశాఖ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు - స్థలం కేటాయింపునకూ పోలిక పెట్టడం బట్టతలకు-మోకాలికీ ముడేసినట్లుగా ఉంది. గతంలో రైల్వే మంత్రి శ్రీవైష్ణవ్ ఇలాంటి అబద్ధమే చెప్పారు. ఇప్పుడాయనకు పీయూష్ గోయల్ తోడయ్యారు. తమ రాజకీయ ప్రయోజనానికి కేంద్ర మంత్రులు ఇలాంటి అబద్ధాలు వల్లించడం చూస్తుంటే విశాఖపట్ల బీజేపీకి ఎంత ప్రేమ ఉందో తెలియచెబుతోంది. రాష్ట్రం పట్ల నిజంగానే బీజేపీకి అంత ఆపేక్ష ఉంటే ఈ పాటికే జోన్‌ను ఏర్పాటు చేసి ఉండాలి. రాష్ట్రం కేటాయించిన భూముల గురించి నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలి. అదేమీ లేకుండా ఎన్నికల రాజకీయ స్టంటులో భాగంగా బీజేపీ తప్పుడు ప్రకటనలు చేస్తే నిజాలు అబద్ధాలైపోవు కదా...

విశాఖ రైల్వే జోన్ ఏర్పాటులో కేంద్రం జాప్యం • కేంద్ర మంత్రి గోయల్ నోట పచ్చి అబద్ధాలు

- ఈ జనవరిలోనే రైల్వేకు భూమి అప్పగింత – రైల్వే అథారిటీకీ ఫోన్ కాల్స్ ద్వారా సమాచారం
- రాష్ట్ర ప్రభుత్వ పొరపాటు లేకున్నా అడ్డగోలు వాదనలు
- పదే పదే అబద్ధాలతో జోన్ ఆలస్యం చేస్తున్న కేంద్రం



సాక్షి, విశాఖపట్నం: దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు ఆలస్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పదే పదే అబద్ధాలను వల్లెవేస్తోంది. రైల్వేకు భూములు అప్పగించి నాలుగు నెలలు గడిచినా.. ఇంతవరకూ భూమి ఇవ్వలేదంటూ కేంద్ర మంత్రులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రైల్‌రోకోలు, ధర్నాలు, నిరసన ప్రదర్శనలు చేసి రైల్వే జోన్ సాధన కోసం వైఎస్సార్‌సీపీ నిరంతరం కృషి చేసింది. జోన్ ప్రకటన చేసి ఐదేళ్లు గడుస్తున్నా.. కేంద్రం మాత్రం.. ఎన్నికల స్టంట్‌గానే చూస్తూ.. జాప్యం చేస్తోంది. క్లియర్ టైటిల్‌తో భూములు అప్పగించినా.. ఇంకా ఇవ్వలేదంటూ తాజాగా కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ఎన్నికల ప్రచారంలో చేసిన అర్థరహిత వ్యాఖ్యలు.. మరోసారి బీజేపీ చిత్తశుద్ధిని శంకిస్తున్నాయి.

మొదటి అబద్ధం శ్రీ వైష్ణవ్‌ది

రైల్వే జోన్ ఆలస్యం కావడానికి కారణం విశాఖలో రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన భూమి ఇంకా రైల్వే శాఖకు అందలేదంటూ గతంలో రైల్వే మంత్రి శ్రీవైష్ణవ్ వ్యాఖ్యలు చేశారు. భూమి ఇచ్చామంటూ ఆధారాలతో సహా రాష్ట్ర ప్రభుత్వం వెల్లడిస్తే.. అది ముంపు ప్రాంతమంటూ మెలికపెట్టారు. అది ముంపు ప్రాంతం కాదు.. మిక్స్‌డ్ జోన్ అని ఆధారాలు చూపించిన వెంటనే ఆయనకు నోట మాట రాలేదు. ఇప్పుడు ఎన్నికల సమయంలో మరోసారి ఇంకో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇంకా జోన్‌కు అవసరమైన భూమి ఇవ్వలేదంటూ అబద్ధపు ప్రచారాన్ని ప్రారంభించారు. రైల్వే జోన్‌పై కేంద్ర మంత్రులు చేస్తున్న ప్రకటనలు పూర్తిగా అవాస్తవాలు. ఎందుకంటే.. ఈ ఏడాది జనవరిలోనే భూములు ఇచ్చేశారు. వాటికి సంబంధించిన వివరాల్ని ఓసారి పరిశీలిస్తే...

- రోడ్డు విస్తరణలో భాగంగా పెందుర్తి ట్రాన్సిట్ కారిడార్ మంజూరు చేసిన సమయంలో రోడ్డు నిర్మాణానికి, రైల్వే భూముల్లో తరాలుగా ఉన్న మురికివాడల అభివృద్ధికి మొత్తం 26.11 ఎకరాలు అవసరమయ్యాయి. దీనిపై రైల్వే అధికారులతో దఫదఫాలుగా నిర్వహించిన చర్చలు సఫలీకృతం కాలేదు. చివరికి 1:2 నిష్పత్తిలో అంటే 52.22 ఎకరాలు ముడసర్లోవలో ఇచ్చే ప్రతిపాదనకు రైల్వే అధికారులు అంగీకరించారు.
- ముడసర్లోవ స్థలాన్ని రైల్వేకు ఇచ్చేందుకు 2013 ఫిబ్రవరి 2న నం.55/12తో జీవీఎంసీ కౌన్సిల్లో తీర్మానం చేశారు. దీన్ని ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2015 నవంబర్ 26న జీవో ఎంఎస్ నం. 254 జారీ చేసింది.
- విశాఖపట్నం రూరల్‌లోని ముడసర్లోవలో సర్వే నెం.26లో జీవీఎంసీకి చెందిన సుమారు 270 ఎకరాలు పోరంబోకు ఉండగా, ఇందులో 52 ఎకరాలు రైల్వే శాఖకు అప్పగించేందుకు నిర్ణయించారు.
- అప్పట్లో రైల్వే అధికారులతో సంయుక్తంగా తనిఖీలు చేసి, వారు ఆమోదించిన తర్వాతే భూమి అప్పగింత చర్యలు చేపట్టారు.
- ఈ ప్రాంత వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్ ప్రకారం అది మిక్స్‌డ్ జోన్ అని, ఏ విధమైన భవనాలైనా నిర్మించుకునేందుకు అనుకూలమైన స్థలంగా ధ్రువీకరించింది. ఆ భూమి చెరువు బ్యాక్ వాటర్లో లేదని, ముడసర్లోవ రిజర్వాయర్‌లో భాగం కాదని, ముంపునకు గురయ్యే అవకాశమే లేదని మాస్టర్‌ప్లాన్‌లో స్పష్టం చేశారు.
- ఈ విషయంపై రైల్వే అధికారుల నుంచి ఇప్పటివరకు ఎలాంటి అభ్యంతరాలు, లేఖలూ రాలేదు.
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు 2023 డిసెంబర్ మొదటి వారంలో చీఫ్ సెక్రటరీ కేఎస్ జవహర్ రెడ్డి నేతృత్వంలో జరిగిన సమీక్షలో జిల్లా కలెక్టర్ డా.మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, రైల్వే డీఆర్ఎం, ఇతర అధికారులు పాల్గొన్నారు.
- రైల్వే శాఖకు ఇవ్వాల్సిన స్థలానికి సంబంధించిన స్థితిగతుల్ని అడిగి తెలుసుకుని వీలైనంత త్వరగా భూమిని అప్పగించాలని సీఎస్ విశాఖ అధికారులను ఆదేశించారు.
- అనంతరం.. అక్కడ ఉన్న ఆక్రమణల్ని తొలగించి.. స్థానికులతో సంప్రదింపులు చేసి.. సమస్యల్ని పూర్తిస్థాయిలో పరిష్కరించి రెవిన్యూ శాఖ తమ ఆధీనంలోకి తీసుకుని భూముల హద్దుల్ని గుర్తించింది.
- మొత్తం స్థలానికి కంచె వేసి.. రైల్వేకు ఇవ్వాల్సిన 52.22 ఎకరాల భూమిని క్లియర్ టైటిల్‌తో సిద్ధం చేశారు.
- వీలైనంత త్వరగా ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని వాల్తేరు డీఆర్ఎంకు జనవరి 2న జీవీఎంసీ కమిషనర్ లేఖ ద్వారా స్పష్టం చేశారు. ఇదే లేఖను రైల్వే అథారిటీకీ పంపించడంతో పాటు ఐదారు సార్లు ఫోన్ కాల్స్ ద్వారానూ సమాచారం అందించారు.
- మార్చి 7, 2024న రైల్వే అధికారులు, జీవీఎంసీ అధికారుల మధ్య సంయుక్త తనిఖీ జరిగింది. రైల్వే వైపు నుంచి అయిదుగురు అధికారులు, జీవీఎంసీ తరఫున ఇద్దరు అధికారులు ఇందులో పాల్గొన్నారు. ఓ వైపు రైల్వే అధికారులు వరుసగా ఇక్కడి స్థల పరిశీలనలు చేస్తుంటే.. పీయూష్ గోయల్ మాత్రం అబద్ధపు ప్రచారాలు చేయడంపై విశాఖ వాసులు మండిపడుతున్నారు.

టీడీపీ ప్రభుత్వం ఏం చేసింది..?


జీవీఎంసీ, రైల్వేల మధ్య 2013లో ఒప్పందం కుదిరితే 2014 నుంచి 2019 వరకూ ఐదేళ్లపాటు టీడీపీ ప్రభుత్వమే అధికారంలో ఉంది. విభజన జరిగిన తర్వాత వచ్చిన తొలి ప్రభుత్వం అది. మరోవైపు అటు కేంద్రంలోనూ ఉన్నది ఎన్డీయే ప్రభుత్వమే. అలాంటప్పుడు ఆ ప్రభుత్వాల హయాంలో ఈ భూములను ఎందుకు రైల్వేకు అప్పగించలేదు? అప్పుడు అప్పగిస్తే ఎవరైనా అడ్డుకున్నారా? గత ప్రభుత్వం అదే స్థలాన్ని రైల్వేకు ఇవ్వకపోవడం వెనుక కారణాలు ఏంటి? అనే ప్రశ్నలు తలెత్తకమానవు.

కాకిలెక్కలు..అభూత కల్పనలు....ఊహాజనిత రాతలు.. ఇలా ఏది రాసినా ప్రజలు నమ్మేస్తారన్న ధోరణిలో పదేపదే అబద్ధాలు అదేపనిగా అచ్చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు రామోజీ. సీఎం వైఎస్ జగన్‌ను లక్ష్యంగా చేసుకొని నిత్యం విషం కక్కుతూ పైశాచికానందం పొందుతున్నాడు. ఎన్నికలు సమీపించే వేళ రోజురోజుకు దిగజారిపోతున్న చంద్రబాబు గ్రాఫ్‌ను ఏదోవిధంగా పైకి లేపేందుకు విషపూరిత రాతలు రాస్తున్నాడు. 'రైతన్నకు రంపపు కోత' అంటూ ఈనాడులో శుక్రవారం వండి వార్చిన కథనంలో వాస్తవాలు పరిశీలిస్తే... – సాక్షి, అమరావతి

దమ్ముంటే బాబు హయాంతో పోల్చి చూడు

'రైతన్నకు రంపపు కోత' అంటూ రామోజీ తప్పుడు రాతలు

- బాబు హయాంలో ఏటా కరవు కాటకాలు..వైపరీత్యాలే
- ఆ ఐదేళ్లలో రైతులు కోల్పోయిన పంటల విలువ రూ.4.50 లక్షల కోట్ల పైమాటే
- కానీ మీ బాబు ఇచ్చిన పరిహారం రూ.4,275 కోట్లే..
- రైతులకు ఎగ్గొట్టిన ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలే రూ.2,558 కోట్లు
- ఏటా సగటున 325 మండలాల చొప్పున 1,623 మండలాల్లో కరవే
- 2016-17లో కరవు, విపత్తులతో 33.15 లక్షల ఎకరాల్లో పంట నష్టం
- దాంట్లో 25 లక్షల ఎకరాల్లో దెబ్బతిన్న వరి పంట
- రూ.12,461 కోట్లు నష్టం జరిగితే.. బాబు వరి రైతులకు ఇచ్చింది రూ.932 కోట్లే
- రైతులకు అన్ని విధాలా మేలు జరిగింది వైఎస్ జగన్ పాలనలోనే



ఆరోపణ: తుపాన్లు, భారీ వర్షాలతో నష్టపోయినా అరకొర సాయమే

వాస్తవం: ఏదైనా విపత్తు వచ్చినప్పుడు తొలుత ప్రాథమిక అంచనా వేస్తారు. క్షేత్ర స్థాయి పరిశీలన తర్వాత వాస్తవ అంచనా ప్రకారం లెక్కలేసి కేంద్ర, రాష్ట్ర నిబంధనల మేరకు హెక్టార్‌కు ఎంత నిర్దేశించారో ఆ మేరకు పరిహారంగా రైతులకు చెల్లిస్తారు. రామోజీ వేసిన కాకిలెక్కలనే ఉదాహరణగా తీసుకుంటే 2016-17లో కరువు, అధిక వర్షాలతో ఏకంగా 13.08 లక్షల మంది రైతులు 33.15 లక్షల ఎకరాల్లో పంట నష్టపోయారు. దీంట్లో ప్రత్యేకంగా 20 లక్షల ఎకరాల్లో వరి పంట దెబ్బతింది. ఆనాడు ఎకరాకు 27,046 చొప్పున రూ.5405 కోట్ల పెట్టుబడిని నష్టపోయారు. ఇక ఎకరాకు 24 క్వింటాళ్ల చొప్పున 4.80 కోట్ల క్వింటాళ్ల ధాన్యాన్ని కోల్పోగా, ఆ ఏడాది సాధారణ రకం కనీస మద్దతు ధర క్వింటా రూ.1470 చొప్పున లెక్కేసినా రూ.7056 కోట్లు కలిపి మొత్తం రూ.12,461 కోట్లు రైతులు నష్టపోయారు. కానీ ఆ ఏడాది ఇన్‌పుట్ సబ్సిడీ రూపంలో రూ.1820.34 కోట్ల పరిహారం ఇస్తే, దాంట్లో వరి రైతులకు దక్కింది కేవలం రూ.932కోట్లు.. ఇలా చూస్తే ఐదేళ్లలో వైపరీత్యాల వలన రూ.50 వేల కోట్లకుపైగా పెట్టుబడులతో పాటు రూ.4.50 లక్షల కోట్ల విలువైన పంటలు రైతులు నష్టపోయారు. కానీ ఐదేళ్లలో ఇచ్చిన పరిహారం రూ.4275.75 కోట్లు మాత్రమే. పైగా 24.80 లక్షల మంది రైతులకు రూ.2558 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ ఎగ్గొట్టిన ఘనత చంద్రబాబుదే. బాబు ఎగ్గొట్టిన రూ.182.60 కోట్ల పరిహారంతో సహా ఈ ఐదేళ్లలో పైసా కూడా బకాయి పెట్టకుండా 34.41లక్షల మంది రైతులకు రూ.3261.60 కోట్ల పంట నష్టపరిహారాన్ని అందించారు.

ఆరోపణ: ముఖ్యమంత్రికి కరవు కనిపించలేదట

వాస్తవం: దేశవ్యాప్తంగా వర్షాభావ (కరవు) పరిస్థితులు నెలకొనడంతో సీఎం వైఎస్ జగన్ స్వయంగా సమీక్షించడమేకాదు.. శాస్త్రవేత్తల సిఫార్సుల మేరకు ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక అమలు చేశారు. కరవుతో పాటు మిచాంగ్ తుపాన్ వల్ల దెబ్బతిన్న రైతులకు 81వేల క్వింటాళ్ల విత్తనాలను రూ.57.55 కోట్ల సబ్సిడీతో 1.88 లక్షల మందికి పంపిణీ చేశారు. సీజన్ ముగియకుండానే 103 కరవు మండలాలను గుర్తించారు. మిచాంగ్ తుపాన్ వేళ రంగుమారిన, తడిసిన 6.79లక్షల టన్నుల ధాన్యాన్ని 1.11 లక్షల మంది రైతులకు జీఎల్‌టీతో సహా రూ.1484 కోట్లు జమ చేశారు. కరవుతో దెబ్బతిన్న 6.96 లక్షల మంది రైతులకు రూ.847.23 కోట్లు, మిచాంగ్ తుపాన్‌తో దెబ్బతిన్న 4.61లక్షల మందికి రూ.442.36 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారు.

ఆరోపణ: వరి సాగు తగ్గించి.. ధాన్యం సేకరణ కుదించి..

వాస్తవం: వ్యవసాయ పంటల సాధారణ విస్తీర్ణం 140.24 లక్షల ఎకరాలు కాగా 2023-24లో 104.94 లక్షల ఎకరాల్లో సాగైంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా 35.30 లక్షల ఎకరాల్లో పంటలు వేయకపోవడం వాస్తవమే.. కానీ ఉద్యాన పంటల విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. 3,79,437 ఎకరాల్లో పండ్లు, ప్లాంటేషన్ పంటలతో పాటు ఖరీఫ్‌లో 3,76,932 ఎకరాలు, రబీలో 31,252 ఎకరాల మేర ఇతర పంటల సాగు చేశారు. ఇలా 2023-24 సీజన్‌లో 7,87,621 ఎకరాల విస్తీర్ణంలో ఉద్యాన పంటల విస్తీర్ణం పెరిగింది. 2023-24 సీజన్‌లో 57.87 లక్షల ఎకరాలకు 48.93 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. ఎకరాకు 24 క్వింటాళ్ల చొప్పున తగ్గిన 8.94 లక్షల ఎకరాలకు 2.14 కోట్ల క్వింటాళ్ల ధాన్యం దిగుబడులు తగ్గాయి. బాబు ఐదేళ్లలో సగటున ఆహార ధాన్యాల ఉత్పత్తి 153.95 లక్షల టన్నులైతే, ఈ ఐదేళ్లలో 162.04 లక్షల టన్నులుగా నమోదైంది.

ఆరోపణ: ఉద్యాన రంగమూ కుదేలు

వాస్తవం: 2018-19లో 42.5 లక్షల ఎకరాల్లో సాగవుతున్న ఉద్యాన పంటలు 2022-23 నాటికి ఏకంగా 45.61 లక్షల ఎకరాలకు పెరిగింది. 2018-19 నాటికి 305 లక్షల టన్నులున్న దిగుబడులు 2022-23 నాటికి ఏకంగా 368.89 లక్షల టన్నులకు చేరింది. సాగులో 15 శాతం, దిగుబడుల్లో 20.9 శాతం వృద్ధి రేటు సాధించింది. బాబు హయాంలో 24వేల టన్నుల అరటి ఎగుమతి జరిగితే ఈ ఐదేళ్లలో 1.75లక్షల టన్నులు ఎగుమతయ్యాయి. తాడిపత్రి నుంచి ముంబైకి ప్రత్యేకంగా కిసాన్ రైళ్లను నడిపే పరిస్థితి ఏర్పడింది. ఉద్యాన హబ్‌గా రాష్ట్రం ఆవిర్భవిస్తుంటే ఎక్కడ కుదేలైందో రామోజీకే తెలియాలి.

ఆరోపణ: అనుబంధ రంగాల ఊపిరి తీశారు

వాస్తవం: ఈ ఐదేళ్లలో 35 లక్షల ఎకరాలు జీడి, 1.44లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్, 40 వేల ఎకరాల్లో పట్టుసాగు పెరిగింది. దిగుబడి పరంగా చూస్తే బాబు హయాంలో వంద గుడ్లకు 60 కేజీల పట్టు దిగుబడి వస్తే, ఈ ఐదేళ్లలో 70-75 కేజీల చొప్పున వచ్చింది. ఆయిల్ పామ్ హెక్టార్‌కు 15 టన్నుల నుంచి 18.81 టన్నులకు పెరిగింది. జీడి పంట ఎకరాకు సగటున 800 కిలోల నుంచి 1150 కిలోలకు పెరిగింది. ఆర్బీకేలకు అనుబంధంగా 540 గోదాములతో పాటు 478 కలెక్షన్ సెంటర్స్, 89 కోల్డ్ రూమ్స్, 2905 ప్యాక్ హౌస్‌లతో పాటు రైతులకు వ్యక్తిగతంగా 1156, రైతు సంఘాలకు 165 ఫామ్ పాండ్స్ నిర్మించారు. ఆర్బీకేలకు అనుబంధంగా ఏర్పాటు చేసిన యంత్ర సేవా కేంద్రాల ద్వారా 6362 ట్రాక్టర్లతో సహా 38,212 పరికరాలు ఇచ్చారు. వీటిలో 9,834 స్ప్రేయర్లు ఇస్తే ఒక్క స్ప్రేయర్ కూడా ఇవ్వలేదని ఎలా రాశారో రామోజీకే తెలియాలి.

ఆరోపణ: అమూల్‌కైతే అత్యుత్సాహం

వాస్తవం: 'జగనన్న పాల వెల్లువ' (జేపీవీ)తో పాడి రైతుల జీవితాలకు భద్రత..భరోసా కల్పిస్తోంది. లీటర్‌పై రూ.4 మేర అదనపు ప్రయోజనం కల్పిస్తామంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీకి మిన్నగా రూ.10 నుంచి రూ.20 వరకు పాడి రైతుకు అదనంగా లబ్ధి చేకూరింది. 4794 గ్రామాల్లో 4.19 లక్షల మంది పాడి రైతుల నుంచి 16.72 కోట్ల లీటర్ల పాలు సేకరించగా, రూ.762.89 కోట్లు వారి ఖాతాల్లో జమైంది. మూతపడిన మదనపల్లి డెయిరీని ఇప్పటికే పునరుద్ధరించగా, చిత్తూరు డెయిరీని రూ.385 కోట్ల అమూల్ పెట్టుబడులతో పునరుద్ధరిస్తున్నారు.

ఆరోపణ: ఆక్వా రైతులకు ముప్పతిప్పలు

వాస్తవం: ఆక్వా రైతులకు యూనిట్ రూ.1.50 చొప్పున విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ. ఆక్వాజోన్ పరిధిలో 10 ఎకరాల్లోపు సాగుచేసే 3.34 లక్షల ఎకరాలకు ఆక్వా సబ్సిడీ అందిస్తున్నారు. జోన్ పరిధిలో ఉన్న కనెక్షన్లలో 95 శాతం మంది ఆక్వా సబ్సిడీ పొందుతున్నారు. గత ప్రభుత్వం ఎగ్గొట్టిన రూ.340 కోట్ల బకాయిలతో పాటు ఈ 58 నెలల్లో రూ.3,497 కోట్లు ఆక్వా సబ్సిడీ కింద ఈ ప్రభుత్వం ఖర్చుచేసింది. ఇలా విద్యుత్ సబ్సిడీ నుంచి విత్తన సబ్సిడీ వరకు బాబు ఎగ్గొట్టిన బకాయిలు చెల్లించడమే కాదు.. ఈ ఐదేళ్లలో 1.86 లక్షల కోట్లు రైతులకు నేరుగా అందించిన ఘనత వైఎస్ జగన్ ప్రభుత్వానికే దక్కుతుంది. మాట్లాడితే పొరుగునున్న తెలంగాణాతో పోల్చడం కాదు...దమ్ముంటే మీ బాబు హయాంతో ఈ ఐదేళ్లు పోల్చి చూడు.. రైతులకు ఎవరి హయాంలో ఎక్కువగా మేలు జరిగిందో అర్థమవుతుంది రామోజీ.

రైతు మరణాలపైనా రోత రాతలే!

రైతు ఆత్మహత్యలపై ఈనాడు రామోజీ విషపు రాతలు

- వాస్తవాలు తెలుసుకోకుండా బురద జల్లే యత్నం
- అన్నదాత ఆత్మహత్యకు పాల్పడకూడదన్నదే సీఎం జగన్ లక్ష్యం
- అందుకే రైతులకు అన్ని విధాలుగా అండదండలు
- ఈనాడు కథనంలో ఓ రైతు కుటుంబానికి పరిహారం పెండింగ్‌లో ఉంది
- మరో ఇద్దరు రైతులు వ్యక్తిగత కారణాలతో చనిపోయినట్లు తేల్చిన కమిటీలు
- ఏడాది తర్వాత సమాచారమిచ్చిన మరో ఇద్దరి కుటుంబాలు
- ఎన్నికల కోడ్ కారణంగా నిలిచిన పరిహారం

సాక్షి, అమరావతి : నిజాలతో పనిలేదు. క్షేత్రస్థాయి వాస్తవాలు పట్టనే పట్టవు. కేవలం బురద జల్లడానికి ఓ కథనం. అధికారంలో ఉన్నది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కాబట్టి.. ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచేలా 'జగన్ ఏలుబడి.. బలిపీఠంపై సాగుబడి' అంటూ అడ్డగోలుగా అసత్య కథనం ఈనాడులో అచ్చేశారు రామోజీరావు. రైతు ఆత్మహత్యలనూ రాజకీయ ప్రయోజనం కోసం వాడుకుకోవడం రామోజీ, చంద్రబాబుకే చెల్లింది. ఒక వ్యక్తి చనిపోయాక ఇచ్చే నష్టపరిహారం ఆ వ్యక్తి కుటుంబానికి తప్ప అతనికి వ్యక్తిగతంగా ఏమాత్రం ఉపయోగపడదు. అందుకే ఏ ప్రభుత్వమైనా వ్యక్తి మరణించాక ఆ కుటుంబాన్ని ఆదుకునే ప్రయత్నాలు చేస్తాయి. ఇందుకోసం కొంత పరిహారాన్ని ఇస్తాయి. అయితే, అసలు ఆ వ్యక్తి చనిపోకుండా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రయత్నం. ముఖ్యంగా అన్నదాతలు. రాష్ట్రంలో ఏ ఒక్క అన్నదాతా బలవన్మరణం పొందకుండా, వీలైనంత వరకూ సుఖసంతోషాలతో జీవించేలా ప్రోత్సహించాలన్నది సీఎం జగన్ ఆకాంక్ష. గడిచిన ఐదేళ్లుగా ఆయన చేస్తున్నదీ ఇదే. అందుకే వ్యవసాయాన్ని తన ప్రాధాన్యాల్లో ఒకటిగా చేసుకొని, వ్యవసాయమంటే దండగ కాదు.. పండుగ అనుకొనేలా రైతులకు అండదండగా నిలుస్తున్నారు. విత్తు నుంచి విక్రయం వరకు రైతులకు వెన్నుదన్నుగా నిలిచారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో పెద్ద ఎత్తున సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశారు. ఇవేమీ పట్టని రామోజీ ఎన్నికల వేళ చావురాతలతో క్షుద్ర ఆనందం పొందుతున్నారు. శుక్రవారం ఈనాడు మొదటి పేజీలో ప్రచురించిన కథనంలో పేర్కొన్న రైతు జయరాముడు గతేడాది ఆగస్టు నెలలో చనిపోయారు. ఆయన కుటుంబానికి పరిహారం మంజూరైంది. ఎన్నికల కోడ్ కారణంగా పెండింగ్‌లో ఉంది. పల్నాడు జిల్లా పాకలపాడుకు చెందిన హనుమంతరావు (49) 2020 నవంబర్ 18న, ఇదే జిల్లాకు చెందిన మండడికి చెందిన మలంరెడ్డి శ్రీనివాసరెడ్డి (53) ఈ ఏడాది ఫిబ్రవరి 28న ఆత్మహత్య చేసుకున్నారు. వీరిరువురు వ్యవసాయ అవసరాల కోసం చేసిన అప్పులు తీర్చలేకనో మరే ఇతర వ్యవసాయ పరమైన కారణాలతోనో ఆత్మహత్యకు పాల్పడలేదని, వ్యక్తిగత కారణాలతోనే బలవన్మరణం పొందారని జిల్లా స్థాయి కమిటీ విచారణలో తేలడంతో వారి కుటుంబాలకు పరిహారం తిరస్కరణకు గురైంది. చిత్తూరు జిల్లా ఆర్. కురవపల్లికి చెందిన సురేంద్ర 2020 ఫిబ్రవరి 28న, ప్రకాశం జిల్లా నమశ్శివాయపురం గ్రామానికి చెందిన అవులూరి ఏడుకొండలరెడ్డి 2021 సెప్టెంబర్ 15వ తేదీన మృతి చెందారు. వీరు చనిపోయిన తర్వాత కుటుంబ సభ్యులు స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వలేదు. ఫలితంగా ఈ రైతు ఆత్మహత్యలపై ఎలాంటి విచారణ జరగలేదు. గతేడాది చివర్లో అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. విచారణ జరిపిన అధికారులు ఆ మేరకు ప్రతిపాదనలను ఆన్‌లైన్‌లో పంపే అవకాశం లేకపోవడంతో మాన్యువల్‌గా పంపారు. ఈ ఇరువురికి కూడా ఎన్నికల కోడ్ కారణంగా మంజూరు చేయలేని పరిస్థితి ఏర్పడింది. వాస్తవాలిలా ఉంటే రామోజీ మాత్రం అబద్ధాలు అచ్చేసి, వైఎస్ జగన్ ప్రభుత్వం ఏదో పెద్ద నేరం చేసినట్లుగా విష ప్రచారం చేసే ప్రయత్నం చేశారు.

వక్రభాష్య సిద్ధాంతి

ఉద్యోగులకు బకాయిలు చెల్లింపుపై రామోజీ ఏడుపు గొట్టు రాతలు

- ఎన్నికల వేళ అంటూ వక్రభాష్యం-బకాయిలు చెల్లింపు నిరంతర ప్రక్రియ
- గత ప్రభుత్వాల కన్నా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే ఎక్కువ మేలు
- ఉమ్మడి ఏపీలో డీఏ రద్దు చేసింది బాబు సర్కారే

సాక్షి, అమరావతి: ఏ వంకా దొరక్కపోతే డొంక పట్టుకుని ఏడ్చినట్టుంది రామోజీ తీరు. ప్రభుత్వ ఉద్యోగులకు బకాయిలు చెల్లిస్తుంటే అదేదో తప్పయినట్టు 'ఎన్నికల వేళ బకాయిల తాయిలం' అంటూ వక్రభాష్యం చెప్పారు. బకాయిల చెల్లింపు అనేది నిరంతర ప్రక్రియ. ఎన్నికల వేళ బకాయిలు ఇవ్వకూడదనే నిబంధన ఏదీ ఉండదు. గత నెలలోనూ కొన్ని బకాయిలను ప్రభుత్వం విడుదల చేసింది. ఇప్పుడు సరెండర్ లీవ్స్‌కు నగదు చెల్లింపులు చేస్తోంది. దశల వారీగా బకాయిలను చెల్లిస్తామని ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన మాటను నెరవేరుస్తోంది. ఇది రామోజీకి తెలుసు. కానీ ఉద్యోగులు ప్రభుత్వ పక్షాన ఉన్నారన్న అక్కసుతో అభూత కల్పనలు రాసేశారు. అసలు ప్రభుత్వ ఉద్యోగులను రాచి రంపాన పెట్టిన ఘనత, మోసం చేసిన చరిత్ర చంద్రబాబు నాయుడుదేనన్న చేదు నిజాన్ని దాచిపెట్టి సిద్ధాంతాలు చెబుతారు.



బాబు చేతులెత్తేస్తే.. జగన్ చేసి చూపించారు

- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం అసాధ్యమని చంద్రబాబు పేర్కొంటే సీఎం జగన్ సుసాధ్యం చేశారు.
- అనేక సంవత్సరాలుగా పరిష్కారం చూపకుండా గాలికి వదిలేసిన సీపీఎస్ సమస్య పరిష్కారానికి ఈ ప్రభుత్వం ఒక మార్గం చూపింది. సీపీఎస్ రద్దు సాధ్యం కాని నేపథ్యంలో మెరుగైన పెన్షన్ వచ్చేలాగ జీపీఎస్‌ను తీసుకువచ్చింది.

ఉద్యోగుల పట్ల బాబు తీరు

- ✔ ఉద్యోగులు లంచగొండులని మనసులో మాట పుస్తకంలో ముద్రించారు.
- ✔ వేతనాలు పెంచాలని చిరుద్యోగులు రోడ్డెక్కితే అణచి వేశారు.
- ✔ ఉమ్మడి ఏపీలో పెన్షనర్లకు డీఏ రద్దు చేశారు.
- ✔ రెగ్యులర్ ఉద్యోగాలు భర్తీ చేయకూడదని ఉమ్మడి ఏపీలో జీవో ఇచ్చారు.

జగన్ ప్రభుత్వ స్నేహతత్వం

- ✔ వైఎస్సార్‌సీపీ ఉద్యోగుల పక్షపాత ప్రభుత్వంగా వ్యవహరిస్తోంది.
- ✔ ప్రభుత్వ ఉద్యోగులపై ఒత్తిడి తగ్గించేందుకు గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసింది.
- ✔ జీపీఎస్, మెడికల్ రీయింబర్స్‌మెంట్ తదితర వాటికి రూ.6000 కోట్లు చెల్లించింది.
- ✔ గత ఎన్నికల ముందు చంద్రబాబు రెండు డీఏలకు పోస్ట్ డేటెడ్ జీవోలను జారీ చేస్తే ఆ డీఏ బకాయిలను కూడా జగన్ ప్రభుత్వ చెల్లించింది.
- ✔ గత ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు అధికారంలోకి రాగానే మధ్యంతర భృతి కింద ఉద్యోగులు, పెన్షనర్లకు రూ.17,918 కోట్లు చెల్లించింది.
- ✔ 11వ పీఆర్సీ సిఫార్సులను అమలు చేయడం ద్వారా రూ.11,707 కోట్లు అదనపు వ్యయాన్ని భరించింది.
- ✔ ఉద్యోగ సంఘాలు అడగకుండానే 12వ పీఆర్సీ ఏర్పాటు చేసింది.
- ✔ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచింది.

ఉద్యోగ వంచకుడు బాబు...
ఉద్ధారకుడు జగన్

విద్రోహం..వినాశనం..విద్వేషం...ఇలాంటి పదాలకు పర్యాయపదం ఒక్కటే...అదే రామోజీ...రోజూ ఏదో ఒక వర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొట్టే రాతలు రాయనిదే ఈ అతితెలివి మేధావికి నిద్రపట్టడం లేదు...దీనికితోడు ఎవరైనా రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశంసిస్తే తట్టుకోలేనంత కడుపుబ్బరం...అజీర్ణం...సానుకూలత అనే పదాన్ని ఈ వ్యర్థాక్షరం మరిచిపోయి చాలాకాలమై పోయింది...బుర్రలో ఆలోచనలన్నీ వక్రమార్గం పట్టాయి...తనలోని దురూహలన్నీ చంద్రబాబుకు అక్కరకు రావాలని పరితపించిపోయి...జగన్‌పై విద్వేషంలో దారితప్పిన రాతలు రాస్తున్నాడీ అక్షర అష్టావక్ర...ఈ క్రమంలోనే ఉద్యోగులకు అన్యాయం జరిగిపోతోందంటూ వారిపై కపట ప్రేమను ఒలకబోస్తూ...'జీవితాలతో ఆడుకున్నారు'... శీర్షికన సోమవారం ఈనాడులో ఓ విద్రోహపూరిత కథనాన్ని రాశారు.. నిజానికి ఉద్యోగులను వంచించిందే చంద్రబాబు... బాబు హయాంలోనూ జీతాలు ప్రతీనెలా 20లోపే చెల్లించేవారు...ఇప్పుడూ ఇదే కొనసాగుతోంది...ఇది రామోజీకీ తెలుసు...చంద్రబాబు తన చావిట్లో మనిషి కనుక బాబు తప్పులన్నీ తనకు ఒప్పులే. ఈ విషాక్షరానికి జగన్ ప్రభుత్వం ఉద్యోగులకు చేసిన, చేస్తున్న మంచి అక్కర్లేదు...రామోజీ రాతలకు చెంప ఛెళ్లుమనిపించేలా ప్రతిస్పందన ఇది...

- నేడు వేతనాల వ్యయం రూ.11 వేల కోట్లకు పైగా ..
- పెన్షనర్లకు రూ.6 వేల కోట్లకు పెరుగుదల
- 12వ పీఆర్సీ ఏర్పాటు పట్ల ఉద్యోగ సంఘాల హర్షం
- నిజాలు జీర్ణించుకోలేకే అవాస్తవాలతో రామోజీ రెచ్చగొట్టే రాతలు
- పెన్షనర్లకు డీఏ ఇవ్వబోమని రద్దు చేసింది బాబు
- నాటి డీఏ బకాయిలను జగన్ సర్కారే చెల్లించింది...



చంద్రబాబు హయాంలో
ఉద్యోగుల వేతనాల వ్యయం
రూ.38,995.33 కోట్లు
పెన్షనర్ల వ్యయం
రూ.15,220.97 కోట్లు

సీఎం జగన్ హయాంలో
ఉద్యోగుల వేతనాల వ్యయం
రూ.50,882.58 కోట్లు
పెన్షనర్ల వ్యయం
రూ.21,183.88 కోట్లు

సాక్షి, అమరావతి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనమే తప్ప కష్టాలు కాదని రామోజీ తెలుసుకోవాలి.. ప్రతిపక్ష నేతగా ఉద్యోగులకు ఇచ్చిన హామీల్లో అన్నింటినీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నెరవేర్చారు. ఇచ్చిన మాట మేరకు ఉద్యోగులకు, పెన్షనర్లకు భారీ ఆర్థిక ప్రయోజనాలను చేకూర్చారు. ఇందుకు నిదర్శనం ఉద్యోగులు, పెన్షనర్ల వేతనాల వ్యయం భారీగా పెరగడమే. చంద్రబాబు హయాం కన్నా ఉద్యోగుల వేతనాల వ్యయం రూ. 11 వేల కోట్లకు పైగా పెరిగింది. పెన్షనర్లకు చెల్లింపుల వ్యయం రూ.6 వేల కోట్లకు పెరిగింది. ఈ గణాంకాలన్నీ కాగ్ నివేదికలోనివే. ఉద్యోగుల సమస్యలన్నింటినీ పరిష్కరించడంతో పాటు అడగకుండానే 12వ పీఆర్సీని ఏర్పాటు చేశారు. దీనిపై ఉద్యోగ సంఘాలన్నీ హర్షం వ్యక్తం చేశాయి. వారికి కలిగిన ఆర్థిక ప్రయోజనాలను జీర్ణించుకోలేని రామోజీ ఎన్నికల ముందు అవాస్తవాలతో వారిని రెచ్చగొట్టే రాతలకు దిగజారారు. ఒక్క సీపీఎస్ రద్దు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై పెనుభారం పడుతున్న నేపథ్యంలో ఉద్యోగ సంఘాలకు నచ్చచెప్పి మెరుగైన పెన్షన్ వచ్చేలా జీపీఎస్ అమలును ప్రకటించారు. వారి బకాయిలను గతంలోనే సుమారు రూ.6000 కోట్లు చెల్లించారు. ఈ ఏడాది మార్చి 30న ఏపీజీఎల్ఐ, జీపీఎఫ్ బకాయిలనూ ప్రభుత్వం చెల్లించింది. ఈ చర్యలన్నింటి పట్ల ఉద్యోగ సంఘాల నేతలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల సీఎస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలోనూ వీరు తమ సమస్యల పరిష్కారం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. వారి సంతృప్తి రామోజీకి అజీర్తిగా ఉంది. అందుకే వైకాపా పాలనలో 1న జీతాలు ఇవ్వడం గగనమే అంటూ పచ్చి అబద్ధాలతో ఆ వర్గాలను రెచ్చగొట్టాలనే ధోరణితో ఈనాడులో అక్కసు వెళ్లగక్కారు.

ఉద్యోగులు, పెన్షనర్లకు 1 నుంచే వేతనాలు

ఏ రాష్ట్ర ప్రభుత్వమూ ఉద్యోగులందరికీ ఒకటో తేదీనాడే జీతాలు చెల్లించడం అనేది జరగడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గానీ విభజన అనంతరం చంద్రబాబు ప్రభుత్వంలో గానీ ఏనాడూ ఉద్యోగులందరికీ 1న జీతాలు చెల్లించిన దాఖలాలు లేవు. 1 నుంచి 20వ తేదీలోగా గత ప్రభుత్వాలు చెల్లిస్తూ వచ్చాయో అదే తరహాలో ఇప్పటి ప్రభుత్వంలోనూ జీతాలు చెల్లిస్తున్నారు. అయినప్పటికీ వారికి సకాలంలో చెల్లించడానికి పెన్షన్ బిల్లులను 16 నుంచి ప్రారంభించి 24వ తేదీలోగా పూర్తి చేయాల్సిందిగా డీడీవోలకు ఆదేశాలు జారీ చేస్తోంది. పెన్షన్లు, జీతాలను నెల తొలి పని దినం రోజు నుంచి చెల్లింపులు చేసి, నెలాఖరులోగా ఆడిట్ పూర్తి చేయాల్సిందిగా ట్రెజరీలకూ ఆదేశాలు జారీ చేసింది. గతంలో చంద్రబాబు ప్రభుత్వం 1 నుంచి 20వ తేదీ మధ్యలోనే రెగ్యులర్ ఉద్యోగులకు, పెన్షనర్లకు చెల్లింపులు చేసేది. అప్పట్లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు, అంగన్ వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లకు ఆరేసి నెలల తరబడి వేతనాలు చెల్లించకపోయినా ఈనాడు ఆనాడు ఒక్క ముక్క రాసిన పాపాన పోలేదు. ఇప్పుడు ఉద్యోగులు, పెన్షనర్లలో అత్యధికులకు సకాలంలోనే జీతాలు, పెన్షన్ల చెల్లింపు జరుగుతోంది. బిల్లులు సమర్పించడంలో జాప్యం, ఇతరత్రా కారణాల వల్ల అతి తక్కువ మందికి 20వ తేదీ వరకు సమయం పడుతోంది.

ఉద్యోగుల సమస్యలను వేగంగా పరిష్కరించడం ఈనాడుకు నచ్చకే తప్పుడు రాతలు

గతంలో కన్నా ఈ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను చాలా వేగంగా పరిష్కరించింది. రోడ్డెక్కకుండానే 12వ పీఆర్సీ ఏర్పాటు చేసిందని ఉద్యోగ సంఘాల నేతలు హర్షం ప్రకటించడం ఏమాత్రం ఈనాడు రామోజీకి రుచించడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు పాలనలో పెన్షనర్లకు డీఏలు ఇవ్వకూడదని వారికి డీఏల మంజూరును రద్దు చేస్తే అది ఈనాడుకు మోసంగా కనిపించలేదు. కోవిడ్ సంక్షోభం యావత్ దేశాన్నే ఆర్థికంగా కుంగదీసింది. అయినా సరే .. గత ప్రభుత్వంలో ఇవ్వాల్సిన 2018 జూలై డీఏను, 2019 జనవరి డీఏను జగన్ సర్కారు మంజూరు చేసినా ఉత్తుత్తి చర్చలు, బకాయిలు ఇవ్వలేదంటూ రామోజీ బుకాయింపు రాతలకు దిగజారారు.

సకాలంలో చెల్లింపులకు డీడీవోలకు ఆదేశాలు

- రాష్ట్ర విభజన సందర్భంగా ఆర్థిక వనరుల పంపిణీ అశాస్త్రీయంగా ఉండటంతో పాటు కోవిడ్ సంక్షోభం కారణంగా ఆర్థికంగా తీవ్ర ప్రభావం పడినప్పటికీ ఉద్యోగుల జీతాలు, పెన్షన్లను సకాలంలో చెల్లిస్తోంది.
- 2019 జూలై 6వ తేదీన జారీ చేసిన జీవో -60 మేరకు 27 శాతం మధ్యంతర భృతిని ఈ ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు గ్రాంట్ ఇన్ ఎయిడెడ్ సంస్థలు, వర్క్ ఛార్జ్‌డ్ ఉద్యోగులు, 2015 సవరించిన వేతనాలు పొందుతున్న పూర్తి స్థాయి కంటింజెంట్ ఉద్యోగులకు మధ్యంతర భృతిని వర్తింప చేసింది. పెన్షనర్లకూ జీవో 61 ద్వారా 27 శాతం మధ్యంతర భృతిని మంజూరు చేసింది. ఈ భృతి కింద ఉద్యోగులు, పెన్షనర్లకు 1-07-2019 నుంచి 31-12-2021 వరకు రూ.17,917 కోట్ల మొత్తాన్ని ప్రభుత్వం చెల్లించింది. ఇందులో ఉద్యోగులకు రూ.11,984 కోట్లు కాగా, పెన్షనర్లకు రూ.5,933 కోట్ల మొత్తాన్ని అందించింది.
- ఉద్యోగులకు 11వ వేతన సవరణ సిఫార్సులు అమలు చేయడం ద్వారా ఏడాదికి అదనంగా రూ.11,707 కోట్ల వ్యయమవుతోంది. ఈ మేరకు ఉద్యోగులు ప్రయోజనం పొందారు.
- ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పొడిగించింది. దీని వల్ల ప్రస్తుత ఉద్యోగులందరితో పాటు ప్రభుత్వంలో చేరుతున్న ఉద్యోగులందరికీ ప్రయోజనం కలుగుతోంది. ఈ పొడిగింపు వల్ల 26,878 మంది ఉద్యోగులు తక్షణ ప్రయోజనాన్ని పొందారు.
- ప్రభుత్వోద్యోగులు, పెన్షనర్లకు ఈ ఏడాది మార్చిలోనే రెండు డీఏలను ప్రభుత్వం మంజూరు చేసింది. 2023 జనవరి 1 నుంచి ఇవ్వాల్సిన డీఏ 3.64 శాతం మంజూరు చేసింది. 2023 జూలై 1 నుంచి ఇవ్వాల్సిన మరో డీఏ 3.64 శాతాన్నీ మంజూరు చేసింది. ఈ ఏడాది జూలై నుంచి వేతనాలతో నగదు రూపంలో చెల్లించేందుకు ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

ఉద్యోగుల వేతనాలు రూ.11 వేల కోట్లు-పెన్షన్ వ్యయం రూ.6 వేల కోట్లకు పెరుగుదల...

ఉద్యోగులు ఆర్థికంగా కష్టాలు పడుతున్నారని, సమయానికి వేతనాలు ఇవ్వడం లేదంటూ ఎన్నికల ముందు ఉద్యోగుల పట్ల ఎక్కడలేని ప్రేమను రామోజీ ఒలకపోశారు తప్ప అసలు ఉద్యోగులంటే చంద్రబాబుకు, రామోజీకి ఏ మాత్రం గిట్టదు. ఉద్యోగుల వేతనాలను కుదించడంతో పాటు సర్వీసు పూర్తి కాకుండానే ముందుగానే ఇంటికి సాగనంపే చర్యలకు గతంలో చంద్రబాబు సర్కారు పాల్పడింది.

ఉద్యోగుల మేలు కోసమే జీపీఎస్

సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను తీసుకురావాల్సిందిగా చంద్రబాబు అధికారంలో ఉండగా ఉద్యోగ సంఘాలు కోరినప్పటికీ పట్టించుకోకుండా సాధ్యం కాదని తిరస్కరించారు. ఎన్నికల ముందు ప్రతిపక్షనేతగా జగన్ ఉద్యోగులు పదవీ విరమణ చేసిన తరువాత చాలా తక్కువగా పెన్షన్ వస్తోందని గుర్తించి సీపీఎస్ రద్దు చేస్తామని మాట ఇచ్చారు. వాస్తవానికి దేశ వ్యాప్తంగా కొన్ని రాష్ట్రాలు సీపీఎస్ రద్దు చేస్తామని ప్రకటించడమే కానీ దాన్ని రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయలేకపోతున్నాయి. ఈ నేపథ్యంలో సీపీఎస్ ఉద్యోగులకు మేలు చేయాలనే తపనతో జగన్ సర్కారు సుదీర్ఘ కసరత్తు చేసింది. రిటైర్డ్ ఉద్యోగుల జీవన ప్రమాణాలనూ నిలబెట్టేదిగా జీపీఎస్‌ను రూపొందించింది. బేసిక్ జీతంలో 50 శాతం అంటే రూ.1 లక్ష జీతం ఉంటే పదవీ విరమణ తర్వాత రూ.50 వేలు వస్తుంది. 62 ఏళ్లకు రిటైర్ అయితే 82 ఏళ్ల వయసులోనూ అదే స్థాయిలో జీవన ప్రమాణాలు ఉండాలన్న ఆలోచనతో ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకుని డీఆర్‌లు ఇచ్చేలా జీపీఎస్‌లో పొందుపరిచారు. దీని పట్ల ఉద్యోగ సంఘాలు సానుకూలత వ్యక్తం చేస్తూ సీపీఎస్ కంటే జీపీఎస్ మేలనడం రామోజీకి నచ్చకే అధికారంలోకి వచ్చాక మోసం చేశారంటూ ఏడుపు గొట్టు రాతలు రాశారు.

ఇదేం 'పంచాయతీ' రామోజీ?

ధర తక్కువ బంగారానికి ధాటి ఎక్కువ..నడమంత్రపు అధికారానికి గోతులెక్కువ...రీతిలో సాగిపోయిన చంద్రబాబు పాలనంటే రామోజీకి వల్లమాలిన ఆపేక్ష...బాబుకు బాకా ఊదుతూ.. నిరంతరం తరించిపోయే ఈనాడు గత పాలనలోని దురన్యాయాలను గుర్తు తెచ్చుకోవడానికి ససేమిరా ఇష్టపడదు గాక ఇష్టపడదు...మరో పక్క జగన్ చేపట్టే అన్ని వర్గాల సంక్షేమం చూస్తుంటే ...మా బాబుకు అధికారం దక్కదనే దుగ్ధలో ఉన్నవీ, లేనివీ జోడించి, మసాలా దట్టించి మరీ అబద్ధాల కథనాలను వండుతోంది....ఇక్కడే రామోజీ తప్పులో కాలేస్తున్నారు...బాబు పాలనలో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతిదీవెన చెల్లింపులు ఈ ప్రభుత్వంలో రెండింతలుగా పెరిగాయి...ఎంత ఖరీదైన కోర్సు ఫీజు అయినా సరే.. రూ.35 వేలకు మాత్రమే పరిమితమనే గొళ్లెం పెట్టిన బాబు పాలన రామోజీకి అద్భుతం...ఫీజు ఎంతైనా సరే...వంద శాతం చెల్లిస్తున్న జగన్ ప్రభుత్వం ఈ వక్రాక్షరం దృష్టిలో చెడ్డది...విద్య వైద్య రంగాలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా వచ్చాకే మహర్దశ పట్టిందనే నిజాన్ని ఈనాడు తప్ప రాష్ట్ర ప్రజానీకం అంతా గుర్తించింది...అబద్ధాలు ఎంత గావుకేక పెట్టినా నిజాలైపోవన్నది రామోజీ లాజిక్‌కు ఎందుకు అందడం లేదో మరి...

పంచాయతీ నిధుల మళ్లింపు అంటూ ఈనాడు తప్పుడు కథనం

- నిధుల జమకు సమయం ఉండగానే రామోజీ గగ్గోలు
- స్థానిక సంస్థల వద్ద అందుబాటులో రూ.1600 కోట్లకు పైగా నిధులు
- అయినా.. తాగునీటి పరిష్కారానికి డబ్బుల్లేవంటూ దుష్ప్రచారం



సాక్షి, అమరావతి: వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సర్కారుపై బురద చల్లడమే పనిగా పెట్టుకున్న రామోజీ ఎన్నికల ముందు చిందులు తొక్కుతున్నారు. పచ్చకామెర్ల రోగికి లోకమంతా పచ్చగానే కనిపించినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఏం చేసినా అక్రమం అన్నట్లుగా ఈనాడును తప్పుడు రాతలతో నింపేస్తున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పంచాయతీ నిధుల కింద రూ. 600 కోట్లు విడుదల చేస్తే.. నిధులు దారిమళ్లింపు అంటూ విష ప్రచారం మొదలుపెట్టారు. ఆ నిధులు స్థానిక సంస్థలకు జమ చేయడానికి కనీసం పది పనిదినాలు పడుతుందని తెలిసినా.. అవన్నీ పట్టనట్లుగా తన శైలిలో అసత్యాలు వల్లెవేశారు. మార్చి 28న ఈ నిధుల్ని విడుదల చేయగా.. మధ్యలో వారం రోజులు సెలవు దినాలు వచ్చాయి. నిధులు పంచాయతీలకు జమచేయడానికి గడువు ఉండగానే.. కోట్ల పంచాయతీ నిధులు మళ్లింపు అంటూ గగ్గోలు పెడుతున్నారు. రాష్ట్ర ఖజానాలో పంచాయతీ నిధులు జమయిన అనంతరం పది పనిదినాల్లో(సెలవులు పోను) వాటిని పంచాయతీరాజ్ శాఖకు బదిలీ చేసే వెసులుబాటును కేంద్రం కల్పించింది. మార్చి 28 తర్వాత 8 ప్రభుత్వ పనిదినాలే పూర్తయ్యాయి. నిబంధనల ప్రకారం.. ఆర్థిక శాఖ నుంచి పంచాయతీరాజ్ శాఖకు రూ. 600 కోట్ల నిధుల విడుదలకు మరో రెండు పనిదినాల అవకాశముంది. ఇప్పటికే మార్చి 13న రూ. 389.45 కోట్ల పంచాయతీ నిధుల్ని కేంద్రం విడుదల చేయగా.. మార్చి 15న ఆ నిధులు పంచాయతీ రాజ్ శాఖకు బదలాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

తాగునీటి మోటర్ల రిపేరుకు ఇబ్బందులట..

రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌ల వద్ద 15వ ఆర్థిక సంఘం నిధులే దాదాపు రూ.1600 కోట్లకు పైగా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. గ్రామ పంచాయతీల వద్ద రూ.698 కోట్లు.. మండల పరిషత్‌ల వద్ద రూ.212 కోట్లు... జిల్లా పరిషత్‌ల వద్ద రూ.194 కోట్ల నిధులు ఉన్నాయి. ఆ నిధులు ఎప్పుడు కావాలంటే అప్పుడు వాడుకోవచ్చు. మరో రూ.500 కోట్లకు పైగా నిధులు ట్రెజరీలో ఉన్నాయి. ఆయా స్థానిక సంస్థల సొంత ఆదాయ నిధులు రూ.వందల కోట్లలోనే ఉన్నాయని అంచనా. స్థానికంగా ఏదైనా సమస్య ఉంటే నిధులకు కొరతలేదు. అయితే గ్రామాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి పంచాయతీల వద్ద నిధులు లేవని అబద్ధాలు అచ్చేశారు. ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చేసే ప్రక్రియలో ఇటీవల కేంద్రం అనేక మార్పులు చేయడంతో గ్రామాల్లో పనులు చేపట్టేందుకు సర్పంచులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

బాబు, పురందేశ్వరి ఫిర్యాదు వల్లే..

చంద్రబాబు, బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి వంటి వారు కొంతకాలంగా పంచాయతీ నిధులపై కేంద్రానికి ఫిర్యాదులు చేయడంతో ఏడాదిన్నరకు పైగా నిధుల విడుదల ఆలస్యమైంది. అన్ని అంశాలపై అధికారుల సమాధానాలతో కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సంతృప్తి చెందిన అనంతరమే ఇటీవల నిధులను విడుదల చేసింది. వీరి ఫిర్యాదుల వల్ల 2022-23 ఆర్థిక సంవత్సరంలో విడుదల చేయాల్సిన పెండింగ్ నిధులతో పాటు 2023-24 ఆర్థిక సంఘం నిధులను విడతలుగా కేంద్రం నాలుగైదు నెలల క్రితం నుంచి విడుదల చేస్తుంది.

బాబు ఏలికలో ఫీజుల్లో మెలిక...
జగన్‌తోనా పోలిక!

- జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పక్కాగా అమలు
- సీఎం జగన్ వచ్చిన తర్వాతే పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్
- బాబు హయాంలో ఇది రూ.35 వేలలోపే..
- ఇప్పుడు రూ.3 లక్షల వరకు రీయింబర్స్
- ఐదేళ్లలో టీడీపీ చేసిన ఖర్చు రూ.12 వేల కోట్లే..
- ప్రస్తుత ప్రభుత్వం చెల్లించింది రూ.18,576 కోట్లు
- రామోజీ తెలుసుకోలేని నిజాలు...

సాక్షి, అమరావతి: గత ప్రభుత్వంలో కాలేజీ విద్యలో ఫీజు ఎంత ఉన్నా చెల్లించేది రూ.35 వేలు మాత్రమే, అదీ ఇస్తారన్న గ్యారంటీ లేదు. ఇక వసతి దీవెన అన్న మాటే లేదు. అయినా కళ్లు మూసుకున్న ఎల్లో మీడియా.. అప్పుడు 'బాబు చేసిందే రైటు' అంటూ అప్పుడు డప్పు కొట్టింది. ఫీజుల కోసం నాడు విద్యార్థుల తల్లిదండ్రులు ఇళ్లు, పొలాలు అమ్ముకున్నా చంద్రబాబు దుష్ట పరిపాలనపై ఒక్క అక్షరమూ అచ్చేయ్యలేకపోయింది. మరి ఇప్పుడా పరిస్థితి లేనేలేదు. ఈ ప్రభుత్వంలో ఫీజు కట్టలేని కారణంతో ఏ పేద విద్యార్థీ చదువుకు దూరం కారాదన్న గొప్ప సంకల్పంతో సీఎం వైఎస్ జగన్ నూరు శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తుంటే ఇవ్వలేదంటూ విషం చిమ్ముతోంది. రాష్ట్ర ప్రభుత్వం 'జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన' పథకాలను ఐటీఐ దగ్గర నుంచి ఐఐటీ, వైద్య విద్య వరకు నూరు శాతం అందించి పేద విద్యార్థుల ఉన్నత చదువులకు బాసటగా నిలుస్తుంటే ఎల్లో మీడియా ఓర్వలేక దుష్ప్రచారానికి పాల్పడుతోంది. ప్రభుత్వ పథకం లక్ష్యం, అమలు తీరుపై కనీస అవగాహన లేకుండా తప్పుడు రాతలు రాస్తోంది. ప్రభుత్వ వివరాల ప్రకారం చంద్రబాబు పాలనలో ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన చెల్లింపులు ఏడాదికి సగటున రూ.2,428 కోట్లుగా ఉంటే, ప్రస్తుత ప్రభుత్వంలో ఏడాదికి రూ.4,044 కోట్లుగా ఉంది. కోర్సు ఫీజు ఎంతైనా ఇచ్చేది రూ.35 వేలు మాత్రమే అని బాబు ప్రభుత్వం మెలిక పెట్టింది. ఆ ఇచ్చేదీ అనేక కొర్రీలతో సగమే ఇచ్చేది. ఇప్పుడు జగన్ ప్రభుత్వంలో ఎలాంటి అడ్డంకులూ లేకుండా కోర్సు ఫీజు ఎంతైనా సరే ప్రభుత్వమే 100 శాతం రీయింబర్స్ చేస్తోంది.

ఆదాయ పరిమితి పెంపుతో లబ్ధి..

గత ప్రభుత్వం వసతి దీవెన రూ.4 వేల నుంచి రూ.10 వేల మధ్య స్లాబ్ అనే పరిమితులు విధించింది. సీఎం జగన్ పాలనలో స్లాబ్ విధానాన్ని రద్దుచేసి అర్హత ఉన్న ప్రతి విద్యార్థికీ నూరు శాతం ఆర్థిక సాయం అందిస్తున్నారు. పేద విద్యార్థులకు భోజన వసతి ఖర్చు కోసం ఏడాదికి రెండు వాయిదాల్లో ఐటీఐ విద్యార్థులకు రూ.10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే వారికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నారు. ఇక్కడ వీలైనంత మందిని అర్హులుగా చేర్పించేందుకు కుటుంబ వార్షికాదాయ పరిమితిని పెంచింది. గతంలో బీసీ, ఈబీసీ, కాపు, మైనార్టీలకు రూ.లక్ష ఉంటే, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీలకు రూ.2 లక్షలకు పరిమితి విధించారు. ఇప్పుడు జగన్ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికీ కుటుంబ వార్షికాదాయ పరిమితిని రూ.2.5 లక్షలకు పెంచి ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చారు. ఈ ప్రభుత్వం పీజీ విద్యలో ప్రైవేటు కళాశాలల దోపిడీకి అడ్డుకట్ట వేస్తూ ప్రభుత్వ వర్సిటీ విద్యను ప్రోత్సహించేలా అక్కడే పూర్తి రీయింబర్స్‌మెంట్ ఇస్తోంది.



గత ప్రభుత్వంలో అప్పల పాలైన విద్యార్థుల తల్లిదండ్రులు ...

టీడీపీ ప్రభుత్వంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ సక్రమంగా అమలు కాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అనేక అవస్థలు పడ్డారు. ప్రభుత్వం కాలేజీలకు సకాలంలో ఫీజులు చెల్లించక పోవడంతో యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి పెంచేవి. పరీక్షలకు హాల్ టికెట్లు, పాసైతే సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టేవి. ఫలితంగా చాలా కుటుంబాలు అప్పులు చేసి పిల్లల ఫీజులు చెల్లించేవి. కళాశాలల ఫీజు కంటే తక్కువ ఫీజు రీయింబర్స్ చేయడంతో పేద విద్యార్థుల కుటుంబాలపై మోయలేని ఆర్థిక భారం పడేది. టీడీపీ ప్రభుత్వంలో అత్యధికంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఏడాదికి రూ.35 వేలు మాత్రమే ఇచ్చేవారు. మిగిలిన డబ్బు విద్యార్థులే చెల్లించాల్సిన పరిస్థితి. గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద సగటున ఏడాదికి రూ.2066 కోట్లు, హాస్టల్ ఖర్చుల కింద రూ.362 కోట్లు మాత్రమే చెల్లించేది. ఈ లెక్కన ఐదేళ్లలో రూ.12,140 కోట్లు ఖర్చు చేసింది. ఇందులోనూ ప్రభుత్వం 2017 నుంచి 16.73 లక్షల మంది విద్యార్థులకు ఇవ్వాల్సిన రూ.1778 కోట్లు చెల్లించకుండా బకాయి పెట్టింది.

నూరు శాతం చెల్లిస్తున్న జగన్ సర్కారు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే నూరు శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయడంతో పేదింటి బిడ్డల చదువులకు భరోసా లభించింది. ప్రభుత్వం ఏకంగా రూ.3 లక్షల వరకు చెల్లిస్తోంది. జవాబుదారీ తనం పెంచేలా, పారదర్శకంగా తల్లి, విద్యార్థి ఉమ్మడి బ్యాంకు ఖాతాల్లో త్రైమాసికానికోసారి విద్యా దీవెనను జమ చేస్తోంది. ఇప్పటి దాకా 27 లక్షల మంది విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన కింద ఏకంగా గత ప్రభుత్వ బకాయిలతో కలిపి రూ.18,576 కోట్లు చెల్లించింది. ఏడాదికి సగటున విద్యాదీవెన కింద రూ.2,835 కోట్లు, వసతి దీవెన కింద అత్యధికంగా రూ.1068.94 కోట్లు ఖర్చు చేస్తోంది.

బాబు పాలనలో ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇలా..

ఇంజినీరింగ్	ఎంబీఏ	ఫార్మా-డీ
రూ.35 వేలు	రూ.27 వేలు	రూ.68 వేలు

సీఎం జగన్ పాలనలో నూరుశాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇలా..

విద్యా సంస్థ	కోర్సు	ఫీజు
ట్రిపుల్ ఐటీ శ్రీసిటీ	బీటెక్ (ఈసీఈ)	రూ.3,05,000
దామోదరం సంజీవయ్య లా వర్సిటీ	ఎల్ఎల్‌బీ (5ఏళ్లు)	రూ.2,45,900
ఎస్వీ అగ్రికల్చర్ కాలేజ్ తిరుపతి	ఎంబీఏ (అగ్రి బిజినెస్)	రూ.1,96,460
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్	ఎంబీఏ	రూ.1,83,650
ఏఎన్‌యూ	ఎమ్మెస్సీ (ఫోరెన్సిక్ కెమిస్ట్రీ)	రూ.1,80,750
శ్రీకృష్ణదేవరాయ కాలేజీ	బీఎస్సీ(హార్టీకల్చర్)	రూ.1,73,090
ఏయూ ఫార్మాస్యూటికల్స్ సైన్స్	ఎంఫార్మా(స్పెషల్)	రూ.1,58,500
చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్	ఫార్మా-డీ	రూ.1,25,000



అరకు లోక్‌సభ స్థానంలో బీజేపీ అభ్యర్థి కొత్తపల్లి గీత మహిళా బౌన్సర్ల రక్షణ నడుమ ప్రచారం చేస్తున్నారు. ఇళ్ల మధ్యలో నుంచి నమస్కారం చేస్తూ వెళ్తున్నారు. ప్రజలెవరూ దగ్గరకు రాకుండా చూడడం కోసమే ఇలా బౌన్సర్లను నియమించుకున్నారని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. సహజంగా ఎన్నికలప్పుడు రాజకీయ నాయకులు ప్రజలతో మమేకమవుతుంటారు. వివిధ వృత్తిదారులతో కలిసి పనుల్లో పాలుపంచుకోవడం కూడా చూస్తుంటాం. అయితే దీనికి భిన్నంగా గీత ప్రచారం నిర్వహిస్తుండడం విడ్డూరమని ఆమె వెంట ఉన్న వారే గుసగుసలాడుతున్నారు.

-సాక్షి, విశాఖపట్నం/పాడేరు

సాక్షి చిత్తూరు

సోమవారం । 29 । ఏప్రిల్ । 2024



వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు

జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో టీడీపీ నేతలు, యువత భారీగా వైఎస్సార్‌సీపీలో చేరారు. - 8లో



చంద్రబాబు అంటేనే సంక్షోభం

జగనన్న అంటే సంక్షేమమని, చంద్రబాబు అంటేనే సంక్షోభమని డిప్యూటీ సీఎం నారాయణస్వామి తెలిపారు. - 8లో



పలు చోట్ల నగదు పట్టివేత

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అధికారులు చేపట్టిన వాహన తనిఖీల్లో జిల్లాలోని పలు చోట్ల నగదు పట్టుబడింది. - 8లో



జనంతో కిక్కిరిసిన వెంకటగిరి త్రిభువని కూడలి(ఇన్‌సెట్) ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

సూరీడే గొడుగు పట్టి.. వచ్చాడే భుజము తట్టి!

సీఎం జగన్‌కు జేజేలు పలికిన వెంకటగిరి ప్రజలు

- 14 ఏళ్ల బాబు పాలనను ఎండగట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- 58 నెలల కాలంలో అమలు చేసిన స్కీమ్‌లను వివరించిన సంక్షేమ ప్రదాత
- మూడు సార్లు సీఎంగా ఉన్నావ్.. ఏం చేశావో చెప్పగలవా..? అంటూ ప్రశ్న
- బాబు.. ఓ బాబు అంటూ వెంకటగిరిలో చంద్రబాబు గాలి తీసిన వైనం
- మండుటెండలో మార్మోగిన జగన్నినాదం

భగభగ మండే సూరీడు జగనన్న అభిమానుల జడిలో చిన్నబోయాడు. ఉప్పెనలా తరలి వచ్చిన స్టార్‌క్యాంపెయినర్లకు ఎండతగలకుండా గొడుగు పట్టాడు. చెమట చుక్క చిందకుండా నీడనిచ్చాడు. అభిమాన నేతను చూసేందుకు పరుగుపరుగున వచ్చిన జగనన్న సైన్యానికి జైకొట్టాడు. పెత్తందారులకు కొమ్ముకాసి పేదల ఆశలను వమ్ముచేసిన బాబుపై పంచ్ డైలాగులతో విరుచుకుపడుతున్న వైనాన్ని చూసి చిరునవ్వులు చిందిస్తూ సేదతీర్చాడు. మండుటెండలో మార్మోగుతున్న జగన్నినాదాన్ని విని పులకించిపో యాడు. వెంకటగిరి కోటలో ప్రతిధ్వనించిన మెరుగులు దిద్దిన నవరత్న శోభితాన్ని తలచుకుని 'నువ్వే నా నమ్మకం.. మళ్లీ నువ్వే రావాలి జగన్' అంటూ నినదించాడు. ఆద్యంతం వెంకటగిరిలో శనివారం జరిగిన సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది.



ప్రజలకు ఫ్యాన్ గుర్తును చూపుతున్న సీఎం వైఎస్ జగన్, ప్రచార వాహనంలో పక్కన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు గురుమూర్తి, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

సాక్షి, తిరుపతి: తిరుపతి జిల్లా వెంకటగిరి ప్రజలు సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి నీరాజనాలు పలికారు. ఎన్నికల ప్రచార సభలో ఆయన చంద్రబాబుపై వేసిన పంచ్‌లకు జేజేలు పలికారు. తాను 58 నెలల కాలంలో తెచ్చిన సంక్షేమ పథకాలు.. చేసిన మంచి పనుల గురించి వివరించిన ముఖ్యమంత్రి.. 14 ఏళ్ల పాలనలో బాబు ఎందుకు చేయలేకపోయావు? అంటూ సంధించిన ప్రశ్నలకు చప్పట్లతో మద్దతు పలికారు. ఆదివారం తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి మద్దెల గురుమూర్తి, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక త్రిభువని కూడలిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభ ఏర్పాటు చేశారు. అనంతపురం జిల్లా తాడిపత్రి నుంచి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రయాణిస్తున్న హెలీకాప్టర్ విశ్వోదయ కళాశాల మైదానానికి చేరుకోగానే స్థానికులు త్రిభువని కూడలికి పరుగుపరుగున చేరుకున్నారు. తమ ప్రియతమ నేత సీఎం వైఎస్ జగన్‌ని చూసేందుకు ఎర్రటి ఎండలో పరుగులు తీశారు. సీఎం వైఎస్ జగన్ బస్సుపైకి ఎక్కి స్థానికులకు రెండు చేతులతో అభివాదం చేస్తుంటే.. జగనన్నా.. జగనన్నా అంటూ జనం కేరింతలు కొట్టడం చూస్తే.. మండే సూరీడు సైతం చిన్నబోయాడనిపించింది. సీఎం ప్రసంగానికి ఆద్యంతం జనం చేతులూపుతూ.. జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ కనిపించారు.

ఆలోచింపజేసిన సీఎం ప్రసంగం

బాబును నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమేనని.. సినిమాలోని డైలాగ్‌ని చెప్పడం జనాన్ని మెప్పించింది. చంద్రబాబుని నమ్మితే వదల బొమ్మాళి వదలా అంటూ ప్రతి పేదవాడి ఇంటికి వచ్చి తలుపు తట్టి రక్తం తాగేందుకు ఆ పసుపతిని పిలవడమే అని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విసిరిన పంచ్ డైలాగ్‌లకు జనం కేరింతలు కొట్టారు. ఇంకా చంద్రబాబు అబద్ధాల మేనిఫెస్టోను చూపుతూ అందులోని హామీలను ప్రస్తావిస్తున్నప్పుడు జనం ఫొటోలు తీసుకుంటూ.. చేతులు ఊపుతూ సంక్షేమ ప్రదాతకు జేజేలు పలికారు. 2014 ఎన్నికల సమయంలో కూటమి నేతలు ఇచ్చిన హామీల్లో రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ చేశారా..? అంటూ సీఎం స్థానికలను ప్రశ్నించగా.. లేదు లేదు అంటూ చేతులు ఊపుతూ సీఎంకు సంఘీభావం ప్రకటించారు. ఆడబిడ్డ పుడితే రూ.25 వేలు డిపాజిట్ చేస్తామని హామీ ఇచ్చారని, ఇంటికో ఉద్యోగం, లేకపోతే నిరుద్యోగ భృతి ఇస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను అమలు చేశారా..? అంటూ స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పవర్‌లూమ్ రుణాలన్నీ మాఫీ చేస్తానని చేతులెత్తేశారని చెప్పారు.



మళ్లీ నువ్వే రావాలి

సైకిల్ బయటే ఉండాలి

అదేవిధంగా కూటమి గుర్తులు చెడు చేసిన సైకిల్ ఇంటి బయట ఉండాలని, తాగేసిన టీ గ్లాస్ సింక్‌లో ఉండాలి.. మంచి చేసిన ఫ్యాన్ ఎప్పుడూ ఇంట్లోనే ఉండాలని చెప్పడంతో జనం అవునన్నా.. అవునే అంటూ బదులివ్వడం కనిపించింది. మంచి వాడు, నాస్నేహితుడు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డిని 'రామ్'అని సంబోంధించడం, తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి మద్దిల గురుమూర్తిని నా తమ్ముడు, నా స్నేహితుడు, మంచి వాడు అని స్థానికులకు పరిచయం చేసిన విధానాన్ని వెంకటగిరి ప్రజలు మెచ్చుకున్నారు.



జగనన్నా: ఉప్పొంగిన ఉత్సాహం



మా భవిష్యత్ నువ్వే: కేరింతలు కొడుతున్న విద్యార్థులు



మా ధీమా.. ఈ జెండా..



మా భరోసా నువ్వే..

న్యూస్‌రీల్

పెద్దిరెడ్డి వెంటే పయనం



డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు విజయరెడ్డి

పుంగనూరు : మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం వెంటే ఉంటామని, వారి విజయానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని అగ్రి డీలర్ల స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని ఈడిగపల్లె వద్ద ఓ ప్రైవేట్ రెస్టారెంట్‌లో ఉమ్మడి జిల్లా అగ్రి డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు విజయరెడ్డి మాట్లాడుతూ పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రకటించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లూ వేయాలని ప్రజలను చైతన్యవంతం చేస్తామని తెలిపారు. పెద్దిరెడ్డి చొరవ తీసుకుని తమ సమస్యలను పరిష్కరించాలని, అందుకు కృతజ్ఞతగా ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నేత రామకృష్ణారెడ్డి, డీలర్లు భవానీశ్రీనివాస్, జనార్ధన్ రెడ్డి, శివ, కృష్ణారెడ్డి, కుమార్, కిషోర్, దామోదర్‌రెడ్డి, హరి, శంకర్‌నారాయణ, ప్రతాప్, బాబురెడ్డి, బాలాజీ‌లు పాల్గొన్నారు.

పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు

చిత్తూరు కలెక్టరేట్ : సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వినియోగించుకునేందుకు మే 13వ తేదీ పోలింగ్ రోజున కార్మికులకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని జేసీ శ్రీనివాసులు ఆదేశించారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఉత్తర్వుల మేరకు వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, దుకాణాలు, హోటళ్లు ఇతరత్రా వాటిల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు సెలవుగా ప్రకటించాలని స్పష్టం చేశారు. నిబంధనలను పాటించని యాజమాన్యాలపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

పకడ్బందీగా ఈవీఎంల తరలింపు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవీఎంలను ఆదివారం పకడ్బందీ బందోబస్తు నడుమ తరలించారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కలెక్టరేట్‌లోని ఎన్నికల గోడౌన్‌లో భద్రపరిచిన ఈవీఎంలను అసెంబ్లీ నియోజకవర్గాలకు చేర్చారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గోడౌన్‌ల్లో వాటిని నిఘా నీడలో భద్రపరిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

స్వాతంత్య్ర సమరయోధుడికి సత్కారం



శివశంకరయ్యను సన్మానిస్తున్న శ్రీధర్‌రెడ్డి, శ్రీనాథరెడ్డి

పుంగనూరు : స్వాతంత్య్ర సమరయోధుడు జంగం శివశంకరయ్యను మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేత శ్రీనాథరెడ్డి ఆదివారం ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదర్శవంతంగా జీవనం సాగించిన శివశంకర్య 100 వసంతాలు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు పూల త్యాగరాజు, కొత్తపల్లి చెంగారెడ్డి, ఆవుల అమరేంద్ర, హరిప్రసాద్, మునిరాజా, రాజారెడ్డి, కిషోర్, నటరాజా, ఉజ్వలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఆమోద యోగ్యం.. ఆచరణ సాధ్యం

- జనరంజకంగా జగనన్న మేనిఫెస్టో
- చేయగలిగినవే చెప్పారు
- చంద్రబాబులా మోసం చేయరు
- వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు రెడ్డెప్ప, భరత్, విజయానందరెడ్డి



మేనిఫెస్టోను చూపుతున్న ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప, ఎమ్మెల్యే అభ్యర్థులు భరత్, విజయానందరెడ్డి, మేయర్ అముద

సాక్షి, చిత్తూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో–2024 జనరంజకంగా ఉందని వైఎస్సార్‌సీపీ చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప, కుప్పం, చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థులు భరత్, విజయానందరెడ్డి తెలిపారు. ఆదివారం నగరంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను జగనన్న 99 శాతం నెరవేర్చారన్నారు. ఇప్పుడు విడుదల చేసిన మేనిఫెస్టో అద్భుతంగా ఉందని ఆర్థిక నిపుణులు సైతం ప్రశంసిస్తున్నారని వెల్లడించారు. 2014లో చంద్రబాబు అధికారం కోసం మోసపూరితమైన హామీలు ఇచ్చి వాటిని అమలు చేయలేకపోయారని గుర్తు చేశారు. కానీ, సీఎం జగన్ మాత్రం చెప్పినవి చేశారు.. చెప్పనవి కూడా చేశారని కొనియాడారు. అన్ని వర్గాల అభ్యున్నతిని దృష్టి పెట్టుకుని మేనిఫెస్టోని ప్రకటించారన్నారు. అమ్మఒడిని రూ.17 వేలకు పెంచి, మొత్తంగా రూ.80 వేలు ఇవ్వనున్నట్లు చెప్పారు. చేయూతతోపాటు కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, సున్నావడ్డీ, కల్యాణమస్తు, షాదీతోఫా, ఇంటి పట్టాల మంజూరు, గృహ నిర్మాణానికి సాయం, రైతుల సంక్షేమం కోసం పథకాలు కొనసాగించనున్నారని వివరించారు. పింఛన్ మొత్తాన్ని రూ.3,500 పెట్టారని, చంద్రబాబు ఓట్ల కోసం రూ.4 వేలు ఇస్తామని చెబుతున్నా ప్రజలు నమ్మడం లేదన్నారు. వాహనమిత్ర పథకాన్ని లారీ, టిప్పర్ నడిపే యజమానులకు వర్తింప చేశారని, ప్రమాద బీమా రూ.10 లక్షలు, రుణాలు తీసుకునే వారికి రూ.3 లక్షల వరకు 6 శాతం వడ్డీ అవకాశం కల్పించారని వివరించారు. తిరుపతిలో సిల్క్ యూనివర్సిటీ తోపాటు 26 జిల్లాల్లోనూ స్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీలు, 175 నియోజకవర్గాల్లో సిల్క్ హబ్‌లు ఏర్పాటు చేస్తారని వెల్లడించారు. జగనన్నతోడు రూ.15 వేల పెంచినట్లు తెలిపారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు నవరత్నాల ఫలాలు అందించనున్నట్లు చెప్పారు. జగనన్న మేనిఫెస్టోపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని వెల్లడించారు.

మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట

చంద్రబాబు పాలనలో తాము మోసపోయామని ప్రజలు అంటున్నారన్నారు. సంపద సృష్టిస్తామని బాబు పదేపదే చెబుతున్నా వాటిని ఎవరూ నమ్మడం లేదని తెలిపారు. గతంలో జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే రాష్ట్రం శ్రీలంక అవుతుందన్న చంద్రబాబు .. రూ.3 వేల పింఛన్‌ను రూ.4 వేలు చేస్తామని ఎలా ప్రకటించారని ప్రశ్నించారు. జగన్ ఇచ్చిన హామీలకంటే రెండింతలు హామీలు ఇచ్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని, ఎందుకుంటే అవి అమలు చేయకుండా మోసం చేయడం ఆయనకు అలవాటేనని విమర్శించారు.

సోనియా కాళ్లు పట్టుకుంది కిరణే

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యలపై వారు ఘాటుగా స్పందించారు. సోనియా గాంధీ కాళ్లు పట్టుకొని కిరణ్ సీఎం పదవి తెచ్చుకున్నారని ఆరోపించారు. సొంతంగా పార్టీ పెట్టి తమ్ముడిని కూడా గెలిపించుకోలేని కిరణ్‌కు పెద్దిరెడ్డిని విమర్శించే స్థాయిలేదని స్పష్టం చేశారు. సమావేశంలో మేయర్ అముద, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రత్యర్థి ఇంటికి వెళ్లి.. మేనిఫెస్టో చేతికిచ్చి..!



టీడీపీ అభ్యర్థి తండ్రికి మేనిఫెస్టో ఇచ్చి.. ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి విజయానందరెడ్డి

చిత్తూరు అర్బన్: రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజం. కానీ, ఏం చేసినా హుందాగా ఉండాలి. ఇదే విధానం పాటించి వైఎస్సార్‌సీపీ చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంసీ విజయానందరెడ్డి అందరి దృష్టినీ ఆకర్షించారు. ఆదివారం గుడిపాల మండలం బసవాపల్లెలో ఆయన ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా టీడీపీ అభ్యర్థి గురజాల జగన్‌మోహన్ నాయుడు (జీజేఎం) ఇంటికి సైతం వెళ్లారు. ఆయన లేకపోవడంతో జీజేఎం తండ్రి చెన్నకేశవుల నాయుడును ఆత్మీయంగా పలకరించారు. వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో ఇచ్చి ఓటు అభ్యర్థించారు. 'బాగుండావా నా, నేను కూడా నీ బిడ్డ లాంటివాడినే. ఎన్నికల్లో నేను గెలవాని మనస్ఫూర్తిగా కోరుకోండి. నాకు ఓటు వేయండి. ఇందనా మా పార్టీ మేనిఫెస్టో..' అంటూ చెన్నకేశవులునాయుడుతో ఆప్యాయంగా మాట్లాడారు. అంతా మంచే జరుగుతుంది. తప్పకుండా.. అంటూ చెన్నకేశవులునాయుడు సైతం నవ్వుతూ సమాధానమిచ్చారు. తన రాజకీయ ప్రత్యర్థి ఇంటికి వెళ్లి ఓటు అడగడం.. వాళ్లు ఎలాంటి విభేదాలు లేకుండా మాట్లాడుకోవడం చూసిన వాళ్లు.. రాజకీయమంటే ఇలా హుందాగా ఉండాలంటూ ప్రశంసలు కురిపించారు.

పింఛన్ల పంపిణీకి పకడ్బందీ చర్యలు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లావ్యాప్తంగా మే 1వ తేదీన పింఛన్ల పంపిణీకి డీఆర్‌డీఏ అధికారులు పకడ్బందీగా చర్యలు చేపడుతున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బ్యాంక్ అకౌంట్ ఉన్న లబ్ధిదారుల ఖాతాల్లో పింఛన్ నగదును జమ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మిగిలిన వారికి సచివాలయం సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే పంపిణీ చేయనున్నారు. లబ్ధిదారులు ఎవరూ సచివాలయాల వద్దకు రావాల్సిన అవసరం లేదని క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు.

రెండో ర్యాండమైజేషన్‌కు ఏర్పాట్లు



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి షణ్మోహన్

చిత్తూరు కలెక్టరేట్ : పోలింగ్ సిబ్బందికి నిర్వహించే రెండో ర్యాండమైజేషన్ ప్రక్రియకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఆదివారం కలెక్టరేట్‌లో అబ్జర్వర్‌ల సమక్షంలో గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్దేశించిన వెబ్‌సైట్‌లో రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అబ్జర్వర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే ఈ ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలో 1,889 మంది పీఓలు, 1,993 మంది ఏపీఓలు, 7,961 మంది ఓపీఓలకు ర్యాండమైజేషన్ ప్రక్రియ ఉంటుందని వివరించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓపీఓలుగా అంగన్‌వాడీ, కాంట్రాక్ట్ ఉద్యోగులను పోలింగ్ విధులు కేటాయించనున్నట్లు చెప్పారు. మే 3,4 తేదీల్లో ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మే 2వ తేదీన మైక్రో అబ్జర్వర్లకు చిత్తూరులోని నాగయ్య కళాక్షేత్రంలో శిక్షణ ఉంటుందని వెల్లడించారు. సమావేశంలో అబ్జర్వర్లు కైలాష్ వాంఖడే, షాదీక్ అలం, చిత్తూరు ఆర్‌ఓ శ్రీనివాసులు, డీఆర్‌ఓ పుల్లయ్య, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఉదయ్‌కుమార్, సురేంద్రకుమార్, అట్లూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

టీడీపీ ప్రచారంలో మిడ్డేమీల్స్ నిర్వాహకురాలు



టీడీపీ బ్యానర్ పట్టుకున్న ఖైరున్నిసా

కుప్పం : పట్టణంలోని 12వ వార్డులో ఆదివారం టీడీపీ నేతలు చేపట్టిన ఎన్నికల ప్రచారంలో స్థానిక హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం నిర్వాహకురాలు ఖైరున్నిసా పాల్గొన్నారు. టీడీపీ బ్యానర్ పట్టుకుని చంద్రబాబుకు ఓటు వేయాలని పలువురిని అభ్యర్థించారు. దీనిపై స్థానికులు మండిపడుతున్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఆమె వ్యవహరించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రతి విద్యార్థికీ ప్రత్యేక సంఖ్య

- పకడ్బందీగా పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబర్
- పిల్లల భవిష్యత్ కోసం కేటాయింపు
- ఇప్పటికే ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి
- 22,411 మందికి నంబర్ మ్యాపింగ్

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలోని ప్రతి విద్యార్థికీ చైల్డ్ ఐడీని రాష్ట్ర విద్యా శాఖ ఇప్పటికే కేటాయించింది. దీని ఆధారంగా ఆ విద్యార్థి ఏ పాఠశాలలో, ఏ తరగతి చదువుతున్నదీ ఆన్‌లైన్‌లో తెలుసుకునే వెసులుబాటు ఉంది. ఇకపై చైల్డ్ ఐడీ స్థానంలో పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబర్ (శాశ్వత విద్యాసంఖ్య–పెన్) తీసుకువచ్చారు. పాఠశాలలో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికీ పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబర్ కేటాయిస్తున్నారు. విద్యార్థికి సంబంధించిన అన్ని వివరాలను ఈ నంబర్‌కు అనుసంధానం చేస్తున్నారు.

ఇకపై అడ్మిషన్ సులభతరం

గతంలో ఒక విద్యార్థి ఒక పాఠశాల నుంచి మరో పాఠశాలకు మారాలంటే టీసీ, రికార్డు షీట్, ఆధార్ కార్డు వంటి సర్టిఫికెట్లు అవసరమయ్యేవి. ఇకపై వేరే పాఠశాలలో అడ్మిషన్ పొందాలంటే పెన్ ఆధారంగా సులువుగా ప్రవేశం పొందే వీలుంటుంది. ఉదాహరణకు ప్రాథమిక పాఠశాల నుంచి ఐదో తరగతి ఉత్తీర్ణత అనంతరం హైస్కూల్‌లో అడ్మిషన్ పొందాలంటే ఏ విధమైన సర్టిఫికెట్లు అవసరం లేకుండా పెన్ ఆధారంగా చేరవచ్చు. విద్యార్థి చేరాలనుకునే పాఠశాలకు పెన్ ఆధారంగా వివరాలను ఆన్‌లైన్‌లో బదిలీ చేస్తారు. దీంతో ఎలాంటి జాప్యం లేకుండా, తల్లిదండ్రులు కోరిన పాఠశాలలో అడ్మిషన్ పొందవచ్చు. కొత్తగా ఒకటో తరగతిలో చేరే విద్యార్థులకు మాత్రం అడ్మిషన్ పొందిన అనంతరం పెన్ కేటాయిస్తారు. ఈ క్రమంలో జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలకు సంబంధించి 22,411 మందిని పెన్‌తో మ్యాపింగ్ చేసినట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.



డీఈఓ కార్యాలయం

జిల్లా సమాచారం

మొత్తం పాఠశాలలు 2,874	విద్యార్థులు 2,33,925
ప్రభుత్వ బడులు 2,466	పిల్లలు 1,54,191
ప్రైవేట్ స్కూళ్లు 408	విద్యార్థులు 79,734



పకడ్బందీగా పూర్తి చేశాం

విద్యార్థుల మ్యాపింగ్ ప్రక్రియను ఇటీవల పకడ్బందీగా పూర్తి చేశాం. ఈ మేరకు డీవైఈఓ, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు మొత్తం ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించారు. పాఠశాల స్థాయిలో లక్ష్యం మేరకు మ్యాపింగ్‌ను సమష్టిగా సమన్వయంతో నిర్వహించాం.

– దేవరాజు, డీఈఓ, చిత్తూరు

చంద్రబాబు అంటేనే సంక్షోభం



మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

- జగనన్న పాలనలోనే పేదలకు సంక్షేమం
- డిప్యూటీ సీఎం నారాయణస్వామి

గంగాధర నెల్లూరు: చంద్రబాబు అంటేనే రాష్ట్రంలో సంక్షోభమని, జగనన్న పాలనలోనే పేదలకు సంక్షేమం అందుతోందని డిప్యూటీ సీఎం నారాయణస్వామి తెలిపారు. ఆదివారం గంగాధర నెల్లూరు మండలం మహదేవ మంగళం, తిరువీధి గుప్పం, కడప గుంట పంచాయతీలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహాదేవ మంగళంలో ఏఎంసీ వైస్ చైర్మన్ వేలు మొదలియార్ ఆధ్వర్యంలో , తిరువీధి గుప్పం గ్రామంలో సర్పంచ్ వెంకటేష్ రెడ్డి ఆధ్వర్యంలో, కడప గుంట గ్రామంలో సర్పంచ్ బుజ్జి మణి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు మేలు చేసింది వైఎస్సార్‌సీపీనే అన్నారు. పేదలకు మౌలిక వసతులు కల్పించింది జగనన్న ప్రభుత్వమే అని కొనియాడారు. చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరికి ఎస్సీ, ఎస్టీలు అంటే గిట్టదని, నోటికొచ్చినట్టుగా దుర్భాషలాడతారని మండిపడ్డారు. టీడీపీ నేతలు కొందరు మద్యం మత్తులో దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, వారికి త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. సంక్షేమ ప్రభుత్వాన్ని మరో 30 ఏళ్లు కొనసాగాలే ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన కుమార్తె కృపాలక్ష్మి, చిత్తూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రెడ్డెప్పను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, గ్రీనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, జిల్లా రైతు అధ్యక్షుడు వెంకటరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు వేల్కూర్ బాబు రెడ్డి, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు ముని రాజారెడ్డి, ఎండీ మంగళం సర్పంచ్ ఉమ, ఏఎంసీ వైస్ చైర్మన్ వేలు మొదలియార్, ఎంపీటీసీ సభ్యులు ఉమామహేశ్వరి, గోవింద రెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు పుష్ప రాజ్ పాల్గొన్నారు.

అధర్మ కూటమికి బుద్ధి చెప్పండి

పెనుమూరు(కార్వేటినగరం) పేద ప్రజల కోసం ధర్మయుద్ధం చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించాలని, అధర్మ కూటమికి బుద్ధి చెప్పాలని డిప్యూటీ సీఎం నారాయణస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పులికల్లు వద్ద రాష్ట్ర విదేశీ వ్యవహారాల సలహాదారు మహాసముద్రం జ్ఞానేంద్ర రెడ్డితో కలిసి విలేకర్లతో మాట్లాడారు. ప్రజలే జగన్, జగనే ప్రజలు అన్నట్టుగా వైఎస్సార్‌సీపీ పాలన సాగిందన్నారు. ఇచ్చిన హామీలను జగనన్న నూరుశాతం నెరవేర్చారని, 650 హామీలు ఇచ్చి చంద్రబాబు ఒక్కటీ కూడా నెరవేర్చని అసమర్థుడిగా నిలిచారని విమర్శించారు. పెత్తందార్ల అండతో రాజకీయాలు చేస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులను తరిమికొట్టి, నిత్యం ప్రజల కోసం పరితపించే జగనన్నను ఆదరించాలని కోరారు. కరోనా కష్టాల్లో చంద్రబాబు ఇంటికే పరిమితమైతే, జగనన్న ప్రాణాలను కూడా లెక్కచేయకుండా సేవలు అందించి ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ఏ ఒక్కటీ రద్దు చేయకుండా తాజా మేనిఫెస్టోలో మరింత పెంచి అందించనున్న జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి, సత్యవేడు నియోజకవర్గ పరిశీలకుడు మహాసముద్రం దయాసాగర్‌రెడ్డి, మహాసముద్రం కిరణ్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, మండల కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కమలాకర్‌రెడ్డి, పులుకల్లు బాలాజీరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీలో 'సొంత' వారికే ప్రాధాన్యం

చిత్తూరు రూరల్ (కాణిపాకం): టీడీపీ సొంత సామాజికవర్గానికే కొమ్ముకాస్తోంది. తమ కులస్తులకే అన్ని బాధ్యతలు అప్పగిస్తోంది. అన్నింటా వారినే ముందుండేలా చూస్తోంది. మిగిలిన వర్గాలను కూరలో కరివేపాకులా వాడుకుంటోంది. దీంతో టీడీపీలోని ఎస్సీ, బీసీ, కాపు తదితర కులాల నేతలు అవమానంగా భావిస్తున్నారు. ఇలా వివక్ష చూపడం తగదని మండిపడుతున్నారు. ఈ మేరకే చిత్తూరులో టీడీపీ అభ్యర్థి సైతం తన సొంత సామాజిక వర్గానికే ఎన్నికల బాధ్యతలను అప్పగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మిగిలిన వర్గాలకు చెందిన టీడీపీ నాయకులను నమ్మే పరిస్థితి కనిపించడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. టీడీపీ కార్యకలాపాలన్నింటినీ చంద్రబాబు సొంత సామాజికవర్గమే పర్యవేక్షిస్తోంది. బాధ్యతలను మోస్తోందనే ప్రచారం జోరుగా సాగుతోంది. మిగిలిన కులాలకు చెందిన ఆ పార్టీ నాయకులు కష్టపడినా పేరు మాత్రం కమ్మ నేతల ఖాతాల్లోనే పడుతోంది. కేవలం జెండా కూలీలుగా ఇతర వర్గాలను వాడుకుంటున్నారని ఆ పార్టీ నేతలే బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఏదీ చేయాలన్న ఈ సామాజిక వర్గంలోని పెద్దలు వస్తే తప్ప ప్రారంభం కావడం లేదు. ఇప్పుడే ఇలాంటి పరిస్థితి ఉంటే ఒక వేళ టీడీపీ అధికారంలోకి వస్తే మిగిలిన కులాను అణగదొక్కడం ఖాయమంటూ పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆదరణను ఓర్వలేకే దాడులు

- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి

చౌడేపల్లె : వైఎస్సార్‌సీపీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే టీడీపీ నేతలు దాడులకు పాల్పడుతున్నారని పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి మండిపడ్డారు. టీడీపీ నేతల దాడిలో గాయపడిన లడ్డూ రమణ, మోహన్ తదితరులను ఆదివారం ఆయన పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. టీడీపీ నేతలు అల్లర్లు సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలని సవాల్ విసిరారు. వైఎస్సార్‌సీపీ నేతలపై భౌతిక దాడులకు పాల్పడడం, వారి ఇళ్లపై రాళ్లు, కర్రలతో తెగబడడం నీతిమాలిన చర్యలని విమర్శించారు. టీడీపీ నాయకుడు రమేష్‌రెడ్డి తన అనుచులతో కలిసి దాడి చేసి తమ పార్టీ నేతలు ఐదుగురిని గాయపరిచారని ఆరోపించారు. పోలీసులపై దాడి చేసినందుకు వారిపై పోలీసులు కేసులు నమోదు చేస్తే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై నెపం పెట్టడం సరికాదని స్పష్టం చేశారు. ఇలాంటివారికి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, పార్టీ మండల కన్వీనర్ అంజిబాబు, వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, నరసింహులు యాదవ్, జేసీఎస్ కన్వీనర్ రుక్మిణమ్మ, చిత్తూరు, రాజంపేట పార్లమెంట్ సెగ్మెంట్ యూత్ అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ బాబు, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి సర్పంచ్ వరుణ్‌భరత్ పాల్గొన్నారు.

కష్టంలో ఉన్నాం.. వచ్చి ఆదుకోండి !

- బెంగళూరులో టీడీపీ కుప్పం నేతల ఆపసోపాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్

శాంతిపురం : కుప్పంలో ఓటమి భయంతో బెంబేలెత్తుతున్న టీడీపీ నాయకులు పరువు కాపాడుకోవటానికి ఆపసోపాలు పడుతున్నారు. ఆత్మీయ సమావేశంపేరుతో బెంగళూరులోని కుప్పం వాసులతో ఇప్పటికే విందు రాజకీయాలకు తెరతీసిన తెలుగు తమ్ముళ్లు ఆదివారం మరో విడత అత్యవసర సమావేశం నిర్వహించారు. కుప్పం ప్రాంతం నుంచి వెళ్లి బెంగళూరులో పనులు చేస్తున్న వారితో కేఆర్ పురం సమీపంలోని రామూర్తినగరలో సమావేశమయ్యారు. కుప్పంలో టీడీపీకి గతంలో ఎన్నడూలేని కష్టం ఇప్పుడు వచ్చిందని, అందరూ వచ్చి ఎన్నికల బాధ్యతలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒయ్యరూ వచ్చి తమ బంధువులు, మిత్రులు, గ్రామంలోని ఇతర పార్టీల వారిలో కనీసం పది మందితో సైకిల్‌కు ఓటేయించాలని వేడుకున్నట్టు తెలిసింది. అయితే దశాబ్దాలుగా తాము బెంగళూరుకు వలస బాటన తిరుగుతూ అగచాట్లు పడుతుంటే అధికారంలో ఉండగా పట్టించుకోని టీడీపీ నాయకులు ఇప్పుడు మాత్రం తెగ ప్రేమ చూపుతున్నారని సమావేశంలో పాల్గొన్న ఓ వ్యక్తి మండిపడినట్లు తెలిసింది. బెంగళూరు సమావేశంలో టీడీపీ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, డాక్టర్ సురేష్, గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

విధులపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి షణ్మోహన్

చిత్తూరు కలెక్టరేట్ : సెక్టోరల్ అధికారులకు తమ విధులపై పూర్తి అవగాహన అవసరమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షణ్మోహన్ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక జెడ్పీ సమావేశ మందిరంలో ఆర్‌ఓలకు, సెక్టోరల్ అధికారులకు, తహసీల్దార్లకు పోలింగ్ సామగ్రి పంపిణీ, తదితర అంశాలపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికలకు సమయం దగ్గర పడుతోందని ఆర్‌ఓలు, సెక్టోరల్ అధికారులు సిద్ధంగా ఉండాలని చెప్పారు. సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలుంటే సెక్టోరల్ అధికారులు వెంటనే ఆర్‌ఓల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆదేశించారు. విధి నిర్వహణలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించకూడదని స్పష్టం చేశారు. పీఓలు మాక్ పోలింగ్ నుంచి పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పీఓతో పాటు ఐదుగురు సిబ్బంది విధుల్లో ఉంటారన్నారు. మైక్రో అబ్జర్వర్ వెంట వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రాఫర్, పోలీస్ సిబ్బంది ఉంటారని తెలిపారు. పోలింగ్ రోజున పీఓలు ప్రతి అంశం డైరీలో రాసి ప్రతి ఫారమ్ పూర్తి చేయాలన్నారు. మే 13వ తేదీ ఉదయం అన్ని పోలింగ్ కేంద్రాలలో ఉదయం 5.30 గంటలకు ఏజెంట్ల సమక్షంలో మాక్‌పోల్ నిర్వహించాలని ఆదేశించారు. తప్పకుండా 50 ఓట్లు మాక్‌పోల్‌లో వేయాలని, ఆ స్లిప్పులను బ్లాక్ కవర్‌లో పెట్టి పకడ్బందీగా సీల్ చేయాలని కోరారు. పోలింగ్ ఏజెంట్లకు ముందురోజే పాస్‌లు జారీ చేయాలని, 17–సి కాపీని ఏజెంట్లకు అందజేయాలని తెలిపారు.

ఆయా నియోజకవర్గాల్లో శిక్షణ

మే 3,4 తేదీల్లో పీఓ, ఏపీఓలకు సంబంధిత నియోజకవర్గాల్లో శిక్షణ తరగతులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి ఆదేశించారు. ఎన్నికల విధులు కేటాయించిన పీఓ, ఏపీఓలు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. గైర్హాజరైతే వేటు తప్పదని హెచ్చరించారు. సెక్టోరల్ అధికారులకు మే 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు పోలింగ్ కేంద్రాలను కేటాయిస్తామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సెక్టోరల్ అధికారులు సందర్శించి అన్ని వసతులను పరిశీలించాలని ఆదేశించారు. మే 13వ తేదీకి ముందు ఏడు రోజుల నుంచి సెక్టోరల్ అధికారులకు మేజిస్ట్రేట్ అధికారాలు ఉంటాయని వెల్లడించారు. చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గానికి రెండు బ్యాలెట్ యూనిట్లు వినియోగించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకారం మే 13వ తేదీ న ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించాలని స్పష్టం చేశారు. అనంతరం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో జేసీ శ్రీనివాసులు, ట్రైనీ కలెక్టర్ హిమవంశీ, డీఆర్‌ఓ పుల్లయ్య, ఆర్‌ఓలు చిన్నయ్య, వెంకటశివ, వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మనోజ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పలుచోట్ల నగదు పట్టివేత



సీఐకి నగదు అప్పగిస్తున్న ఇబ్రహీమ్

బంగారుపాళెం: మండలంలోని మహాసముద్రం టోల్‌గేట్ వద్ద నిర్వహించిన వాహనాల తనిఖీలో రూ.2,54,700 పట్టుబడినట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఇబ్రహీమ్ తెలిపారు. ఆదివారం చెన్నై–బెంగళూరు జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా బెంగళూరు నుంచి రేణిగుంటకు వెళుతు ఉన్న కారులో ఎలాంటి రశీదులు లేని నగదును గుర్తించి సీజ్ చేశామన్నారు. నగదును సీఐకి అప్పగించామని, సోమవారం ట్రెజరీలో జమచేస్తామని వెల్లడించారు.

చిత్తూరులో రూ.5 లక్షలు స్వాధీనం

చిత్తూరు అర్బన్: నగరంలో సాయికిరణ్ అనే వ్యక్తి నుంచి రూ.5 లక్షలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం రాత్రి చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా సాయికిరణ్ కారులో నగదుతో కనిపించాడు. ఆధారాలు లేకపోవడంతో నగదును పోలీసులు స్వాధీనం చేసుకుని, కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

రామకుప్పంలో..

రామకుప్పం: బూరుగుమాకులపల్లె వద్ద వాహనాల తనిఖీలో రూ.3.67 లక్షలు నగదు పట్టుబడినట్టు ఫ్లైయింగ్ స్క్వాడ్ హెడ్ రాధాకృష్ణ తెలిపారు. శాంతిపురానికి చెందిన నాతూసింగ్ వద్ద రూ.2 లక్షలు, గంగవరం మండలం జీడిమాకులపల్లెకు చెందిన ఎం.రెడ్డెప్ప, ఎం.సుబ్రమణ్యం వద్ద రూ.1.67 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు



మంత్రి రోజా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన యువత



పార్టీలో చేరినవారితో విజయానందరెడ్డి

పుత్తూరు : జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో టీడీపీ నుంచి భారీగా నేతలు, యువత వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆదివారం అందులో భాగంగా పుత్తూరు పట్టణంలోని 7,8,9 వార్డులకు చెందిన పలువురు యువకులు మంత్రి, నగరి ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్కే రోజా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆమె వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన కృష్ణన్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో తమకు ఎంతగానో నచ్చిందన్నారు. మోసపూరిత వాగ్దానాలు చేయకుండా నిజాయితీగా చెప్పిన తీరు అందరి మన్ననలను పొందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రోజా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విశేష సేవలందిస్తున్న మంత్రి రోజమ్మ గెలుపునకు తాము కృషి చేస్తామని ప్రకటించారు. పార్టీలో చేరిన వారిలో సురేష్, శంకర్, ఏకాంబరం, వేలు, వెంకటేష్, మురుగన్, కుప్పుస్వామి, రాజేంద్రన్, లోకనాథన్, ధనపాల్, మనోజ్, శీను, జ్యోతి, హరి, పాండియన్, చుక్కలింగం, ప్రకాష్, రాజా, నాగరాజు, మణి, మునిరాజు, దండపాణి, కోదండం, సురేష్‌లతో పాటు మరో వంద మంది ఉన్నారు. కార్యక్రమం మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, వైఎస్సార్‌సీపీ నేతలు జయచంద్రన్, లారీమోహన్ పాల్గొన్నారు. అలాగే 12వ వార్డుకు చెందిన టీడీపీకి చెందిన పలువురు ముస్లిం నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో నిజాముద్దీన్, సాయి, సంతోష్, సమ్మద్, రియాజ్, సిద్దిక్, గుణశేఖర్, జాకీర్, సాయి, మునిరత్నంనాయుడు, శివశంకర్, సాయికుమార్, చిట్టి, సెల్వరాజ్, వెంకటముని, గోపి, గణేష్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు కృష్ణ, పవన్‌యాదవ్ పాల్గొన్నారు.

చిత్తూరులో 40 మంది..

చిత్తూరు కార్పొరేషన్: నగరంలోని 40వ డివిజన్ కార్పొరేటర్ గణేష్, నాయకులు కన్నన్, దీపక్ ఆధ్వర్యంలో తోటపాళ్యం, కైలాసపురం టీడీపీ నాయకులు, మద్దతుదారులు 40 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో ప్రకాష్, సురేష్, ఢిల్లీప్, సతీష్, నందకుమార్, సందీప్, అప్పు, కుమార్, హరి, సెంథిల్, సంతోష్, రమేష్, శివ, మోహన్, అరుణ్, రంజిత్, రమేష్ తదితరులు ఉన్నారు.